సాక్షి 24|7

అనంతపురం

బుధవారం 23-8-2017

పంట వేయకపోతే రాయితీ సొమ్ము రికవరీ

జిల్లా కలెక్టర్ వీరపాండియన్

10లో ▶





గోపాల.. గోవింద!

ఆవులు, ఎద్దులు	:	6.61 లక్షలు
గేదెలు	:	3.70 లక్షలు
గొర్రెలు	:	38.79 లక్షలు
మేకలు	:	7.85 లక్షలు
గోపాలమిత్ర సెంటర్లు	:	371
పనిచేస్తున్న గోపాలమిత్రలు	:	318 మంది
ఖాళీలు	:	53 స్థానాలు
తొలగింపులు	:	66 మంది
నెలసరి గౌరవ వేతనం	:	3,500
విధి నిర్వహణలో మృతులు	:	6 గురు
ప్రమాదాల్లో క్షతగాత్రులు	:	14 మంది

వీధినపడ్డ 66 జీవితాలు

- చిరుద్యోగులపై బ్రహ్మాస్త్రం
- ఏడాది కాలంగా జాలిచూపని ప్రభుత్వం
- సమ్మె చేయడమే చేసిన నేరం
- భారంగా మారిన కుటుంబ పోషణ
- వెలుగులోకి రాని త్రిసభ్య కమిటీ నివేదిక
- తెరపైకి కొత్త నియామకాలు



ఇటీవల ఆత్మహత్యాయత్నానికి పాల్పడి కదిరి ప్రభుత్వాసుపత్రిలో చికిత్స పొందుతున్న గుండువారిపల్లి గోపాలమిత్ర నరసింహులు

అనంతపురం అగ్రికల్చర్:

జిల్లా వ్యాప్తంగా 386 మంది గోపాలమిత్రలు పనిచేస్తుండగా.. ఒక్కొక్కరికి 1500 పశువులకు సంబంధించిన వైద్య సేవల బాధ్యతను అప్పగించారు. ఈ క్రమంలో ఒక్కొక్కరు రెండు నుంచి నాలుగు గ్రామాల్లో సేవలందిస్తున్నారు. పశువైద్యాధికారులకు తోడుగా గ్రామాల్లో తమ వంతు పశువైద్యం చేస్తున్నారు. చేసిన సేవలకు గ్రామాల్లో రైతులు ఇచ్చే రూ.100, రూ.200లపై ఆధారపడి జీవనం సాగిస్తున్నారు. మేలుజాతి పశుసంపద అభివృద్ధిలో కీలకపాత్ర పోషిస్తున్న గోపాలమిత్రలు ప్రస్తుతం గడ్డు పరిస్థితిని ఎదుర్కొంటున్నారు. 2000 సంవత్సరంలో చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రిగా

మిగతా 2వ పేజీలో ▶



ఇతని పేరు ఎస్.నాగయ్య. ముదిగుబ్బ మండలం ఉప్పలపాడు గ్రామంలో గోపాలమిత్రగా పనిచేస్తున్న ఇతన్ని గతేడాది విధుల నుంచి తొలగించారు. గౌరవ వేతనంతో పాటు రూ.5వేలు వస్తుండటంతో భార్య, కుమారుడిని పోషిస్తున్నాడు. ఉండేందుకు సరైన ఇల్లు కూడా లేదు. సమ్మెలో పాల్గొన్నాడనే కారణంతో ఉద్యోగానికి ఎసరు పెట్టడంతో కుటుంబం ఛిన్నాభిన్నమైంది. ఇదే సమయంలో విధి నిర్వహణలో భాగంగా ప్రమాదం చోటు చేసుకుని కాలు విరగడంతో ఆసుపత్రి ఖర్చులకు అప్పుల పాలయ్యాడు. ప్రస్తుతం జీవనం నరకప్రాయంగా మారింది.



ఇతని పేరు హెచ్.లక్ష్మయ్య ఆత్మకూరు మండలం మదిగుబ్బలో గోపాలమిత్రగా పనిచేస్తుండగా గతేడాది విధుల నుంచి తొలగించారు. రూ.5వేలు వస్తుండగా భార్య, కుమారుని పోషణ సాఫీగా సాగిపోయింది. ప్రభుత్వ నిర్ణయంతో ఈ కుటుంబం వీధినపడింది. ప్రస్తుతం దినసరి కూలీగా బతుకు బండి లాగిస్తున్నాడు.

నిరసన.. నిరీక్షణ



ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలోని ఫిమేల్ ఓపీ బయట రోగుల పడిగాపులు

ఐదు నెలలుగా స్టైఫెండ్ అందకపోవడం పట్ల ప్రభుత్వ సర్వజనాస్పత్రిలో హౌస్ సర్జన్లు మంగళవారం నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం చేశారు. ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు వీరి సేవలు అందుబాటులో లేకపోవడంతో రోగులకు చుక్కలు కనిపించాయి.

- వివరాలు 3లో ▶

30 తర్వాతే హెచ్చెల్సీకి నీళ్లు

2లో

గోపాల.. గోవిందా!

▶మొదటిపేజీ తరువాయి

ఉన్న సమయంలో ఈ వ్యవస్థ ఏర్పాటయింది. స్వయం ఉపాధి కింద నిరుద్యోగ అభ్యర్థులను గోపాలమిత్రలుగా తీసుకుని శిక్షణనిచ్చారు. ఎలాంటి గౌరవ వేతనం లేకుండా సేవలు అందించాల్సి ఉండటంతో మున్ముందు భవిష్యత్తు బాగుంటుందనే ఆశతో కాలం నెట్టుకొచ్చారు. తాజాగా అదే చంద్రబాబు ప్రభుత్వం జిల్లా వ్యాప్తంగా 66 మంది గోపాలమిత్రలను విధుల నుంచి తొలగించింది. 'బాబు వస్తే జాబులు వస్తాయి' అంటూ 2014 ఎన్నికల ముందు ఊరూరా గోడరాతలతో ఊదరగొడ్డిన చంద్రబాబునాయుడు.. ముఖ్యమంత్రిగా గద్దెనెక్కిన తర్వాత ఉన్న ఉద్యోగాలను తొలగించడం పట్ల గోపాలమిత్రలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

దివంగత సీఎం వైఎస్ హయాంలో గౌరవ వేతనం

వెట్టిచాకిరితో బతుకులు సాగిస్తున్న గోపాలమిత్రల కష్టాన్ని గుర్తించిన దివంగత నేత వైఎస్ రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రి కాగానే తొలుత నెలసరి గౌరవ వేతనం రూ.1500 చేయడంతో ఉపశమనం పొందారు. కొద్ది నెలలకే రూ.2 వేలు.. ఆ తర్వాత రూ.2,500 చేశారు. ప్రస్తుతం గౌరవ వేతనం రూ.3,500 ప్రకారం చెల్లిస్తున్నారు. మళ్లీ చంద్రబాబు సర్కారు రావడంతో వీరికి కష్టాలు మొదలయ్యాయి. కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగుల తరహాలో తమకు కనీస వేతనాలు, ఈఎస్ఐ, పీఎఫ్, ప్రమాదబీమా పెంపుతో ఉద్యోగ భద్రత కల్పించాలనే డిమాండ్లతో 2016 జూన్ నెలలో సమ్మెకు దిగారు. అదే వారికి శాపంగా మారింది. నెలల తరబడి వివిధ రూపాల్లో ఆందోళన చేశారు. అప్పటికీ ప్రభుత్వం దిగిరాకపోవడంతో చేసేది లేక గోపాలమిత్రలు విధుల్లో చేరిపోయారు. అయితే వరుసగా రెండు నెలల పాటు సమ్మెలో ఉన్న 66 మందిని మాత్రం ఉద్యోగాల నుంచి తొలగించారు. ఈ విషయమై త్రిసభ్య కమిటీతో విచారణ చేపట్టారు. ఇందుకు సంబంధించిన నివేదిక బహిర్గతం చేయకుండానే కొందరు గోపాలమిత్రలను కొత్తగా చేర్చుకునే ప్రయత్నం చేస్తుండటం విమర్శలకు తావిస్తోంది.

ఆత్మహత్యాయత్నంతో ఆందోళన

తొలగించిన తమ స్థానాల్లో కొత్త వారిని నియమించి పొట్ట కొడుతున్నారంటూ తలుపుల మండలానికి చెందిన నరసింహులు నాలుగు రోజుల క్రితం పురుగుమందు తాగి ఆత్మహత్యా యత్నానికి పాల్పడ్డాడు. ప్రస్తుతం కదిరిలోని ప్రభుత్వాసుపత్రిలో అత్యవసర చికిత్స పొందుతున్నాడు. అదే విధంగా ఈ నెల 10న అదే మండలానికి చెందిన 11 మంది గోపాలమిత్రలు పురుగు మందుల డబ్బాలతో డీఎల్‌డీఏ కార్యాలయం ఎదుట ధర్నా చేపట్టడం ఉద్రిక్తతకు కారణమైంది. ఇకపోతే విధి నిర్వహణలో ఆరుగురు గోపాలమిత్రలు చనిపోగా, 14 మంది వరకు ప్రమాదాల్లో క్షతగాత్రులయ్యారు.

భారంగా విధి నిర్వహణ

ప్రస్తుతం విధుల్లోని గోపాలమిత్రల పరిస్థితి కూడా దారుణంగా ఉంది. పశుసంపద తగ్గిపోయినా లక్ష్యం అధికంగా ఇస్తుండటంతో చేరుకునేందుకు పడుతున్న అవస్థలు వర్ణనాతీతం. ఫర్టిలిటీ క్యాంపులు, గత మూడు సంవత్సరాలుగా ఇన్సెంటివ్‌లు చెల్లించకపోవడం, ఇతరత్రా సదుపాయాలు తగ్గించేయడంతో దినదిన గండంగా బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు.

పొట్ట మీద కొట్టారు



అరకొర సంపాదనతో బతుకులీడుస్తున్న గోపాలమిత్రలపై డీఎల్‌డీఏ పాలక వర్గం, అధికారులు దారుణంగా వ్యవహరిస్తున్నారు. ఏ తప్పు చేయకున్నా డిమాండ్ల సాధన కోసం చేసిన ఆందోళనల సాకుతో 66 మందిని తొలగించి పొట్టమీద కొట్టారు. వీరిలో చాలా మంది పేదలు కావడంతో బతుకులు దుర్భరంగా ఉన్నాయి. వీలైనంత త్వరగా వీరి విషయంలో ఓ నిర్ణయం తీసుకోవాలి.

– వెంకటేష్, గోపాలమిత్రల అసోసియేషన్ నాయకుడు

త్రిసభ్య కమిటీ నివేదికను పాటిస్తాం



గతేడాది దీర్ఘకాలిక సమ్మెలోకి వెళ్లడంతో పశు సేవలకు విఘాతం ఏర్పడింది. ఆందోళన విరమించి విధుల్లో చేరాలని పదే పదే చేసిన విజ్ఞప్తి మేరకు చాలా మంది విధుల్లో చేరారు. వరుసగా రెండు నెలల పాటు పనిచేయని 66 మందిని డీఎల్‌డీఏ తీర్మానం, ఏపీఎల్‌డీఏ సీఈఓ ఆదేశాల మేరకు తొలగించాం. త్రిసభ్య కమిటీ నివేదిక ప్రకారం నడచుకుంటాం.

– డాక్టర్ ఎన్.తిరుపాలరెడ్డి, డీఎల్‌డీఏ ఈఓ

హోరాహోరీగా రాష్ట్రస్థాయి ఫుట్‌బాల్ పోటీలు

- సెమీస్‌లో అనంత, విశాఖ, కడప, చిత్తూరు జట్లు

అనంతపురం సప్తగిరి సర్కిల్: అండర్–14(సబ్–జూనియర్స్) ఫుట్‌బాల్ పోటీలు హోరాహోరీగా సాగుతున్నాయి. అనంత క్రీడా గ్రామంలో రెండో రోజు మంగళవారం విశాఖపట్టణం, కర్నూలు జట్ల మధ్య పోరు ఉత్కంఠ రేపింది. చివరి సెషన్‌లో విశాఖ జట్టు 1–0తో విజయాన్ని అందుకుని సెమీస్‌లో స్థానాన్ని పదిలం చేసుకుంది. ఈ మ్యాచ్ సందర్భంగా కర్నూలు క్రీడాకారునికి స్వల్ప గాయం కాగా.. చికిత్స కోసం ఆసుపత్రికి తరలించారు. ఇకపోతే నెల్లూరు జట్టుతో గతేడాది విజేతగా నిలిచిన అనంత జట్టు మొదటి మ్యాచ్ ఏకపక్షంగా సాగింది. అనంత క్రీడాకారులు రంగస్వామి–3 గోల్స్ చేయగా.. శ్రీహరి, జట్టు సారథి మధుబాబు, ప్రమీత్, దిలీప్‌రెడ్డిలు చెరో గోల్ చేసి జట్టుకు విజయాన్నందించారు. మరో మ్యాచ్‌లో శ్రీకాకుళంతో తలపడాల్సి ఉండగా శ్రీకాకుళం జట్టు గైర్హాజరు కావడంతో అనంత జట్టు సెమీస్ చేరుకుంది. మరో మ్యాచ్‌లో చిత్తూరు, ప్రకాశం జట్లు తలపడగా ఈ మ్యాచ్ మొత్తం ఏకపక్షంగా సాగింది. మ్యాచ్‌లో చిత్తూరు జట్టు క్రీడాకారులు ప్రకాశం జట్టుపై 17–0తో విజయం సాధించారు. బుధవారం మొదటి సెమీస్‌లో అనంతపురం, కడప జట్లు, రెండవ సెమీస్‌లో విశాఖపట్టణం, చిత్తూరు జట్లు తలపడనున్నాయి. మధ్యాహ్నం మూడు గంటలకు టోర్నీ ఫైనల్ మ్యాచ్ జరగనుందని జిల్లా ఫుట్‌బాల్ అసోసియేషన్ కార్యదర్శి నాగరాజు తెలిపారు.

నేడు ముగింపు: అండర్–14 రాష్ట్రస్థాయి టోర్నీ ముగింపు కార్యక్రమాన్ని బుధవారం స్థానిక అనంత క్రీడా గ్రామంలో నిర్వహిస్తున్నట్లు జిల్లా ఫుట్‌బాల్ అసోసియేషన్ కార్యదర్శి నాగరాజు తెలిపారు. కార్యక్రమానికి జేసీ–2 ఖాజామోహిద్దీన్, సేల్స్ ట్యాక్స్ జాయింట్ కమీషనర్ శ్రీకల్పనలు ముఖ్య అతిథులుగా హాజరవుతారన్నారు.

30 తర్వాతే హెచ్చెల్సీకి నీళ్లు

అనంతపురం సెంట్రల్: తుంగభద్ర ఎగువ కాలువ(హెచ్చెల్సీకి) నీటి విడుదల వాయిదా పడింది. మంగళవారం రాత్రి వరకు ఆశలు ఉన్నా చివరకు నీళ్లు విడుదల చేయడం లేదని తెలిసి హెచ్చెల్సీ అధికారులు నిట్టూర్చారు. జిల్లాలో తాగునీటికి సైతం నెలకొన్న ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని వెంటనే నీటిని విడుదల చేయాలని జిల్లా కలెక్టర్ వీరపాండియన్ బళ్లారి జిల్లా కలెక్టర్‌కు లేఖ రాశారు. తుంగభద్ర బోర్డు అధికారులతో కూడా చర్చించారు. ఆ మేరకు మంగళవారం నుంచి తాగునీటి కోసం నీటిని విడుదల చేస్తామని బోర్డు అధికారులు సూచప్రాయంగా తెలియజేశారు. అయితే చివరకు హెచ్చెల్సీ అధికారుల ద్వారా రోజుకు 500 క్యూసెక్కుల చొప్పున నీటిని విడుదల చేయాలని కోరుతూ ఇచ్చిన ఇండెంట్‌ను మాత్రమే స్వీకరించారు. దీనిపై అనుమతులు పొందిన తర్వాత నీటిని విడుదల చేస్తామని జిల్లా అధికారులకు తెలియజేశారు. దీంతో రెండు, మూడు రోజుల్లో నీటిని విడుదల చేయవచ్చని అధికారులు భావిస్తున్నారు. అయితే సోమవారం బెంగళూరులో కర్ణాటక రాష్ట్ర ముఖ్యమంత్రి సిద్దరామయ్య నీటి విడుదలపై ఆ రాష్ట్ర ప్రజాప్రతినిధులతో సమావేశమయ్యారు. తుంగభద్రలోని నీటిని పొదుపుగా వాడుకోవాలని, రైతు సంఘాలతో చర్చించిన అనంతరం కాలువలకు నీటి విడుదలపై నిర్ణయం తీసుకుంటామని వెల్లడించారు. దీన్నిబట్టి చూస్తే ఆగస్టు 31 తర్వాత సెప్టెంబర్ మొదటి వారంలోనే నీటిని విడుదల చేస్తారని సంకేతాలు పంపినట్లయింది. ఇదే జరిగితే జిల్లాలో కోలాహలంగా జరుపుకునే వినాయక నిమజ్జనానికి ఇబ్బందులు తప్పవని స్పష్టంగా తెలుస్తోంది.

నిరసన.. నిరీక్షణ

- 5 నెలలుగా అందని స్టైఫండ్
- విధుల విషయంలో స్టాఫ్‌నర్సులతో భేదాభిప్రాయాలు
- ఓపీ, వార్డు విధులు బహిష్కరించిన హౌస్‌సర్జన్లు
- తీవ్ర ఇబ్బందులు పడిన రోగులు
- వైద్యం కోసం గంటల తరబడి నిరీక్షణ



ఓపీ బ్లాక్ ఎదుట బైఠాయించిన హౌస్‌సర్జన్లు

అనంతపురం మెడికల్:

తమకు ఐదు నెలలుగా స్టైఫండ్ ఇవ్వకపోవడంతో హౌస్‌సర్జన్లు మంగళవారం సర్వజనాస్పత్రిలో ఓపీ బ్లాక్ ఎదుట నల్లబ్యాడ్జీలతో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా అసోసియేషన్ అధ్యక్షుడు సైఫ్‌ఖాన్‌తో పాటు కొందరు హౌస్‌సర్జన్లు ప్రభుత్వ తీరుపై మండిపడ్డారు. నెలల తరబడి బకాయిలు పెడితే ఎలాగని ప్రశ్నించారు. ఆస్పత్రి అధికారుల దృష్టికి తీసుకెళ్లినా స్పందించడం లేదని ఆరోపించారు. ఫలితంగానే దశలవారీగా ఆందోళనకు శ్రీకారం చుట్టామన్నారు. విషయం తెలుసుకున్న ఆర్‌ఎంఓ డాక్టర్ లలిత అక్కడికొచ్చి మాట్లాడారు. రెండ్రోజుల్లో సమస్య పరిష్కారం అవుతుందని హామీ ఇచ్చారు. డాక్టర్లయి ఉండి ఇలా చేయడం మంచిది కాదని, రోగులను దృష్టిలో ఉంచుకుని విధుల్లోకి వెళ్లాలని సూచించారు. ఈ క్రమంలో వారి మధ్య వాడీవేడి చర్చ జరిగింది.

'స్టైఫండ్' డిమాండ్ పక్కకు జరిగి విధుల విషయం తెరమీదకొచ్చింది. క్యాజువాలిటీ మొదలు వార్డులు, ఓపీ వరకు తాము బాధ్యతాయుతంగా పని చేస్తున్నామని హౌస్‌సర్జన్లు అన్నారు. అయితే స్టాఫ్‌నర్సులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. ఇంజెక్షన్లు, సెలైన్ బాటిల్ ఎక్కించడం ఇతరత్రా డ్యూటీల విషయంలో తరచూ గొడవలు జరుగుతున్నట్లు తెలిపారు. తమకు కనీస గౌరవం దక్కడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రొఫెసర్ల నుంచి డాక్టర్ల వరకు చాలా మంది తమకన్నా తక్కువగానే డ్యూటీ చేస్తున్నారని ఆరోపించారు. దీంతో చివరకు ఆర్‌ఎంఓతో పాటు ఇన్‌చార్జ్ సూపరింటెండెంట్ డాక్టర్ కేఎస్‌ఎస్ వెంకటేశ్వరరావు హౌస్‌సర్జన్లను తమ చాంబర్‌కు పిలిపించి మాట్లాడారు. త్వరలోనే సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.



స్టాఫ్‌నర్స్‌ల తీరును ఆర్‌ఎంఓ డాక్టర్ లలితకు వివరిస్తున్న హౌస్‌సర్జన్

విధుల బహిష్కరణతో రోగుల కష్టాలు

వాస్తవానికి హౌస్‌సర్జన్లు నల్లబ్యాడ్జీలతో కాసేపు నిరసన తెలుపుతామని చెప్పి ఏకంగా ఓపీ, వార్డు విధులను బహిష్కరించారు. ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు హౌస్‌సర్జన్లు అందుబాటులో లేకపోయారు. దీంతో ఓపీ, వార్డుల్లో రోగులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. ఓపీ గదుల్లో ఒక్కో డాక్టర్ మాత్రమే ఉండడంతో గంటల తరబడి రోగులు నిరీక్షించాల్సి వచ్చింది. ఎంబీబీఎస్ విద్యార్థులే వైద్యుల అవతారం ఎత్తి సేవలు అందించారు. ఓపీల్లో నిత్యం ఇద్దరు చొప్పున హౌస్‌సర్జన్లు విధుల్లో ఉంటారు. వీరు అందుబాటులో లేకపోయే సరిసరికి పరిస్థితి అధ్వానంగా మారింది.



గైనిక్ ఓపీలో డాక్టర్ అవతారం ఎత్తిన ఎంబీబీఎస్ విద్యార్థిని

డిశ్చార్జ్ కోసం మధ్యాహ్నం వరకు నిరీక్షణ

ఆస్పత్రిలో నిత్యం పదుల సంఖ్యలో రోగులు డిశ్చార్జ్ అవుతుంటారు. విధులు బహిష్కరించిన నేపథ్యంలో హౌస్‌సర్జన్లు అందుబాటులో లేకపోవడంతో చాలామంది అష్టకష్టాలు పడ్డారు. ఎఫ్‌ఎం వార్డులో సుమారు 20 మందిని డిశ్చార్జ్ చేయగా వారంతా హౌస్‌సర్జన్ల కోసం మధ్యాహ్నం వరకు వేచి చూశారు. చివరకు 12 గంటల తర్వాత స్టాఫ్‌నర్సులు సమస్యను ఆర్‌ఎంఓ దృష్టికి తీసుకెళ్లడంతో ఓ హౌస్‌సర్జన్‌ను కేటాయించి.. డిశ్చార్జ్ ప్రక్రియను పూర్తి చేయడం కన్పించింది. ఇదే పరిస్థితి దాదాపు అన్ని వార్డుల్లోనూ నెలకొంది.

అధికారుల నిర్లక్ష్యంతోనే ఈ దుస్థితి

ఆస్పత్రిలో పరిస్థితి ఇంత వరకు రావడానికి అధికారుల నిర్లక్ష్యమే కారణమని స్పష్టమవుతోంది. ప్రస్తుతం 97 మంది వరకు హౌస్‌సర్జన్లు విధులు నిర్వర్తిస్తుండగా ఏప్రిల్ నెల నుంచి వీరికి స్టైఫండ్ రావాల్సి ఉంది. నెలలు గడుస్తున్నా సమస్య పరిష్కారానికి అధికారులు చొరవ చూపలేదు. ఫలితంగానే ఇప్పుడు విధుల బహిష్కరణ వరకు వచ్చింది.

మాల్యంలో రైతు ఆత్మహత్య



మృతుడు వెంకటేశులు

కణేకల్లు: మాల్యం గ్రామానికి చెందిన రైతు బోయ వెంకటేశులు (60) ఆత్మహత్య చేసుకున్నాడు. పోలీసులు, స్థానికుల కథనం మేరకు... వెంకటేశులు గ్రామశివారులోని వేదవతి హగిరిలో 5 ఎకరాల భూమి సాగు చేస్తున్నాడు. పొలంలో 2 బోర్లున్నాయి. ఇటీవల ఆ రెండు బోర్లలో నీళ్లు బాగా తగ్గాయి. ఈ క్రమంలో ఐదు రోజుల క్రితం మరో బోరు వేయగా నీళ్లు పడలేదు. పొలంలో వరి పంట సాగు కోసం దాదాపు రూ.7లక్షల వరకు అప్పులు చేశాడు. తన రెండో కూతురు భర్త (అల్లుడు) చనిపోవడంతో కూతురు కూడా పుట్టింటిలో ఉంటోంది. బోర్లలో నీరు అడుగంటి పంట సాగు ప్రశ్నార్థకంగా మారడంతో కుటుంబ పోషణపై ఆందోళనకు గురై... తీవ్రమనస్థాపం చెందిన వెంకటేశులు గ్రామశివారులో ఆదివారం పురుగుమందు తాగాడు. అనంతరం ఇంటికొచ్చి అపస్మారకస్థితిలో పడిపోవడంతో కుటుంబసభ్యులు అనంతపురం ప్రభుత్వాసుపత్రికి తీసుకెళ్లారు. అక్కడ చికిత్స పొందుతూ మంగళవారం సాయంకాలం మృతి చెందాడు. ఎస్‌ఐ యువరాజు కేసు నమోదు చేశారు.

ఇంటర్మీడియట్ విద్యార్థి అదృశ్యం



సాయికుమార్

ఆత్మకూరు: మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం చదువుతున్న పి.యాలేరుకు చెంది న పూజారి సాయికుమార్ 15 రోజులుగా కని పించడం లేదని తల్లిదండ్రులు పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఆచూకీ తెలిసిన వారు 73311 43508, 90520 16850, 95730 30173 నంబర్లకు సమాచారం అందించాలని కోరారు.

శతాధిక వృద్ధురాలు మృతి



మృతురాలు బసవి (ఫైల్)

గుంతకల్లు రూరల్: పాతకొత్తచెరువు గ్రామానికి చెందిన శతాధిక వృద్ధురాలు బసవి (105) అనారోగ్యంతో మంగళవారం ఉదయం మృతి చెందింది. ఈమెకు ఐదుగురు కుమారులు, ముగ్గురు కూతుళ్లు ఉన్నారు. భర్త ముల్లా బాషా పాతికేళ్ల కిందటే మృతి చెందాడు.

నకిలీ సర్టిఫికెట్ల ముఠా సభ్యుడు అరెస్ట్

గుత్తి: మునిసిపాలిటీ పరిధిలోని చెట్నేపల్లికి చెందిన నకిలీ సర్టిఫికెట్ల ముఠా సభ్యుడు మనోజ్‌ను మంగళవారం కర్నూలు పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. విశ్వసనీయ వర్గాల సమాచారం మేరకు... చెట్నేపల్లికి చెందిన మనోజ్ కర్నూలుకు చెందిన నకిలీ సర్టిఫికెట్ల గ్యాంగ్‌తో జత కట్టాడు. గ్యాంగ్ సభ్యులు అనంతపురంలో ఉంటూ డిగ్రీ, పీజీ, బీఎడ్, డీఎడ్, బీపీడీ వంటి నకిలీ సర్టిఫికెట్లను తయారు చేసి విక్రయిస్తున్నారు. ఇటీవల కర్నూలుకు చెందిన కొంతమంది తమకు బీఎడ్, డిగ్రీ సర్టిఫికెట్లు కావాలని నకిలీ సర్టిఫికెట్ల గ్యాంగ్‌ను కలిసి వేలాది రూపాయలు సమర్పించుకున్నారు. అయితే సర్టిఫికెట్లు ఇవ్వకుండా రేపు మాపు అంటూ తిప్పుకోవడంతో బాధితులు పోలీసులను ఆశ్రయించారు. కర్నూలు పోలీసులను వెంట బెట్టుకుని నకిలీ గ్యాంగ్ సభ్యుడు మనోజ్ నివాసముండే చెట్నేపల్లికి వచ్చారు. వీరిని గమనించి పారిపోవడానికి ప్రయత్నించిన మనోజ్‌ను పట్టుకుని కర్నూలుకు తీసుకెళ్లారు.

ట్రాక్టర్‌పై నుంచి పడి యువకుడు మృతి

తాడిమర్రి/ముదిగుబ్బ: ఇసుక ట్రాక్టర్‌పై కూర్చున్న యువకుడు కుదుపులకు జారి కిందపడి మృతి చెందాడు. ముదిగుబ్బ మండలం మొగలచెట్లపల్లి సమీపంలో సోమవారం అర్ధరాత్రి ఈ ఘటన జరిగింది. మృతుడు కుటుంబ సభ్యులు పోలీసులు తెలిపిన వివరాలిలా ఉన్నాయి. తాడిమర్రికి చెందిన నడిమి మసీదు మహబూబ్ బాషా, మాబ్‌జాన్ దంపతుల కుమారుడు అన్వర్‌బాషా (22) వెల్డింగ్ షాపు నిర్వహిస్తూ బీరువాలు తయారు చేస్తుండేవాడు. ఇటీవల ట్రాక్టర్ కొని ఇసుక వ్యాపారం ప్రారంభించాడు. ఇందులో భాగంగా సోమవారం రాత్రి 11 గంటల సమయంలో ట్రాక్టర్‌లో ఇసుక వేసుకురావడానికి కూలీలను తీసుకుని మోదుగులకుంట సమీపంలోని చిత్రావతి నదికి వెళ్లాడు. ఇసుక వేసుకున్న అనంతరం కూలీలు డ్రైవర్ పక్కన కూర్చోగా, అన్వర్‌బాషా ట్రాలీపై ఇసుక గాలికి ఎగిరిపోకుండా కప్పిన ప్లాస్టిక్ కవర్‌పై కూర్చున్నాడు. మొగలచెట్లపల్లి వద్ద కుదుపులకు అన్వర్‌బాషా జారి కింద పడి తీవ్రంగా గాయపడ్డాడు. కూలీలు ఈ సంఘటనను బాధితుడి మిత్రులకు తెలియజేయగా వారు హుటాహుటిన బైక్‌పై అతడిని తాడిమర్రిలోని ప్రవేటు వైద్యుల వద్దకు తీసుకెళ్లారు. ప్రథమ చికిత్స అనంతరం ఆర్డీటీ ఆస్పత్రిలో చేర్పించారు. కాసేపటి తర్వాత పరిస్థితి విషమించడంతో అన్వర్‌బాషా మృతి చెందాడు.

కిరాణా కొట్టుకు నిప్పు

రాయదుర్గం రూరల్: మల్లాపురంలో సోమవారం అర్ధరాత్రి గుర్తు తెలియని వ్యక్తులు కిరాణా కొట్టుకు నిప్పంటించారు. ఎగసిపడుతున్న మంటలను గమనించిన స్థానికులు కిరాణాకొట్టు నిర్వాహకుడు రవికుమార్‌కు సమాచారమందించారు. ఆయన వచ్చి మంటలను అదుపు చేసేందుకు ప్రయత్నించినా ఫలితం లేకపోయింది. కొట్టుపూర్తిగా కాలిపోయింది. దాదాపు రూ.70 వేల నష్టం వాటిల్లినట్లు బాధితుడు తెలిపాడు. బాధితుడి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకున్నారు.

దొంగ అరెస్ట్

- రూ. 2 లక్షల విలువైన సొత్తు స్వాధీనం



వివరాలు వెల్లడిస్తున్న మల్లికార్జున వర్మ, నాగసుబ్బన్న

అనంతపురం సెంట్రల్: తాళం వేసిన ఇళ్లలో దొంగతనాలకు పాల్పడే వ్యక్తిని టూటౌన్, సీసీఎస్ పోలీసులు సంయుక్తంగా అరెస్ట్ చేశారు. ఇతని నుంచి రూ.2లక్షల విలువైన వస్తువులు స్వాధీనం చేసుకున్నారు. మంగళవారం నగరంలోని టూటౌన్ పోలీస్‌స్టేషన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో నిందితుని వివరాలను డీఎస్పీలు మల్లికార్జునవర్మ, నాగసుబ్బన్నలు వెల్లడించారు. రాప్తాడు మండల కేంద్రంలోని ఇందిరమ్మ కాలనీకి చెందిన డేరంగుల వడ్డే మోహన్ పాత నేరస్తుడు. 1994లో టూటౌన్‌పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగిన రాబరీ, చిత్తూరు జిల్లా మొలకలచెరువు పోలీస్‌స్టేషన్ పరిధిలో 2016లో జరిగిన దొంగతనం కేసులో ఇతడు జైలు శిక్ష అనుభవించాడు.


జైలు నుంచి బయటకు వచ్చిన తర్వాత టూటౌన్ పోలీస్‌స్టేషన్‌లో పరిధిలోని అరవింద్‌నగర్, సాయినగర్, ఆదర్శనగర్, మారుతీనగర్, మల్లేశ్వరిరోడ్డు తదితర ప్రాంతాల్లో రాత్రి వేళల్లో దొంగతనాలకు పాల్పడ్డాడు. వరుసగా జరుగుతున్న దొంగతనాలపై నిఘా ఉంచిన పోలీసులు మంగళవారం విద్యుత్ నగర్ సర్కిల్‌లో ఏటీఎం వద్ద వడ్డే మోహన్‌ను అరెస్ట్ చేశారు.

ఇతని నుంచి ఆరు తులాల బంగారు అభరణాలు, 16 తులాల వెండి వస్తువులు, నికాన్ కెమెరా, సెల్‌ఫోన్ తదితర వస్తువులను స్వాధీనం చేసుకున్నారు. వీటి విలువ రూ.2 లక్షల వరకూ ఉంటుందని డీఎస్పీలు వివరించారు. కార్యక్రమంలో సీసీఎస్ సీఐ ఇస్మాయిల్, టూటౌన్ ఎస్‌ఐ శివగంగాధర్‌రెడ్డి, సిబ్బంది జాకీర్‌హుస్సేన్, వెంకటేసులు, గిరి మహేష్, భాస్కర్, కిరణ్, ప్రభాకర్, ఆసిఫ్, ఖాదర్ పాల్గొన్నారు.

భవిష్యం

మేషం: పనుల్లో జాప్యం. ఆరోగ్యసమస్యలు. దూరప్రయాణాలు. సోదరులతో విభేదాలు. శ్రమ తప్ప ఫలితం ఉండదు. వృత్తి, వ్యాపారాలలో గందరగోళం.

వృషభం: బంధువర్గం నుంచి ఒత్తిడులు. ఆధ్యాత్మిక చింతన. పనులు ముందుకు సాగవు. ప్రయాణాల్లో మార్పులు. దైవదర్శనాలు. వ్యాపారాలు, ఉద్యోగాలలో ఒత్తిడులు.



మిథునం: నూతన వ్యక్తుల పరిచయం. శుభవార్తలు వింటారు. కొత్త విషయాలు తెలుస్తాయి. విద్యార్థుల కలలు ఫలిస్తాయి. వృత్తి, వ్యాపారాలలో ప్రోత్సాహం.

కర్కాటకం: శ్రమ తప్పకపోవచ్చు. కొన్ని వ్యవహారాలు ముందుకు సాగవు. ఆలోచనలు స్థిరంగా ఉండవు. ఆకస్మిక ప్రయాణాలు. వృత్తి, వ్యాపారాలలో ఒడిదుడుకులు.

సింహం: సన్నిహితులతో ఉత్సాహంగా గడుపుతారు. సేవలకు గుర్తింపు రాగలదు. ఆహ్వానాలు అందుతాయి. పనులు సకాలంలో పూర్తి చేస్తారు. వృత్తి, వ్యాపారాలు సాఫీగా సాగుతాయి.

కన్య: రుణదాతల ఒత్తిడులు. ఆలయాలు సందర్శిస్తారు. బంధువులతో తగాదాలు. అనారోగ్యం. ఊహించని ప్రయాణాలు. వృత్తి, వ్యాపారాలు నత్తనడకన సాగుతాయి.

తుల: ప్రముఖులతో పరిచయాలు. సంఘంలో గౌరవం. ఆస్తి విషయాలలో ఒప్పందాలు. వాహనయోగం. వ్యాపారాలు లాభిస్తాయి. ఉద్యోగులకు ఒడిదుడుకులు తొలగుతాయి.

వృశ్చికం: చిన్ననాటి మిత్రులను కలుసుకుంటారు. పలుకుబడి పెంచుకుంటారు. విద్య, ఉద్యోగావకాశాలు పొందుతారు. వృత్తి, వ్యాపారాలు సజావుగానే సాగుతాయి.

ధనుస్సు: పనుల్లో ఆటంకాలు. దుబారా ఖర్చులు. ఆకస్మిక ప్రయాణాలు. దూరపు బంధువుల కలయిక. దైవదర్శనాలు. వృత్తి, వ్యాపారాలలో చిక్కులు.

మకరం: ఆదాయానికి మించి ఖర్చులు. ప్రయాణాలు వాయిదా. పనులలో ఆటంకాలు. స్నేహితులతో కలహాలు. వృత్తి, వ్యాపారాలు సామాన్యంగా ఉంటాయి.

కుంభం: శుభకార్యాలలో పాల్గొంటారు. ఆస్తి వివాదాలు. ఆలోచనలు కార్యరూపం దాలుస్తాయి. పుణ్యక్షేత్రాలు సందర్శిస్తారు. వ్యాపారాలలో పురోభివృద్ధి. ఉద్యోగులకు ఒత్తిడులు తొలగుతాయి.

మీనం: చిరకాల మిత్రులను కలుసుకుంటారు. ఆధ్యాత్మిక కార్యక్రమాలలో పాల్గొంటారు. బాకీలు వసూలవుతాయి. వాహనయోగం. వ్యాపారాలు సజావుగా సాగుతాయి. ఉద్యోగులకు ఇంక్రిమెంట్లు.

– సింహంభట్ల సుబ్బారావు

పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత



ర్యాలీలో పాల్గొన్న విద్యార్థులు, ప్రజలు, ఉపాధ్యాయులు



విద్యార్థికి మట్టి గణపయ్యను అందజేస్తున్న డీఎస్పీ, శిల్పాకాళేశ్వర్ తదితరులు

- పెనుకొండ ఆర్డీఓ రామమూర్తి

పెనుకొండ: పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ పాటుపడాలని పెనుకొండ ఆర్డీఓ రామమూర్తి పిలుపునిచ్చారు. ''మట్టి వినాయక విగ్రహాలే ముద్దు....ప్లాస్టర్ ఆఫ్ ప్యారీస్ విగ్రహాలు వద్దు'' అన్న నినాదంతో మంగళవారం షిర్డీసాయి గ్లోబల్ ట్రస్ట్ చేపట్టిన ర్యాలీని స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల వద్ద ఆయన జెండా ఊపి ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ, పర్యావరణ హితం కోసం షిర్డీసాయి గ్లోబల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో శిల్పా కాళేశ్వర్ ఈ బహృత్తర కార్యక్రమంలో చేపట్టడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో అందరూ పాలుపంచుకోవాలన్నారు. అనంతరం దాదాపు 5 వేల మంది విద్యార్థులతో సాగిన ర్యాలీ అంబేద్కర్ సర్కిల్, దర్గా సర్కిల్, తోటగేరి తదితర ప్రాంతాలమీదుగా ఆశ్రమానికి చేరుకుంది. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో డీఎస్పీ షరీఫ్ మాట్లాడుతూ, పర్యావరణాన్ని పరిరక్షించకపోతే భావితరాలు ఎంతో నష్టపోతాయన్నారు. సమాజ శ్రేయస్సు, పర్యావరణ పరిరక్షణ, భావితరాల కోసం శిల్పా కాళేశ్వర్ చేస్తున్న ఈ కార్యక్రమానికి నిరంతరం సహకారం అందిస్తామన్నారు. అనంతరం శిల్పా కాళేశ్వర్ మాట్లాడుతూ, మట్టి వినాయక విగ్రహాలు ప్రతిష్ఠించడం వల్ల పర్యావరణాన్ని పరిరక్షించడమే కాకుండా భూగర్భ జలాలు కాపాడినవారమవుతామన్నారు. భావితరాలకు పర్యావరణ ముప్పు రాకుండా చూడాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. తక్కువ ధరతోనే తమ ట్రస్ట్ నుంచే మట్టి వినాయక విగ్రహాలను అందిస్తామన్నారు. సమావేశంలో వక్తలు నీలిమారెడ్డి, జాబిలి జయచంద్ర , మాజీ మంత్రి రామచంద్రారెడ్డి కుమార్తె సవితమ్మ, రామక్రిష్ణ, ప్రగతి శ్రీనివాసులు, ప్రిన్సిపల్ శంకరయ్య, ఉపాధ్యాయులు రఘు తదితరులు ప్రసంగించారు. అనంతరం శిల్పా కాళేశ్వర్‌ను పట్టణవాసులు, ఉపాధ్యాయులు సన్మానించారు. ఇటీవల వ్యాసరచనలో ఉత్తమ ప్రతిభ కనబరచిన ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు చెందిన ముగ్గురు విద్యార్థులకు ఆమె బహుమతులు అందించారు. సమావేశంలో ప్రిన్సిపల్ నాగలింగారెడ్డి, ఎంఈఓ అంజినేయులునాయక్, సిద్దార్థ లింగారెడ్డి, ఘనగిరి ఇలియాజ్, తిమ్మారెడ్డి, రమణారెడ్డి, హఫీజ్, ఉమాశంకర్ ఆశ్రమ సిబ్బంది చిట్టిబాబు, హరి పాల్గొన్నారు.

తిరుమల సమాచారం



తిరుమలలో మంగళవారం భక్తుల రద్దీ బాగా తగ్గింది. దర్శనం కోసం భక్తులు వేచి ఉండే వైకుంఠం క్యూ కాంప్లెక్స్‌లో 5 కంపార్టుమెంట్లు మాత్రమే నిండాయి.

సాయంత్రం 6 గంటలకు అందిన సమాచారం :

గదుల వివరాలు:

ఉచిత గదులు – 3 ఖాళీ ఉన్నాయి
రూ.50 గదులు–15 ఖాళీ ఉన్నాయి
రూ.100 గదులు–25 ఖాళీ ఉన్నాయి
రూ.500 గదులు–10 ఖాళీ ఉన్నాయి

సేవలు

సహస్రదీపాలంకరణ సేవ – 250 ఖాళీ ఉన్నాయి
వసంతోత్సవం –200 ఖాళీ ఉన్నాయి
ఆర్జిత బ్రహ్మోత్సవం – 230 ఖాళీ ఉన్నాయి

బుధవారం ప్రత్యేక సేవ : సహస్రకలశాభిషేకం

ముగిసిన సెర్చ్ కమిటీ సమావేశం

జేఎన్‌టీయూ: జేఎన్‌టీయూ అనంతపురం నూతన వీసీని ఎంపిక చేసేందుకు నియమించిన సెర్చ్ (అన్వేషణ కమిటీ) కమిటీ సమావేశం గురువారం విజయవాడలో ముగిసింది. అందిన 43 దరఖాస్తులను పరిశీలించి సమర్థులైన ముగ్గురిని ఎంపిక చేసినట్లు తెలుస్తోంది. వీటిని రాష్ట్ర ప్రభుత్వం పరిశీలించి ఒక పేరును గవర్నర్/ఛాన్సలర్‌కు ప్రతిపాదిస్తుంది. అనంతరం గవర్నర్ ఆమోదంతో రాష్ట్ర ప్రభుత్వం జీఓ జారీ చేసి వీసీని నియామకం పూర్తి చేయనుంది. సెప్టెంబర్ 10 లోపు నూతన వీసీ నియామక ప్రక్రియ పూర్తి కానున్నట్లు సమాచారం.

రేపు టీటీడీసీలో జాబ్‌మేళా

అనంతపురం టౌన్: జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ–వెలుగు, ఈజీఎం ఆధ్వర్యంలో ఈనెల 24న టీటీడీసీలో జాబ్‌మేళా నిర్వహించనున్నట్లు డీఆర్‌డీఏ పీడీ వెంకటేశ్వర్లు తెలిపారు. మెడ్‌ప్లస్ కంపెనీ (బెంగళూరు)లో పని చేసేందుకు ఆసక్తి గలవారు ఇంటర్వ్యూకు హాజరు కావచ్చని పేర్కొన్నారు. 18 నుంచి 30 ఏళ్లలోపు వయస్సు కలిగి టెన్త్, ఇంటర్, డిగ్రీ, బీ ఫార్మసీ, డీ ఫార్మసీ పూర్తి చేసిన యువకులు మాత్రమే ఇంటర్వ్యూకు అర్హులని తెలిపారు.


పట్టు సాగుతో ఆర్థిక పరిపుష్టి



మాట్లాడుతున్న సీనియర్ శాస్త్రవేత్త డాక్టర్ కిరణ్‌కుమార్

కంబదూరు: పట్టు పురుగుల పెంపకం ఆర్థికంగా అభివృద్ధి సాధించవచ్చని సెరికల్చర్ జాయింట్ డైరెక్టర్ అరుణకుమారి రైతులకు సూచించారు. మంగళవారం ఆమె మండలంలోని తిమ్మాపురంలో పట్టు పరిశోధనా విస్తరణ కేంద్రం సీనియర్ శాస్త్రవేత డాక్టర్ కె.పి కిరణ్‌కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించిన రైతుల దినోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం పట్టు రైతులకు అందిస్తున్న రాయితీ పథకాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. సీనియర్ శాస్త్రవేత డాక్టర్ కె.పీ కిరణ్‌కుమార్ మాట్లాడుతూ, కేంద్ర పట్టు మండలి అనేక నూతన సాంకేతిక పద్ధతులను రైతుల ముందుకు తీసుకువచ్చిందని, వాటి ద్వారా పట్టు పెంకాన్ని లాభాసాటిగా మార్చుకోవాలన్నారు. కొత్త వంగడాలైన జీ4ను నాటుకుని అధిక దిగుబడులు సాధించాలన్నారు. కళ్యాణదుర్గం, రాయదుర్గం నియోజకవర్గాల్లో బైవోల్టిన్ పట్టు పురుగుల పెంపకం ద్వారా 100 గుడ్లకు దాదాపు 75 కేజీలు దిగుబడులు సాధిస్తున్నారని తెలిపారు. ప్రస్తుతం మార్కెట్‌లో పట్టుగూళ్ల ధరలు ఆశాజనకంగా ఉన్నాయన్నారు. కార్యక్రమంలో ఎంపీడీఓ శివారెడ్డి, అసిస్టెంట్ డైరెక్టర్ శంశాంక్‌రెడ్డి, ఏపీజీపీ ఫీల్డ్ అఫీసర్ వెంకటేశులు, పలువురు రైతులు పాల్గొన్నారు.

కసాపురం ఆలయ సమాచారం



గుంతకల్లు రూరల్: :కసాపురం నెట్టికంటి ఆంజనేయస్వామివారికి బుధవారం నిర్వహించే పూజల వివరాలు.

- వేకువజామున 4.15 గంటలకు స్వామివారి మూలవిరాట్‌కు పంచామృతాభిషేకం.
- 5.30 గంటలకు అలంకరణ నిజరూప దర్శనం.
- ఉదయం 6.30 గంటలకుప్రత్యేక పుష్పాలంకరణ, నిత్య పూజలతో భక్తులకు దర్శనం.
- ఉదయం 11.30 గంటలకు మహా నివేదన.
- మధ్యాహ్నం 12.30 గంటలకు మహామంగళహారతి. అనంతరం ఆలయం మూసివేత.
- మధ్యాహ్నం 2 గంటలనుండి యదావిధిగా పూజల కొనసాగింపు.
- రాత్రి 8.30 గంటలకు మహామంగళ హారతితో ఆలయం మూసివేత.

వాతావరణం

రానున్న 24 గంటల్లో ఒడిశా, చత్తీస్‌గఢ్, మధ్యప్రదేశ్, తూర్పు, పశ్చిమ తీర ప్రాంతాలు, ఈశాన్య రాష్ట్రాలు, పశ్చిమ బెంగాల్ గంగా పరివాహక ప్రాంతాలు, జార్ఖండ్, ఉత్తరాఖండ్, హిమాచల్‌ప్రదేశ్, తూర్పు రాజస్తాన్, దక్షిణ హరియాణా, ఢిల్లీల్లో తేలికపాటి నుంచి ఓ మోస్తరు వర్షాలు కురుస్తాయి. దేశంలోని మిగిలిన ప్రాంతాల్లో కూడా అక్కడక్కడ చెదురుమదురు వర్షాలు కురుస్తాయి.

అనంతపురం వాతావరణం

గరిష్టం కనిష్టం
34.6°/24.5°

జాతీయం

నగరం	గరిష్ట	కనిష్ట
ఢిల్లీ	35.1	28.5
కోల్‌కతా	32.7	27.3
బెంగళూరు	28.0	21.1
ముంబై	31.3	22.2
చెన్నై	31.8	27.3

పట్టణ వాతావరణం

పట్టణం/జిల్లా	గరిష్ట/కనిష్ట	పట్టణం/జిల్లా	గరిష్ట/కనిష్ట
ఒంగోలు	36.9/25.3	కర్నూలు	34.0/24.8
గుంటూరు	35.6/24.8	రాజమండ్రి	34.0/24.5
విజయవాడ	35.4/25.2	నల్లగొండ	33.6/26.0
నెల్లూరు	35.1/26.1	శ్రీకాకుళం	33.1/26.0
ఖమ్మం	34.8/22.0	విజయనగరం	33.1/26.0
వరంగల్	34.6/25.0	హైదరాబాద్	32.9/23.1
అనంతపురం	34.6/24.5	రంగారెడ్డి	32.9/23.1
కాకినాడ	34.4/26.5	విశాఖపట్నం	32.3/26.8
తిరుపతి	34.4/24.0	మహబూబ్‌నగర్	32.3/23.6
కడప	34.3/25.0	కరీంనగర్	31.8/23.5
చిత్తూరు	34.3/24.0	నిజామాబాద్	30.6/22.5
ఏలూరు	34.0/27.5	మెదక్	30.4/20.5
తాడేపల్లిగూడెం	34.0/27.5	ఆదిలాబాద్	29.6/20.8

బుల్లితెర

www.sakshi.com

సాక్షి SAKSHI TV

ఉ. 07.00 గంటల నుండి ప్రతి గంటకు సాక్షి న్యూస్ బులెటిన్

ఉ.06.30 నిరీక్షణ
ఉ.07.00 న్యూస్ 360
ఉ.07.30 కేఎస్ఆర్ లైవ్ షో
ఉ.08.30 ఎలక్షన్ డే
ఉ.09.30 ఎలక్షన్ డే
ఉ.10.00 ఎలక్షన్ డే
ఉ.10.30 ఎలక్షన్ డే
మ.02.30 ఎలక్షన్ డే
సా.04.30 ఎలక్షన్ డే
సా.05.00 స్పీడ్ న్యూస్
సా.05.30 ఉర్దూ న్యూస్
రా.07.30 పొలిటికల్ కారిడార్
రా.08.00 ఫోర్త్ ఎస్టేట్
రా.09.00 న్యూస్ 360
రా.09.30 మ్యాగజీన్ స్టోరీ
రా.10.30 స్క్రీన్‌ప్లే
రా.11.30 న్యూస్ ఫీచర్


టీవీలో ఈరోజు సినిమాలు




జెమిని మూవీస్
ఉ.07.00 అయ్యప్ప దీక్ష
ఉ.09.30 స్నేహగీతం
మ.12.00 రగడ
మ.03.00 నా ఇష్టం
రా.09.00 ఇడియట్



మూవీస్ నౌ
ఉ.06.30 ల్యాండ్ ఆఫ్ ద డెడ్
ఉ.08.20 ద బౌర్న్ అల్టిమేటం
ఉ.10.30 బిగ్ హీరో 6
మ.02.25 యాంట్-మ్యాన్
సా.06.25 సూపర్‌మ్యాన్ 3




హెచ్‌బీవో
ఉ.06.16 ప్యాసింజర్ 57
ఉ.09.25 ఫూల్స్ గోల్డ్
ఉ.11.28 స్టెప్ అప్
సా.06.55 10,000 బి.సి.
రా.09.00 గెట్ స్మార్ట్



స్టార్ గోల్డ్
ఉ.09.30 చాందినీ చౌక్ టు చైనా
మ.12.45 కృష్ణా కాటేజ్
మ.03.30 ప్రేమ్ రతన్ ధన్ పాయో
సా.06.55 సింగం
రా.10.00 విధ్వంసక్:ద డెస్ట్రాయర్



మా మూవీస్
ఉ.07.00 మళ్లీ మళ్లీ ఇది రానిరోజు
ఉ.09.00 మాస్
మ.12.00 జోకర్
మ.03.00 అల్లరి బుల్లోడు
సా.05.00 100% లవ్



జీ సినిమా
ఉ.04.45 క్యోం! హో గయా నా
ఉ.07.57 ఫటా పోస్టర్ నిఖ్‌లా హీరో
మ.02.45 ఆర్జూ
సా.06.05 మేరా బద్లా: రివెంజ్
రా.09.00 ఇంటర్నేషనల్ రౌడీ

రిపోర్టర్ల ఫోన్ నెంబర్లు :
అనంతపురం న్యూసిటీ- బాలకృష్ణారావు : 9885656873
అనంతపురం అర్బన్- విజయభాస్కర్ : 9010312451
అనంతపురం సిటీ - మంజునాథ్ : 9441888612
అనంతపురం సెంట్రల్- రమణారెడ్డి : 8885845631
అనంతపురం టౌన్- మున్వర్‌బాషా : 9010311197
అనంతపురం ఎడ్యుకేషన్- నగేష్ : 9010756716
అనంతపురం అగ్రికల్చర్- రామలింగారెడ్డి : 9010310799
అనంతపురం కల్చరల్- మురళీకృష్ణ : 9010748990



ల్యాబ్‌బో..దిబో

- లేబర్ వార్డు వద్ద పత్తాలేని టెక్నీషియన్
- రక్త పరీక్షల కోసం అవస్థలు పడ్డ గర్భిణులు, బాలింతలు
- గంటల తరబడి నిరీక్షణ.. వైద్యుల తీరుపై మండిపాటు



ఇక్కడ లేబర్ వార్డు ఎదుట స్ట్రెచర్‌పై కూర్చున్న మహిళ పేరు రాధిక. గుత్తికి చెందిన ఈమె మంగళవారం ఉదయం ప్రసవం కోసం సర్వజనాస్పత్రికి వచ్చింది. నొప్పులు అధికంగా ఉండడంతో లేబర్ గదిలోకి తీసుకెళ్లారు. తీరా ఆమెకు రక్త పరీక్షలు అవసరం కావడంతో బయటకు తెచ్చారు. ఇక్కడ రక్త పరీక్షలు చేసే టెక్నీషియన్ లేకపోవడంతో నొప్పులు తట్టుకోలేక కన్నీరు పెట్టింది. కుటుంబ సభ్యులు అడ్మిషన్ పుస్తకం కోసం వెళ్లి ఎంతసేపైనా రాకపోవడంతో ఆమె ఆర్తనాదాలు మిన్నంటాయి.



ఈమె పేరు హరిణి. కూడేరు మండలం ముద్దలాపురం. మంగళవారం ఉదయం 9 గంటలకు ప్రసవం కోసం పెద్దాస్పత్రికి వచ్చింది. రక్త పరీక్షలు చేయించుకునేందుకు సంబంధిత గది వద్ద గంటల తరబడి నిరీక్షించాల్సి వచ్చింది.



ల్యాబ్ టెక్నీషియన్ లేకపోవడంతో ల్యాబ్ ఎదుట నిరీక్షిస్తున్న గర్భిణులు, బాలింతలు

అనంతపురం మెడికల్:

ప్రభుత్వ సర్వజనాస్పత్రిలో గర్భిణుల ఘోష ఆగడం లేదు. అధికారుల పర్యవేక్షణ లేమి.. సిబ్బంది నిర్లక్ష్యం కారణంగా ఆర్తనాదాలు మిన్నంటుతున్నాయి. కొన్ని రోజుల నుంచి గర్భిణులు, బాలింతలకు అందే వైద్యం విషయంలో నిర్లక్ష్య ధోరణి కొనసాగుతూనే ఉంది. పుట్టిన శిశువులు మృతి చెందుతున్నా.. ఆరు బయట ప్రసవాలు జరుగుతున్నా అధికారులకు మాత్రం చీమ కుట్టినట్టైనా లేదు. తాజాగా మంగళవారం రక్తపరీక్షల కోసం నానా అవస్థలు పడాల్సి వచ్చింది. లేబర్ వార్డుకు ఎదురుగా ఉన్న ల్యాబ్‌లో రక్త పరీక్షలు చేసే వెసులుబాటు ఉంది. ఇక్కడ విధుల్లో ఉండాల్సిన టెక్నీషియన్ పత్తాలేకుండా పోయారు. దీంతో గంటల తరబడి రోగులు నిరీక్షించాల్సి వచ్చింది. ప్రసవం చేయాలంటే తప్పనిసరిగా రక్త పరీక్షలు చేయాల్సి ఉంటుంది. ప్రసవం తర్వాత అనారోగ్యంగా ఉన్న బాలింతలకు డిశ్చార్జ్ చేసే ముందు కచ్చితంగా రక్త పరీక్షలు చేస్తారు. అయితే సమయానికి టెక్నీషియన్ అందుబాటులో లేకపోవడంతో ఇక్కడ తీవ్ర గందరగోళ పరిస్థితి నెలకొంది. వైద్యుల నిర్లక్ష్యంపై రోగుల బంధువులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. జరుగుతున్న పరిణామాలను గుణపాఠంగా తీసుకోకుండా అదే పంథాను అవలంభిస్తున్నారని మండిపడుతున్నారు.

గంట నుంచి ఇక్కడే ఉన్నా



నా కూతురు వెంకటలక్ష్మికి నాలుగు రోజుల క్రితం గర్భసంచి ఆపరేషన్ చేశారు. ఈ రోజు రక్త పరీక్షలు చేయాలని చెప్పారు. వార్డులోంచి ఆమె వచ్చే పరిస్థితి లేదు. తీరా ఇక్కడికొస్తే ఎవరూ లేరు. గంట నుంచి చూస్తున్నా. ఇదేం ఆస్పత్రో ఏమో..!

–అంజినమ్మ, తరిమెల, శింగనమల మండలం

జిల్లాలో తైక్వాండో అభివృద్ధికి కృషి

- అడ్‌హాక్ తైక్వాండో అసోసియేషన్ కన్వీనర్ వెంకటేశ్వర్లు

అనంతపురం సప్తగిరి సర్కిల్: జిల్లాలో తైక్వాండో క్రీడ అభివృద్ధికి తమ వంతు కృషి చేస్తామని అడ్‌హాక్ కమిటీ కన్వీనర్ వెంకటేశ్వర్లు తెలిపారు. మంగళవారం స్థానిక ఇండోర్ స్టేడియంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ జిల్లా తైక్వాండో అసోసియేషన్ పై వచ్చిన ఆరోపణల దృష్ట్యా జిల్లా కమిటీని రద్దు చేసినట్లు రాష్ట్ర తైక్వాండో అసోసియేషన్ కార్యదర్శి అచ్యుతరెడ్డి ఉత్తర్వులు అందించారన్నారు. సంబంధిత కాపీలను ఒలంపిక్స్ సంఘం, జిల్లా క్రీడా ప్రాధికార సంస్థకు అందించారన్నారు. జిల్లా స్థాయి టోర్నీలకు ఇతర జిల్లాల నుంచి రెఫరీలతో పర్యవేక్షించి టోర్నీని నిర్వహిస్తామన్నారు. కార్యక్రమంలో సభ్యులు సాయిబాబా, సురేంద్ర, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

ఫొటోగ్రాఫర్ కుటుంబానికి ఆర్థిక చేయూత



చెక్కును అందజేస్తున్న వీడియో, ఫొటోగ్రాఫర్ల సంఘం నాయకులు

అనంతపురం కల్చరల్: కాన్సర్ వ్యాధితో మృతి చెందిన గుత్తికి చెందిన ఫొటోగ్రాఫర్ అబ్దుల్ కరీమ్ కుటుంబానికి నగర వీడియో, ఫొటోగ్రాఫర్ల సంఘం వారు ఆర్థిక చేయూతనందించారు. కరీమ్ కుమార్తె అప్సర్ భాను వివాహం ఈనెల 23వ తేదీన జరుగనుంది. ఈ నేపథ్యంలో నగరానికి చెందిన వీడియో, ఫొటోగ్రాఫర్లు, జెమినీ కలర్‌ల్యాబ్ వారు సంయుక్తంగా రూ.55 వేల రూపాయలను అందించారు. అంతే కాకుండా రెండు బస్తాల బియ్యం, ఇంటి సామాగ్రిని కూడా అందించారు. గుత్తిరోడ్డులో జరిగిన ఈ కార్యక్రమంలో వీడియోగ్రాఫర్ల సంఘం మాజీ అధ్యక్షుడు చాంద్‌బాషా, అధ్యక్షుడు వెంకటేష్ గోవిందు, మల్లి, ప్రశాంత్‌రెడ్డి, శివ, దాము, చంద్ర, వలి, జిలాన్, అంజి, సుధాకర్, ప్రతాప్ ఉన్నారు.

అగ్నిప్రమాదాలపై అవగాహన

అనంతపురం సెంట్రల్: నగరంలో ఆర్టీసీ బస్టాండ్ సమీపంలోని ఓ కళాశాలలో మంగళవారం అగ్నిప్రమాదాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఫైర్ స్టేషన్ ఆఫీసర్ కేపీ లింగమయ్య ఆధ్వర్యంలో అగ్నిమాపక సిబ్బంది అగ్నిప్రమాదాలు సంభవించినప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, సురక్షితంగా ఎలా బయటపడాలి అనే అంశాలపై పలు ప్రదర్శనల ద్వారా అవగాహన కల్పించారు. కార్యక్రమంలో జిల్లా అగ్నిమాపకశాఖ అధికారి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

24న ఏపీయూడబ్ల్యూజే సభ్యత్వ నమోదు

అనంతపురం న్యూసిటీ: స్థానిక ప్రెస్‌క్లబ్‌లో ఈ నెల 24న ఉదయం 10.30 గంటలకు ఏపీయూడబ్ల్యూజే సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు యూనియన్ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు చౌడప్ప పేర్కొన్నారు. ఈ మేరకు మంగళవారం ఓ ప్రకటన విడుదల చేశారు. ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా, చిన్న పత్రికల సభ్యులు పాల్గొనాలని పిలుపునిచ్చారు.

ప్రశాంతంగా గణేష్ ఉత్సవాలు

- డీఎస్పీ మల్లికార్జునవర్మ పిలుపు

అనంతపురం సెంట్రల్: నగరంలో ఐదు రోజుల పాటు జరిగే గణేష్ ఉత్సవాలను ప్రశాంతంగా జరుపుకునేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని డీఎస్పీ మల్లికార్జున వర్మ పిలుపునిచ్చారు. మంగళవారం త్రీ టౌన్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని ఓ ఫంక్షన్ హాలులో శాంతి కమిటీ సమావేశాన్ని నిర్వహించారు. ట్రాఫిక్‌కు అంతరాయం కలగకుండా గణేష్ మండపాల నిర్వాహకులు పలు జాగ్రత్తలను తీసుకోవాలని చెప్పారు. రాత్రి 10 గంటల తర్వాత సౌండ్ సిస్టమ్‌లతో కూడిన సాంస్కృతిక, ఇతర కార్యక్రమాలు నిర్వహించరాదని సూచించారు. పండుగ రోజు నుంచి నిమజ్జనం వరకు పోలీసు అధికారుల చెప్పే సూచనలకు నడుచుకోవాలని మంటప నిర్వాహకులను కోరారు. కార్యక్రమంలో సీఐలు మురళీకృష్ణ, కృష్ణమోహన్, సాయిప్రసాద్, ఫైర్ స్టేషన్ ఆఫీసర్ లింగమయ్య, పోలీసు, ఎక్సైజ్ శాఖల ఎస్ఐలు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న డీఎస్పీ

కుష్టు రోగులకు దుస్తుల పంపిణీ



దుస్తులు పంపిణీ చేస్తున్న సాయి సంస్థ నిర్వాహకులు

అనంతపురం కల్చరల్: వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకుని సాయి సంస్థ ఆధ్వర్యంలో నగర శివార్లలోని లెప్రసీ కాలనీ వాసులకు దుస్తులను వితరణ చేశారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో నిర్వాహకులు మాట్లాడుతూ పర్యావరణానికి మేలు చేసే మట్టి గణపతులను అందించడానికి ముందుకు రాగా తమకు ముందు దుస్తులు లేవని అడగడం వల్ల వాటిని అందించామని చెప్పారు. విజయేశ్వరి దేవి సంస్థ ఆరవేటి శ్యామలమ్మ, లీలావతి సాయంతో వస్త్రాలనందించామని, వీలైనంతమందికి మట్టి గణపయ్య ప్రతిమలను అందిస్తామని తెలిపారు. కార్యక్రమంలో విజయ్‌సాయి, నగేష్, రాఘవ, కిరణ్, బాలు తదితరులు పాల్గొన్నారు.

'కియా' ఉద్యోగాల్లో రిజర్వేషన్ అమలు చేయాలి

అనంతపురం అర్బన్: కియా కార్ల ఉత్పత్తి పరిశ్రమలో చేపటనున్న ఉద్యోగ నియామకాల్లో రిజర్వేషన్లు అమలు చేయాలని కుల వివక్ష పోరాట సంఘం(కేవీపీఎస్) జిల్లా కమిటీ డిమాండ్ చేస్తోందని ఆ సంఘం జిల్లా కార్యదర్శి ఓ.నల్లప్ప అన్నారు. మంగళవారం స్థానిక గణేనాయక్ భవన్‌లోని సంఘం కార్యాలయంలో విలేకరులతో ఆయన మాట్లాడుతూ పెనుకొండ సమీపంల్లో ఎర్రమంచి, అమ్మవారిపల్లి, గొట్టూరు గ్రామాలకు చెందిన 600 ఎకరాల్లో నెలకొల్పనున్న కార్ల పరిశ్రమలో ఉద్యోగాల కోసం 2017–18కి సంబంధించి ఇప్పటికే నోటిఫికేషన్ విడుదల చేశారన్నారు. వీటిల్లో రిజర్వేషన్లు అమలు చేయడం లేదని వారు విమర్శించారు. రిజర్వేషన్లు అమలు చేయకపోతే ప్రజా సంఘాలతో కలిసి ఐక్య ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు.

బ్యాంకుల పరిరక్షణకు పోరాటం

ధర్నాలో బ్యాంకు ఉద్యోగుల సంఘం నాయకులు

జిల్లా వ్యాప్తంగా తెరుచుకోని బ్యాంకులు..నిలిచిన లావాదేవీలు



మాట్లాడుతున్న డి.రుష్యేంద్రబాబు

అనంతపురం అగ్రికల్చర్: ప్రభుత్వ రంగ బ్యాంకులను రక్షించుకునేందుకు ఉద్యోగులందరూ సంఘటితం కావాలని బ్యాంకు ఉద్యోగుల సంఘాల నాయకులు డి.రుష్యేంద్రబాబు, మున్వర్‌బాషా, ఖాదార్‌బాషా, వీరభద్రారెడ్డి తదితరులు పిలుపునిచ్చారు. యునైటెడ్ ఫోరం ఆఫ్ బ్యాంకు యూనియన్ల పిలుపు మేరకు మంగళవారం జిల్లా వ్యాప్తంగా బ్యాంకు ఉద్యోగులు సమ్మె చేశారు. దీంతో జిల్లాలోని బ్యాంకులను మూతపడగా...లావాదేవీలు నిలిచిపోయాయి. సమ్మెలో భాగంగా బ్యాంకు ఉద్యోగులు స్థానిక సిండికేట్ బ్యాంకు ప్రాంతీయ కార్యాలయం ఎదుట నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా యూనియన్ నాయకులు మాట్లాడుతూ... ప్రభుత్వ రంగ బ్యాంకులను నిర్వీర్యం చేసేలా కేంద్ర ప్రభుత్వం వ్యవహరిస్తోందన్నారు. ప్రైవేట్ కార్పొరేట్, విదేశీ సంస్థలకు రెడ్‌కార్పెట్ వేయడం దారుణమన్నారు. ప్రభుత్వ బ్యాంకులను ప్రైవేటీకరణ చేయకుండా కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. బ్యాంకుల విలీనాలు నిలిపివేయాలని, పన్ను ఎగవేతదారులపై క్రిమినల్ కేసులు నమోదు చేసి రూ.వేల కోట్లు బకాయిలు వసూలు చేయాలని డిమాండ్ చేశారు. జీఎస్టీ భారం, సర్వీసు చార్జీలు, ఇతరత్రా పన్నులు ప్రజలపై వేయకుండా ప్రభుత్వమే భరించాలన్నారు. బ్యాంకుల్లో ఉన్న ఖాళీలు వెంటనే భర్తీ చేయడంతో పాటు ఉద్యోగుల సంక్షేమానికి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.



సమ్మెకు హాజరైన బ్యాంకుల యూనియన్ నాయకులు, ఉద్యోగులు

కేంద్ర ప్రభుత్వ చర్యల వల్లే ఇబ్బందులు

బ్యాంకు ఉద్యోగుల సమ్మెకు సంఘీభావం ప్రకటించిన సీపీఐ జిల్లా కార్యదర్శి డి.జగదీష్ మాట్లాడుతూ... ప్రభుత్వరంగ బ్యాంకులను నిర్వీర్యం చేసి పేదలు, రైతులకు బ్యాంకింగ్ సేవలు అందకుండా కేంద్ర ప్రభుత్వం కుట్ర చేస్తోందని విమర్శించారు. సంపన్న వర్గాలు, కార్పొరేట్ కంపెనీలకు ప్రధాని నరేంద్రమోడి తొత్తుగా వ్యవహరిస్తున్నారన్నారు. బడా సంస్థలు రూ.లక్షల కోట్లు రుణాలు తీసుకుని ఎగ్గొట్టినా చర్యలు తీసుకోవడం లేదని విమర్శించారు. నిరసన కార్యక్రమంలో బ్యాంకు ఉద్యోగ సంఘాల నాయకులు చంద్రశేఖర్, రఘురామ్‌యాదవ్, రఘునాథరెడ్డి, అరుణ్‌బాబు, శివారెడ్డి, మురళీకృష్ణ, దినకర్, లోకనాథ్, చంద్రమోహన్, శశికల, శిరీష, శాంత, లక్ష్మీదేవి, శ్రీనివాసులు, విరుపాక్షి, రమేష్, బయన్న, మహమ్మద్‌అలీ తదితరులు హాజరయ్యారు.

మహిళలకు భద్రత కల్పించాలి



ఏఐఎంఎస్ఎస్ ఆధ్వర్యంలో నిరసన తెలుపుతున్న మహిళలు

అనంతపురం అర్బన్: దేశంలో మహిళలు, అమ్మాయిలకు రక్షణ లేకుండా పోయిందని ఎస్‌యూసీఐ రాష్ట్ర నాయకురాలు లలితమ్మ ఆవేదన వ్యక్తం చేశారు. ప్రస్తుత పరిస్థితుల్లో ప్రత్యేక చట్టాల ద్వారా మహిళలకు భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. మంగళవారం టవర్ క్లాక్ వద్ద ఆల్ ఇండియా మహిళా సాంస్కృతిక సంఘం (ఏఐఎంఎస్ఎస్) ఆధ్వర్యంలో చేపట్టిన అఖిల భారత నిరసన దినానికి ఆమె ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. ప్రభుత్వాలు మహిళల రక్షణ, భద్రతను విస్మరించాయన్నారు. మహిళలపై అత్యాచారాలు, దాడులు, లైంగిక వేధింపులు, వరకట్న వేధింపులు నిత్యం చోటుచేసుకుంటున్నా...అరికట్టడంలో ప్రభుత్వాలు విఫలమయ్యాయన్నారు. స్పీకర్ కోడెల శివప్రసాద్, సినీ నటుడు చలపతిరావు, హర్యానా ముఖ్యమంత్రి మనోహర్లాల్ వంటి వారు మహిళలపై చేసిన వ్యాఖ్యలు చాల ఘోరంగా ఉన్నాయని మండిపడ్డారు. ఇలాంటి వారిని పదవులు నుంచి తొలగించి కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. మహిళల భద్రతకు ప్రత్యేక చట్టాలు తీసుకొచ్చి అమలు చేయాలన్నారు. కార్యక్రమంలో లక్ష్మి, పద్మావతి పలువురు విద్యార్థినులు పాల్గొన్నారు.

మహిళా సమస్యల పరిష్కారానికి కృషి

● ఎస్పీ జీవీజీ అశోక్‌కుమార్



కౌన్సెలింగ్ అధికారులతో ఎస్పీ జీవీజీ అశోక్‌కుమార్

అనంతపురం సెంట్రల్: మహిళలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని జిల్లా ఎస్పీ జీవీజీ అశోక్‌కుమార్ తెలిపారు. మంగళవారం ఆయన పోలీసు కార్యాలయ ఆవరణలోని మహిళా గ్రీవెన్‌సెల్‌ను సందర్శించారు. కౌన్సెలింగ్ బృందం పనితీరు, బాధితులకు అందుతున్న న్యాయ సాయం గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ... దంపతులు సర్దుకుపోతే ఎలాంటి ఇబ్బందులు ఉండవన్నారు. ఒక వేళ విడిపోవడం తప్పనిసరి అయితే చట్టాన్ని అనుసరిస్తూ ఇద్దరూ న్యాయబద్ధంగా వ్యవహరించాలన్నారు. కార్యక్రమంలో సైకాలజిస్ట్ కృష్ణ, ఎస్కేయూ ప్రొఫెసర్ కృష్ణానాయక్, సఖీ కౌన్సిలర్ ఉమాదేవి పాల్గొన్నారు.

నలుగురు తహసీల్దార్ల బదిలీ

అనంతపురం అర్బన్: జిల్లాలో నలుగురు తహసీల్దారులను బదిలీ చేస్తూ కలెక్టర్ వీరపాండియన్ మంగళవారం ఉత్తర్వులు జారీ చేశారు. గుంటూరు సీఆర్‌డీఏకి వెళ్లిన జి.వసంతకు కదిరి ఆర్‌డీఓ కార్యాలయం ఏఓగా పోస్టింగ్ ఇస్తూ బదిలీ చేశారు. అలాగే పెనుకొండ ఆర్డీఓ ఏఓగా ఉన్న ఎం.జి.సరస్వతిని ధర్మవరం ఆర్‌డీఓ ఏఓగా నియమించారు. తాడిమర్రి తహసీల్దారుగా ఉన్న పి.సుబ్బలక్ష్మమ్మను ఆమడగూరు తహసీల్దారుగా నియమించారు. తాడిమర్రి తహసీల్దారు బాధ్యతలను ముదిగుబ్బ తహసీల్దారుకు అదనంగా అప్పగించారు. ఇక సెలవులో ఉన్న కదిరి తహసీల్దారు జి.రామకృష్ణారెడ్డిని డ్వామా ఈజీఎస్ విభాగం సూపరింటెండెంట్‌గా నియమించారు.

గ్రంథాలయ ఉద్యోగిని ఔదార్యం



గౌసుమొద్దీన్ నుంచి చెక్కు అందుకుంటున్న నిర్వాహకులు

అనంతపురం కల్చరల్: జిల్లా కేంద్ర గ్రంథాలయంలో పనిచేస్తున్న మహిళా ఉద్యోగి సరస్వతమ్మ మానసిక వికలాంగుల కోసం రూ.10 వేల విరాళం అందించారు. మంగళవారం స్థానిక గ్రంథాలయంలో జరిగిన కార్యక్రమంలో గ్రంథాలయ సంస్థ చైర్మన్ గౌసుమొద్దీన్ చేతుల మీదుగా మానసిక వికలాంగుల పాఠశాల నిర్వాహకులు గురుమూర్తి, సుధాకర్‌లకు చెక్కునందించారు. కార్యక్రమంలో జాఫర్, శివ, గోపాల్ పాల్గొన్నారు.

రేపు ప్రైవేట్ విద్యా సంస్థల బంద్



మాట్లాడుతున్న కుసుమ పుల్లారెడ్డి

అనంతపురం ఎడ్యుకేషన్: ప్రైవేట్ యాజమాన్య పాఠశాలల సంఘం కర్నూలు జిల్లా అధ్యక్షుడిపై విద్యార్థి సంఘాల నాయకుల దాడిని నిరసిస్తూ ఈనెల 24న ప్రైవేట్ పాఠశాలల బంద్‌కు ఆంధ్రప్రదేశ్ అన్ ఎయిడెడ్ స్కూల్స్ మేనేజ్‌మెంట్స్ అసోసియేషన్ పిలుపునిచ్చింది. మంగళవారం స్థానిక సంఘం కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో జిల్లా అధ్యక్షుడు కుసుమ పుల్లారెడ్డి మాట్లాడారు. కర్నూలు జిల్లాలో బలవన్మరణానికి పాల్పడిన పదో తరగతి విద్యార్థిని మృతదేహాన్ని చూసేందుకు ఆస్పత్రికి వెళ్లిన పాఠశాల యాజమాన్యంపై విద్యార్థి సంఘాలు దాడి చేయడం శోయనీయమన్నారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వం 'భద్రతా చట్టం' తీసుకురావాలని డిమాండ్ చేశారు. కర్నూలు ఘటనను నిరసిస్తూ తలపెట్టిన విద్యా సంస్థల బంద్‌కు జిల్లా వ్యాప్తంగా అన్ని పాఠశాలల యాజమాన్యాలు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. సమావేశంలో సంఘం జిల్లా ట్రెజరర్ ఇక్బాల్, అసోసియేట్ అధ్యక్షుడు నాయుడు, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి రామిరెడ్డి, నగర అధ్యక్ష, కార్యదర్శులు సుబ్బారెడ్డి, నాగరాజు, ట్రెజరర్ రవిశంకర్‌ప్రసాద్, మహేంద్ర, రఘునాథరావు, మధుసూదన్‌రెడ్డి, జలీల్, సంజీవరెడ్డి పాల్గొన్నారు.

ఏడో వేతన సంఘం సిఫార్సులు అమలు చేయాలి

డిగ్రీ కళాశాలల అధ్యాపకుల సమాఖ్య డిమాండ్



నిరసనలో పాల్గొన్న అధ్యాపకులు

అనంతపురం ఎడ్యుకేషన్: ఏడో వేతన సంఘం సిఫార్సులను వెంటనే అమలు చేయాలని అఖిల భారత విశ్వ విద్యాలయ, డిగ్రీ కళాశాలల అధ్యాపకుల సమాఖ్య నాయకులు డిమాండ్ చేశారు. మంగళవారం స్థానిక ఆర్ట్స్ కళాశాల ఎదుట అధ్యాపకులు నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎన్.రంగస్వామి, మాజీ ప్రిన్సిపల్ చంద్రశేఖర్ మాట్లాడుతూ, ఏడో వేతన కమిషన్‌పై యూజీసీ సమీక్ష కమిటీ ఇచ్చిన నివేదికను బహిర్గతం చేయాలన్నారు. దేశవ్యాప్తంగా ఒకే విధమైన వేతనాన్ని అమలు చేయాలని, అందుకు అయ్యే భారాన్ని పూర్తిగా కేంద్ర ప్రభుత్వమే భరించాలని డిమాండ్ చేశారు. ఏపీఐ స్కోర్ విధానాన్ని రద్దు చేయాలన్నారు. సీపీఎస్ రద్దు చేసి పాత పెన్షన్ విధానం అమలు చేయాలన్నారు. యూజీసీ, ఏఐసీటీఈ స్థానంలో హెచ్‌ఈఈఆర్ఏ (హీరా)ను ప్రవేశపెట్టాలనే ప్రతిపాదనను వెంటనే ఉపసంహరించుకోవాలన్నారు. తాత్కాలిక ఉద్యోగులకు పేస్కేళ్లను అమలు చేయాలని, సర్వీస్ నిబంధనలను రూపొందించాలన్నారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ పద్మశ్రీ, నాయకులు శేషారెడ్డి, అయ్యన్న, సుధాకర్, అధ్యాపకులు శ్రీధర్, రంగనాథ్, ఈశ్వర్‌రెడ్డి, దివాకర్‌రెడ్డి పాల్గొన్నారు.

ఆర్టీసీ ఉద్యోగులకు నగదు బహుమతులు



నగదు బహుమతి పొందిన ఉద్యోగులతో ఈడీ రామారావు

తాడిపత్రి టౌన్: ఆర్టీసీని నష్టాల నుంచి గట్టెక్కించేందుకు సమష్టిగా ముందుకు రావాలని ఆర్టీసీ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ (ఈడీ) రామారావు ఆర్టీసీ అధికారులు, ఉద్యోగులు, కార్మికులకు పిలుపునిచ్చారు. స్థానిక ఆర్టీసీ డిపో గ్యారేజీలో మే, జూన్, జూలై నెలల్లో సంస్థకు ఆదాయం తెచ్చిన కండక్టర్లు, ఇంధనం పొదుపు చేసిన డ్రైవర్లు, ఉత్తమ సేవలు అందించిన మెకానిక్, గ్యారేజీ సూపర్‌వైజర్లకు నగదు బహుమతులను పంపిణీ చేశారు. నగదు బహుమతులు అందుకున్న వారిలో కండక్టర్లు ప్రతాప్ నారాయణ, మహేష్, రామ్మూర్తి, రహంతుల్లా, ఎస్ఎం బాషా, శ్రీనివాసులు, డ్రైవర్లు దాదాబాషా, దాదా ఖలంధర్, గ్యారేజీ సూపర్‌వైజర్ డీఆర్‌సీ రెడ్డి, మెకానిక్‌గా ఎంఆర్‌సీ రెడ్డి, పుల్లయ్యలు ఉన్నారు. కార్యక్రమంలో స్థానిక డిపో మేనేజర్ ఆవుల నరేంద్రరెడ్డి, డిప్యూటీ సీటీఎం గోపాల్‌రెడ్డి, ఈడీ సెక్రటరీ వెంకటేశ్వరరెడ్డి పాల్గొన్నారు.

ట్రాన్స్‌ఫార్మర్ కష్టాలు

రైతులకు నాణ్యమైన విద్యుత్ అందించేందుకు ప్రవేశపెట్టిన హైఓల్టేజ్ డిస్ట్రిబ్యూషన్ సిస్టం (హెచ్‌వీడీఎస్) పథకం పనులు అధ్వానంగా సాగాయి. రైతులు ఉపయోగించే మోటార్ల సామర్థ్యాన్ని బట్టి ఆ ప్రాంతంలో ఆ మేరకు ట్రాన్స్‌ఫార్మర్లు బిగించినా.. నాణ్యమైన విద్యుత్ సరఫరా కావడం లేదు. ట్రాన్స్‌కో అధికారులు పట్టించుకోకపోవడంతో ట్రాన్స్‌ఫార్మర్ బిగించే పనులు చేపట్టిన కాంట్రాక్టర్ ఇష్టారాజ్యంగా వ్యవహరించారు. ఫలితంగా పాతిన నెలలోపే విద్యుత్ స్తంభాలు నేల కొరిగాయి. వైర్లు తెగిపోయాయి... చాలా ప్రాంతాల్లో విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్లు షాక్ కొడుతున్నాయి. దీంతో స్విచ్ వేయాలంటేనే రైతులు జంకుతున్నారు. - యల్లనూరు:

- రూ.6 కోట్ల పనుల్లో అలసత్వం
- పట్టించుకోని ట్రాన్స్‌కో అధికారులు
- పాతిన కొద్దిరోజులకే నేలకొరుగుతున్న విద్యుత్ స్తంభాలు

రూ.65 వేలు 16కేవీ సామర్థ్యం గల ట్రాన్స్‌ఫార్మర్ బిగించేందుకు చేసిన ఖర్చు

రూ.55 వేలు 25కేవీ సామర్థ్యం గల ట్రాన్స్‌ఫార్మర్ బిగించేందుకు చేసిన ఖర్చు

రూ.5.9కోట్లు మొత్తం ట్రాన్స్‌ఫార్మర్లు బిగించేందుకు వెచ్చించిన మొత్తం




హెవీ స్విచ్ వద్ద న్యూటల్ వైరు లేని దృశ్యం, చిరుగాలికే వంగిపోయిన కరెంటు స్తంభం

గ్రామం పేరు	సామర్థ్యం	ట్రాన్స్‌ఫార్మర్ల సంఖ్య
దంతలపలి	16 కేవీ	90
	25 కేవీ	118
బుక్కాపురం	16 కేవీ	45
	25 కేవీ	66
తిమ్మంపల్లి	16 కేవీ	90
	25 కేవీ	96
కల్లూరు	16 కేవీ	47
	25 కేవీ	134
నీర్జాంపల్లి	16 కేవీ	20
	25 కేవీ	25
కొత్తపల్లి	16 కేవీ	65
	25 కేవీ	114
మొత్తం	--	910

హైఓల్టేజ్ డిస్ట్రిబ్యూషన్ సిస్టం (హెచ్‌వీడీఎస్) పథకానికి యల్లనూరు మండలంలోని తిమ్మంపల్లి, కొత్తపల్లి గ్రామాలను అధికారులు ఎంపిక చేశారు. ఆయా గ్రామాల్లోని విద్యుత్ ఉప కేంద్రాల కింద ఉన్న మోటార్ల కోసం మొత్తం 910 ట్రాన్స్‌ఫార్మర్లు బిగించాలని నిర్ణయించి టెండర్లు ఆహ్వానించింది. టెండరు దక్కించుకున్న ఓ ప్రముఖ సంస్థ సామగ్రి సరఫరా చేసి ట్రాన్స్‌ఫార్మర్లు బిగించడం...కొత్తగా హైఓల్టేజీ లైన్లు వేసే పనులను సబ్‌కాంట్రాక్ట్ ఇచ్చింది.

తూతూమంత్రంగా పనులు

సబ్‌కాంట్రాక్ట్ దక్కించుకున్న సంస్థ సిబ్బంది కొత్తగా 11 కేవీ లైన్లకు కోసం విద్యుత్ స్తంభాలు పాతారు. అయితే గుంత తీసి కంకర కాకుండా మట్టివేసి పూడ్చడంతో స్తంభాలన్నీ నేలకు ఒరిగాయి. అంతే కాకుండా ట్రాన్స్‌ఫార్మర్లు అమర్చిన స్తంభాలను, ట్రాన్స్‌ఫార్మర్ కోసం వేసే న్యూట్రల్ పైప్‌ను (కడ్డీని)ఒకే గుంతలో పూడ్చారు. దీంతో న్యూట్రల్ పనిచేయడం లేదు. ఇక న్యూట్రల్ పైప్‌కు జాయింట్‌గా వేసిన కడ్డీలు నాసిరకంగా ఉండటంతో వేసిన కొద్ది రోజులకే అవి తుప్పు పట్టి విరిగిపోయాయి. అంతేకాకుండా ట్రాన్స్‌ఫార్మర్లకు కనెక్షన్లు కూడా సరిగా ఇవ్వలేదు. దీంతో లైన్లన్నీ ట్రిప్ అవుతున్నాయి. దీంతో విద్యుత్ అంతరాయం ఏర్పడి మోటార్లు ఆడక పంటలన్నీ ఎండిపోతున్నాయి. పైగా 11 కేవీ లైన్లుకు మరమ్మత్తులు చేసుకోవడానికి వీలుగా అక్కడక్కడ 112 ఏబీ స్విచ్‌లు ఏర్పాటు చేసినా వాటికి న్యూట్రల్ కనెక్షన్లను ఇవ్వలేదు. ఇలా పనులన్నీ తూతూ మంత్రంగా జరిగినా విద్యుత్ అధికారులు కాంట్రాక్టర్లపై ఎలాంటి చర్యలు తీసుకోలేదు.

సమస్య మా దృష్టికి రాలేదు

కొత్తగా వేసిన లైన్ల వల్ల సమస్యలు ఉన్నాయని ఇంతవరకూ ఎవరూ నా దృష్టికి తీసుకురాలేదు. ఏమైనా సమస్యలు ఉంటే తప్పకుండా పరిష్కరిస్తాం.

– రంగస్వామి, విద్యుత్ శాఖ ఏఈ

నెట్టికంటుడికి కిలో వెండి విరాళం



ఆలయ ఈఓ, అనువంశిక ధర్మకర్తలకు విరాళాన్ని అందజేస్తున్న దాతలు

గుంతకల్లు రూరల్: గడేకల్లు గ్రామానికిచెందిన సంజీవ్ కుమార్ అనే వ్యక్తి మంగళవారం కసాపురం శ్రీనెట్టికంటి ఆంజనేయస్వామి ఆలయానికి కిలో వెండిని విరాళంగా అందజేశారు. వెండి రథం నిర్మాణానికోసం ఆలయ అధికారులు విరాళాలు సేకరిస్తున్న నేపథ్యంలో తన తండ్రి భీమన్న జ్ఞాపకార్థం సంజీవ్‌కుమార్ భార్య శ్రీదేవితో కలిసి ఆలయ ఈఓ ముత్యాలరావు, అణువంశిక ధర్మకర్త సుగుణమ్మలకు వెండిని అందజేశారు. ఈ సందర్భంగా ఆలయ అధికారులు దాతలకు తీర్థ ప్రసాదాలను అందజేశారు.

సత్యసాయి సన్నిధిలో శివరాజ్‌పాటిల్



మాజీ గవర్నర్ శివరాజ్‌పాటిల్‌ను కలసిన నాయకులు

పుట్టపర్తి అర్బన్: మాజీ కేంద్ర మంత్రి, పంజాబ్ మాజీ గవర్నర్ శివరాజ్‌పాటిల్ మంగళవారం పుట్టపర్తికి విచ్చేశారు. ఉదయం సత్యసాయి బాబా మహాసమాధిని దర్శించుకున్నారు. అనంతరం శాంతిభవన్‌లో విశ్రాంతి తీసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన్ను పలువురు పట్టణ వాసులు కలిసి బాబా చిత్రపటాన్ని అందించి సన్మానించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు సామకోటి ఆది, కౌన్సిలర్ ఓబులేసు, గంగాద్రి, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

కరువు సహాయక చర్యల్లో ప్రభుత్వం విఫలం

- డీసీసీ అధ్యక్షుడు కోటా సత్యనారాయణ



పుట్టపర్తి అర్బన్: ప్రజలు తీవ్ర కరువుతో అల్లాడుతుంటే సహాయక చర్యలు తీసుకోవడంలో ప్రభుత్వం ఘోరంగా విఫలమైందని డీసీసీ అధ్యక్షుడు కోటా సత్యనారాయణ అన్నారు. మంగళవారం ఆయన పుట్టపర్తిలోని కోటా కాంప్లెక్స్‌లో విలేకరులతో మాట్లాడారు. తాగు, సాగునీరు లేక జిల్లా జనమంతా అల్లాడిపోతున్నా... ప్రభుత్వం పట్టించుకోకపోవడం దారుణమన్నారు. పశువులకు గడ్డి లేక కబేళాలకు తరలుతున్నా...గడ్డి కేంద్రాలు ఏర్పాటు చేయలేదన్నారు. పంటల బీమా కూడా అస్తవ్యస్తంగా మారిందన్నారు. ఈ ఏడాది కూ డా పంటలు పండే పరిస్థితి లేదన్నారు. అందువల్ల ప్రభుత్వమే ప్రత్యమ్నాయ పంటలకు సరి పడా విత్తనాలన్నీ ఉచితంగా రైతులకు అందజేయాలన్నారు. ప్రభుత్వం కరువు సహాయ చర్యలు తీసుకోకపోతే ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు.

ఆన్‌లైన్ తప్పులు..విద్యార్థికి తిప్పలు

- చదవకపోయినా కేశవరెడ్డి స్కూల్ విద్యార్థిగా ఆన్‌లైన్‌లో నమోదు
- గురుకులకు ఎంపికై ఇంటిబాట పట్టిన విద్యార్థి
- లబోదిబోమంటున్న విద్యార్థి తల్లిదండ్రులు


KESHAVA REDDY CONCEPT SCHOOL

Date: 16-08-2017

Respected Sir

We are from Keshava Reddy School, Vadiyampeta. Now we request you ... MEGHARAJU, S/o K. Rajasekhar, Aadhaar No. 970941071065, Child Id. ... is on our online child info our school code : 28222601022. He is not our scho... as per our records. So, Please we request you put his on drop or delete in ou... child info.

Yours faithfully

ఎస్ఎస్ఏ అధికారులకు కేశవరెడ్డి స్కూల్ యాజమాన్యం రాసిన లేఖ

అనంతపురం ఎడ్యుకేషన్: ఆన్‌లైన్ తప్పులతో ఓ విద్యార్థి తిప్పలు పడుతున్నాడు. లేపాక్షి గురుకుల పాఠశాలకు ఎంపికైన సదరు విద్యార్థి.... ఆన్‌లైన్‌లో అనంతపురంలోని వడియంపేట కేశవరెడ్డి స్కూల్‌లో చదువుతున్నట్లు చూపుతోంది. దీంతో గురుకులం సిబ్బంది ఇంటికి పంపడంతో తల్లిదండ్రులు ఇటు పాఠశాల, అటు ఎస్ఎస్ఏ అధికారుల చుట్టూ తిరుగుతున్నారు. వివరాల్లోకి వెళితే... కూడేరుకు చెందిన కె.రాజశేఖర్, మహేశ్వరి దంపతుల కుమారుడు కె. మేఘరాజు 4వ తరగతి అనంతపురం రూరల్ రాజీవ్‌కాలనీలోని ఎస్‌పీఎన్ఎన్ఎస్ స్కూల్‌లో చదివాడు. ప్రభుత్వం నిర్వహించిన ప్రవేశ పరీక్షలో ప్రతిభ చాటి లేపాక్షి గురుకుల పాఠశాల (బీసీ)లో 5వ తరగతి ప్రవేశానికి ఎంపికయ్యాడు. అక్కడి స్కూల్‌లో చేరాడు. అయితే మేఘరాజు వివరాలను చైల్డ్‌ఇన్ఫోలో ఆన్‌లైన్ చేయాలని చూడగా... అనంతపురం రూరల్ వడియంపేట కేశవరెడ్డి స్కూల్‌లో 7వ తరగతి చదువుతున్నట్లు కనిపించింది. దీంతో గురుకులం సిబ్బంది తల్లిదండ్రులకు కబురుపెట్టారు. వివరాలు ఆరా తీయగా, తమ కుమారుడు కేశవరెడ్డి స్కూల్‌లోనే చదవలేదని వారు స్పష్టం చేశారు. చైల్డ్‌ఇన్ఫో జాబితాలో ఇదే విధంగా ఉందని దీనిపై స్పష్టత తీసుకురావాలంటూ యాజమాన్యం తెలిపింది. దీంతో బాధిత విద్యార్థి తండ్రి రాజశేఖర్ వెంటనే వడియంపేటలోని కేశవరెడ్డి స్కూల్‌కు వెళ్లాడు. తన కుమారుడు మీ స్కూల్‌లోనే చదవకపోయినా ఆన్‌లైన్‌లో ఎలా నమోదు చేశారంటూ ప్రశ్నించాడు. దీనిపై సరైన సమాధానం చెప్పలేని కేశవరెడ్డి స్కూల్ యాజమాన్యం...విద్యార్థి కె.మేఘరాజు తమ స్కూలులో చదవలేదని, ఆ విద్యార్థి పేరును తమ స్కూలు జాబితాలో నుంచి తొలిగించాలంటూ ఎస్ఎస్ఏ అధికారులకు లేఖ రాశారు. అక్కడి అధికారులు ఇప్పటి దాకా చర్యలు తీసుకోలేదు. విద్యార్థి తండ్రి మాత్రం 15 రోజులుగా ప్రదక్షిణలు చేస్తున్నాడు. అధికారులు స్పందించి చర్యలు తీసుకుని విద్యార్థికి న్యాయం చేయాలని వైఎస్సార్‌టీఎఫ్ రాష్ట్ర ప్రధానకార్యదర్శి కె.ఓబుళపతి డిమాండ్ చేశారు.



ఎస్ఎస్ఏ కార్యాలయంలో అధికారులకు ఫిర్యాదు చేస్తున్న విద్యార్థి తండ్రి

పొట్ట కొడితే ఎలా?



పుట్లూరు మండలం మడ్డిపల్లి గోపాల మిత్రగా 2009 నుంచి పనిచేస్తూ వచ్చాను. వేతనాలు పెంచాలంటూ కలెక్టరేట్ ఎదుట చేపట్టిన ధర్నాలో పాల్గొనడంతో నన్ను ఉద్యోగం నుంచి తొలగించారు. ప్రస్తుతం కుటుంబాన్ని పోషించుకోవడం కష్టంగా ఉంది. వేతనాలు పెంచాలని అడిగితే నా ఒక్కడిదే కాదు శాశ్వతంగా మా కుటుంబ సభ్యులందరి పొట్ట కొట్టారు.

– రవికుమార్, గోపాల మిత్ర, మడ్డిపల్లి, పుట్లూరు మండలం

బతకలేక పోతున్నాం..



12 సంవత్సరాలుగా గోపాల మిత్రగా పనిచేస్తున్నాను. తొలుత రూ. 12వందలు మాత్రమే ఇచ్చేవారు. తర్వాత 15వందలు చేశారు. గోపాలమిత్రగా పేరు మార్చిన తర్వాత రూ. 3,500 ఇస్తున్నారు. ఐదారేళ్లుగా ఇదే వేతనం. ఇంత తక్కువ మొత్తంతో కుటుంబాన్ని పోషించుకోలేకున్నాం. పిల్లలకు చదువులు కూడా చెప్పలేకున్నాం. ఈ వృత్తినే నమ్ముకుని ఉన్న మేము ఇతర పనులు చేయలేకపోతున్నాం. జీతాలు పెంచుకోకుంటే మా పరిస్థితి మరీ దారుణంగా ఉంటుంది.

– బాబాఫకృద్దీన్, గోపాలమిత్ర. ఓడీ చెరువు

వలస బాట

రాయదుర్గం: నియోజకవర్గంలోని రాయదుర్గం మండలం, గుమ్మఘట్ట మండలాల్లోల ఎనిమిది మంది చొప్పున 16 మంది, డి. హీరేహాళ్ మండలంలో నలుగురు, బొమ్మనహాళ్ మండలంలో 12 మంది, కణేకల్లు మండలంలో ముగ్గురు గోపాల మిత్రలుగా పనిచేసేవారు. రాయదుర్గంలో ఒకరిని, బొమ్మనహాళ మండలంలో ఎనిమిది మందిని తొలగించారు. ప్రభుత్వ నిరంకుశ వైఖరికి నిరసనగా డి.హీరేహాళ్ మండలంలో నాగరాజు స్వచ్ఛందంగా రాజీనామా చేశారు. ఉద్యోగాలు కోల్పోయిన గోపాల మిత్రలు బతుకు తెరువు కోసం పొరుగున ఉన్న కర్ణాటకకు కూలీలుగా వలసపోతున్నారు.

కనీస హక్కులను కాలరాశారు



నిరంతరం పాడిరైతులకు అందుబాటులో ఉంటూ పశువైద్య చేస్తూ వచ్చాం. నెలకు మాకు ఇస్తున్న రూ.3,500 వేతనం సరిపోవడం లేదని, దానిని పెంచాలని కోరాం. దీంతో గత ఏడాది ఆగస్టులో మా ఉద్యోగాలను ఊడగొట్టి ఇంటికి పంపారు. రాజ్యాంగం కల్పించిన హక్కులను సైతం ప్రభుత్వ పెద్దలు కాలరాశారు. మా బతుకులు బజారుకీడ్చారు.

– శంకర్ గౌడ, రాయదుర్గం

పొలం పనులకు వెళ్తున్నా..



పెద్దపప్పూరు మండలం ముచ్చుకోట గ్రామంలో గోపాలమిత్రగా పనిచేస్తున్న నన్ను చేయని తప్పుకు ఉద్యోగం నుంచి తొలగించారు. ప్రస్తుతం పొలం పనులకు వెళ్తున్నాను. పనులు తక్కువగా ఉండడంతో కుటుంబ పోషణ భారంగా మారింది. మమ్మల్ని తిరిగి విధుల్లోకి తీసుకోవడంతో పాటు వేతనం కూడా పెంచాలి.

– మనోహర్, గోపాలమిత్ర, ముచ్చుకోట, పెద్దపప్పూరు మండలం

‘పాము తన పిల్లలను తానే చంపుకుంటుందన్న’ చందంగా మారింది రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు వైఖరి. పదహారు సంవత్సరాల క్రితం తాను జీవం పోసిన వ్యవస్థను నిర్ధాక్షిణ్యంగా ఆయనే చిదిమేశారు. స్వయం ఉపాధి కింద నిరుద్యోగులతో 16 సంవత్సరాల పాటు ‘గొడ్డు’ చాకిరీ చేయించుకున్నారు. వేతనాలు పెంచాలని కోరిన పాపానికి వారిని ఏడాది క్రితం రోడ్డు పాలు చేశారు. ‘బాబు వస్తే జాబు వస్తుంది’ అంటూ 2014 ఎన్నికలకు ముందు ఊరూరా గోడరాతలతో ఊదరగొట్టిన టీడీపీ ప్రజాప్రతినిధులు సైతం ఈ అన్యాయంపై నోరు మెదపలేకపోతున్నారు. తమ కంటి ముందే ఉద్యోగం కోల్పోయి దుర్భర జీవితాలు గడుపుతున్న గోపాలమిత్రల పక్షాన నిలిచి, తమ అధినేతను నిలదీసే సాహసం ఏ ఒక్కరూ చేయలేకపోయారు. సంపాదనాపరుడైన ఇంటి పెద్ద ఉద్యోగం పోవడంతో ఆ కుటుంబాలు చాలా దైన్య పరిస్థితుల్లో బతుకీడుస్తున్నాయి. బాబు అధికార దాహానికి చిరుద్యోగుల బతుకు బుగ్గిపాలైంది. వారి వేదన.. వారి మాటల్లోనే...

- సాక్షి నెట్‌వర్క్, అనంతపురం



బతుకు

నోటికాడ కూడు లాక్కొన్నారు..

ధర్మవరం: నియోజవకర్గంలోని బత్తలపలి మండలంలో ఐదుగురు ఉండగా ఇద్దరిని, ముదిగుబ్బ, ధర్మవరం మండలాల్లో 16 మంది ఉండగా ఐదుగురిని తొలగించారు. చేతిలో విద్య ఉండటంతో కొందరు సొంతంగా పశు వైద్యం చేసుకుంటుండగా, మరికొందరు కూలీలుగా మారారు.

ఎనుములు పెట్టుకున్నా..

వేతనాలు ఇవ్వనందుకు నిరసన తెలిపినందుకు మమ్మల్ని గోపాల మిత్రలుగా తొలగించారు. అప్పటి నుంచి ఇంటి వద్దనే ఉంటూ రెండు ఎనుములు పెట్టుకుని జీవిస్తున్నాను. మమ్ముల్ని రోడ్డున పడేశారు. ఇన్నాళ్లు పనిచేయించుకుని వేతనాలు ఇవ్వలేదు. నిరసన తెలిపితే ఉద్యోగం నుంచి వెల్లగొట్టారు. – నగేష్, గోపాలమిత్ర, మాల్యవంతం

దయనీయ స్థితిలో

మడకశిర :

గుడిబండ మండలం బీటీపల్లి గ్రామానికి చెందిన తిప్పేస్వామి 16 సంవత్సరాలుగా మోరుబాగల్ గోపాలమిత్రగా పనిచేశారు. ఇతనికి ఇద్దరు కుమార్తెలు, కుమారుడు, తల్లిదండ్రులు ఉన్నారు. వీరి జీవనమంతా ఇతను సంపాదించే రూ. 3,500 పైనే ఆధారపడి ఉంది. ఉన్నపళంగా ఇతన్ని విధుల నుంచి ప్రభుత్వం తప్పించడంతో కుటుంబ పోషణ

దుర్భరంగా మారింది. దయనీ
మిట్టాడుతున్న ఈ కుటుంబంలో
ప్రస్తుతం కూలీ పనులకు వెళ్తు
పోవడంతో వేదనకు గురైన తిప్పే
పరిస్థితి క్షీణించింది. చికిత్స కోస
రూ. 1.50 లక్షల మేర ఖర్చు
రూ. 3 లక్షల వరకూ అప్పులు
సాకులు చూపి తమను ఉద్యోగా
చడం సబబు కాదని, వెంటనే



నిరసన తెలుపుతున్న గోపాలమిత్రలు

అర్ధనగ్న ప్రదర్శన

తమను విధుల్లోకి తీసుకోవాలంటూ ఉద్యోగాలు కోల్పోయిన గోపాలమిత్రలు జిల్లా పశుసంవర్ధక శాఖ, డీఎల్‌డీఏ కార్యాలయం ఎదుట మంగళవారం అర్ధనగ్న ప్రదర్శన చేశారు. ఆందోళన మంగళవారం నాలుగో రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. డీఎల్‌డీఏ అధికారులు కుట్రపూరితంగా 66 మందిని విధుల నుంచి తొలగించారని విమర్శించారు. ఉపాధి లేక ఇబ్బందులు పడుతున్న తమకు న్యాయం చేయాలని, ఇటీవల ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన నరసింహులుకు వైద్య ఖర్చుల కింద పరిహారం చెల్లించాలని, కొత్తగా తీసుకున్న 30 మంది నియామకాలు రద్దు చేయాలని డిమాండ్ చేశారు. న్యాయం జరిగే వరకూ ఆందోళన విరమించబోమని స్పష్టం చేశారు.

– అనంతపురం అగ్రికల్చర్:



ఈ ఏడాది జూలైలో కలెక్టరేట్ ఎదుట రిలేదీక్షలు చేస్తున్న గోపాలమిత్రలు (ఫైల్)

అన్యాయం..



నల్లమాడ మండలంలోని కురుమాల పశువైద్య ఉప కేంద్రంలో ఐదేళ్లు గోపాలమిత్రగా పనిచేశా. ఎలాంటి ముందస్తు సమాచారం లేకుండా ప్రభుత్వం నన్ను విధుల నుంచి తొలగించింది. నా తల్లిదండ్రులు కూలి పనులు చేస్తూ నన్ను, మా అన్న ప్రతాప్‌ను చదివించారు. గోపాలమిత్ర ద్వారా వచ్చే అరకొర వేతనంతో కుటుంబ పోషణలో తల్లిదండ్రులకు చేదోడువాదోడుగా ఉండేవాన్ని. బాబొస్తే జాబొస్తుందని చెప్పి ఇప్పుడు ఉన్న ఉద్యోగాలు కూడా ఊడగొడుతున్నారు.

– ప్రతాప్, గోపాలమిత్ర, కురుమాల, నల్లమాడ మండలం

ఇల్లు గడవడమే కష్టం



ప్రస్తుతం కూరగాయలు కూడా కొనుగోలు చేయలేకపోతున్నాం. ప్రభుత్వం ఇచ్చే రూ.3,500 వేతనం చాలడం లేదని, ఇల్లు గడవడం కష్టంగా ఉందని నినదించడమే మా తప్పు అయింది. న్యాయమైన కోర్కెలను ఆమోదించి, వేతనం పెంచి ఆదుకోవాలి.

– రాజప్ప, గోపాలమిత్ర, నాగలాపురం, బొమ్మనహాళ్ మండలం

కక్ష కట్టి తప్పించారు

తాడిపత్రి రూరల్: తాడిపత్రి నియోజకవర్గంలో 17 మంది గోపాలమిత్రలు పనిచేస్తుండేవారు.

ప్రభుత్వానికి వ్యతిరేకంగా ధర్నా చేయడంతో తాడిపత్రి మండలంలోని కావేటిసముద్రం, రావివెంకటంపల్లి, యాడికి మండలంలోని నిట్టూరు, గుడిపాడు, పెద్దపప్పూరు మండలంలోని ముచ్చుకోట, చాగల్లు, పెద్దవడుగూరు మండలంలోని రావులుడికి గ్రామాలకు చెందిన గోపాలమిత్రలను విధుల నుంచి తొలగించారు.

వీరిలో చాలా మంది ప్రస్తుతం వ్యవసాయ కూలీ పనులకు వెళ్తూ జీవనం సాగిస్తున్నారు.

ధర్నా చేసినందుకే తొలగించారు



ధర్నాలో పాల్గొన్ననే కక్షతో 14 నెలల క్రితం విధుల నుంచి తొలగించారు. అప్పటి నుంచి కుటుంబ పోషణ కోసం రూ.30వేలు అప్పు అయింది. అప్పు తీర్చలేకపోతున్నాను. తొలగించిన గోపాలమిత్రలందరినీ తిరిగి విధుల్లోకి తీసుకోవాలి.

– ఆదినారాయణ, చుక్కలూరు

విధుల్లోకి తీసుకోవాలి



ఏ తప్పు చేయకున్నా మమ్మల్ని ప్రభుత్వం 9 నెలల క్రితం ఉద్యోగం నుంచి తొలగించింది. అరకొరగా ఇచ్చే రూ.3,500తోనే జీవనం సాగించేవాడిని. నా సంపాదనపై ఆధారపడి మా అమ్మ, భార్య, ముగ్గురు పిల్లలు ఉన్నారు. ఉద్యోగం లేకపోవడంతో ఆర్థిక ఇబ్బందులు ఎక్కువయ్యాయి. బతకడం చాలా కష్టంగా మారింది. మమ్మల్ని మళ్లీ విధుల్లోకి తీసుకోవాలి.

– వడ్డే రామాంజనేయులు, శివరాంపేట, కూడేరు మండలం

యస్థితిలో కొట్టు
ని సభ్యులందరూ
న్నారు. ఉద్యోగం
ప్పస్వామి అరోగ్య
ం ఇప్పటి వరకూ
ట్టారు. ప్రస్తుతం
ఉన్నాయి. కుంటి
లనుంచి తొలగిం
ధుల్లోకి తీసుకోవ



అనారోగ్యంతో బాధపడుతున్న తిప్పేస్వామి

డంతో పాటు వేతనం కూడా పెంచాలని ఈ సందర్భంగా ఆయన కోరుతున్నారు. ఈ పరిస్థితి ఒక్క తిప్పేస్వామిదే కాదు. మడకశిర నియోజకవర్గంలోని పలువురు గోపాలమిత్రలు దయనీయ స్థితిలో బతుకీడుస్తున్నారు. రొళ్ల మండలంలో ఆరుగురు పనిచేస్తుండగా ఒకరిని, మడకశిర మండలంలో పది మంది ఉండగా ఒకరిని, గుడిబండ మండలంలో ఏడుగురిలో ఇద్దరిని విధుల నుంచి తొలగించారు.

అనాలోచిత నిర్ణయం..

రాప్తాడు(కనగానపల్లి): ప్రభుత్వ అనాలోచిత నిర్ణయంతో రాప్తాడు నియోజకవర్గంలో పాడి రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. నియోజకవర్గంలోని ఆరు మండలాల్లో 35 మంది గోపాలమిత్రలు పనిచేస్తుండగా రాప్తాడు, అనంతపురం రూరల్ మండలాల్లోని ఐదుగురిని విధుల నుంచి తొలగించారు. దీంతో ఆయా గోపాలమిత్రల కుటుంబాలు జీవనోపాధిని కోల్పోయాయి. 15 సంవత్సరాలుగా ఈ వృత్తిలో కొనసాగిన తమను ఉన్నపళంగా రోడ్డుపైకి నెట్టేశారంటూ ఈ సందర్భంగా బాధిత గోపాల మిత్రలు వాపోతున్నారు.

వేతనాలు పెంచాలని కోరితే..

రాప్తాడు మండలం పుల్లలరేవు గ్రామానికి చెందిన ఓబులేసు... 16 సంవత్సరాలుగా గోపాలమిత్రగా పనిచేస్తూ వచ్చారు. మూడేళ్లుగా బకాయిలో ఉన్న తమ వేతనాలను చెల్లించాలంటూ జిల్లా కేంద్రం కలెక్టరేట్ ఎదుట చేపట్టిన ధర్నాలో ఆయన పాల్గొనడంతో అధికారులు కక్షకట్టి అతన్ని విధుల నుంచి తొలగించారు. ప్రస్తుతం జీవనోపాధి లేక ఆ కుటుంబం విలవిల్లాడుతోంది. 'పాడి పోషణలో రైతులకు ఎంతో మేలు చేశాం, కాని ప్రభుత్వం మా సేవలను గుర్తించకుండా ఉన్నఫలంగా తొలగించటం చాలా అన్యాయం' అంటూ ఈ సందర్భంగా ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.

పశు వైద్యం కరువు

కళ్యాణదుర్గం: కళ్యాణదుర్గం నియోజకవర్గంలో నియోజకవర్గంలో 34మంది గోపాలమిత్రలు పనిచేస్తుండగా ఆరుగురిని విధుల నుంచి తొలగించారు. ఉద్యోగాలు కోల్పోయిన పలువురు గోపాలమిత్రలు ఉపాధి కూలీలుగా మారారు. కళ్యాణదుర్గం మండలం చాపిరి గ్రామానికి చెందిన గోపాలమిత్ర శ్రీరాములు ఉద్యోగం పోవడంతో పొలం కౌలుకు తీసుకుని వ్యవసాయం మొదలు పెట్టారు. నియోజకవర్గంలోని పాడి రైతులు తమ పశువులను చికిత్స కోసం రాయదుర్గం, కర్ణాటక ప్రాంతాలకు తీసుకెళుతున్నారు.

ఉపాధి కూలీగా..



బ్రహ్మసముద్రం మండలం పోలేపల్లి గ్రామానికి చెందిన నన్ను ఏడాది క్రితం గోపాలమిత్ర ఉద్యోగం నుంచి తొలగించారు. కుటుంబ పోషణ కోసం ఉపాధి హామీ పనులకు పోతున్నాను. బతుకు దుర్భరంగా మారింది. మమ్మల్ని తిరిగి ఉద్యోగాల్లో తీసుకోవడంతో పాటు వేతనం కూడా పెంచాలి.

– లింగన్న గౌడ్, గోపాలమిత్ర, పోలేపల్లి, బ్రహ్మసముద్రం మండలం



బండమీదపల్లిలో తెరుచుకోని గోపాల్‌మిత్ర కేంద్రం

ప్రత్యామ్నాయ పంటలే మేలు

కళ్యాణదుర్గం కేవీకే కోఆర్డినేటర్ జాన్‌సుధీర్



అనంతపురం అగ్రికల్చర్:

తేమ ఉన్న ప్రాంతాల్లో ప్రత్యామ్నాయ పంటలు సాగు చేసుకోవాలని కళ్యాణదుర్గం కృషి విజ్ఞాన కేంద్రం (కేవీకే) కోఆర్డినేటర్ డాక్టర్ ఎం.జాన్‌సుధీర్ రైతులకు సూచించారు. చాలా మండలాల్లో భూములు ఖాళీగా ఉన్నందున ప్రత్యామ్నాయ పంటల సాగు అంతో ఇంతో దిగుబడులు రావడంతో పాటు పశుగ్రాసం లభిస్తుందన్నారు. ప్రభుత్వం ఉచితంగా విత్తనాలు ఇస్తున్నందున రైతులు సద్వినియోగం చేసుకుని పంటలు వేసుకోవాలన్నారు.

అలసందలు

- ఎకరాకు 8 నుంచి 10 కిలోల అలసందలు అవసరం. వరుసల మధ్య 30 నుంచి 45 సెం.మీ దూరంలో విత్తుకోవాలి. భూసార పరీక్షల ఆధారంగా ఎరువులు వేయాలి.

కొర్రలు



- ఎకరాకు 2 కిలోల కొర్రలు అవసరం. సాళ్ల మధ్య 20 నుంచి 22 సెంటీమీటర్లు (సెం.మీ), మొక్కల మధ్య 7.5 సెం.మీ దూరం ఉంచి విత్తుకోవాలి. ఎకరాకు 35 కిలోల యూరియా, 50 కిలోల సూపర్‌ఫాస్ఫేట్ వేయాలి. యూరియాను రెండు భాగాలుగా చేసుకుని విత్తేసమయంలో సగం, విత్తిన 25 రోజుల తర్వాత మిగతా సగం వేసుకోవాలి.

అనుములు

- అనుములు వేయాలనుకుంటే ఎకరాకు 6 నుంచి 8 కిలోల విత్తనం అవసరం, సాళ్ల మధ్య ఒక సెం.మీ, మొక్కల మధ్య 1.5 సెం.మీ దూరంలో వేయాలి. 5 శాతం వేపగింజల కషాయం పూత, కాయ దశలో పిచికారీ చేసుకుంటే చీడపీడలు, తెగుళ్లను నివారించుకోవచ్చు.

పెసలు



- ఎకరాకు 6 నుంచి 7 కిలోల పెసలు అవసరం. వరుసల మధ్య 30 సెం.మీ దూరం ఉండేలా విత్తుకోవాలి. భూసారాన్ని బట్టి ఎకరాకు 20 కిలోల యూరియా, 100 కిలోల సింగిల్ సూపర్‌ఫాస్ఫేట్ వేయాలి. విత్తిన 20 నుంచి 30 రోజల సమయంలో కలుపు లేకుండా తీసివేయాలి. తొలిదశలో రసంపీల్చు పురుగులు, పూత, కాయ దశలో మారుకామచ్చల పురుగు నివారణ చర్యలు చేపట్టాలి. పెసరలో కందిని 7 :1 లేదా 15 :1 నిష్పత్తిలో అంతర పంటగా వేసుకున్నా అదనపు ఆదాయం వస్తుంది.

ఉలవ



- వాతావరణ పరిస్థితులు, వర్షం అనుకూలించని సమయంలో చివరగా ఆగస్టు, సెప్టెంబర్ నెలల్లో ఉలవ పంట వేసుకోవాలి. ఎకరాకు 8 నుంచి 10 కిలోల విత్తనం అవసరం. గొర్రు ద్వారా 30 (ఇంటు) 10 సెం.మీ దూరంలో విత్తుకోవాలి. ఎకరాకు 8 కిలోల యూరియా, 50 కిలోల సింగిల్ సూపర్‌ఫాస్ఫేట్, 15 కిలోల పొటాష్ ఎరువు విత్తే ముందు వేసుకోవాలి.



డాక్టర్ ఎం.జాన్‌సుధీర్

స్వల్పకాలిక కంది రకాలు



- ఆగస్టులో స్వల్పకాలిక కంది రకాలు వేసుకోవచ్చు. వరుసల మధ్య 90 సెం.మీ, మొక్కల మధ్య 20 సెం.మీ దూరం పాటించాలి. ఎకరాకు 3 నుంచి 4 కిలోల విత్తనం అవసరం. ఎకరాకు 20 కిలోల యూరియా, 100 కిలోల సింగిల్ సూపర్‌ఫాస్ఫేట్ వేయాలి. సెప్టెంబర్‌లో వెర్రితెగులు ఆశించిన మొక్కలను గమనించి తీసేయాలి. పూత, కాయ దశలో మారుకామచ్చ తెగులు ఆశించే అవకాశం ఉన్నందున నివారణకు 1 మి.లీ నొవాల్యురాన్ లేదా 2 మి.లీ క్లోరోఫైరిపాస్‌కు 1 మి.లీ డైక్లోరోవాస్‌తో లీటర్ నీటికి కలిపి పిచికారీ చేసుకోవాలి. శనగపచ్చ పురుగు నివారణకు సరైన సమయంలో సస్యరక్షణ చర్యలు చేపడితే మంచి దిగుబడులు వస్తాయి.

రేపు డీసీసీబీ ఉద్యోగుల మహాధర్నా



డీసీసీబీ ఎదుట నిరసన వ్యక్తం చేస్తున్న ఉద్యోగులు

అనంతపురం అగ్రికల్చర్:

సహకార సంఘాల రిజిస్ట్రార్, డీసీఓ, విచారణాధికారి అవలంభిస్తున్న వైఖరికి వ్యతిరేకంగా ఈ నెల 24న స్థానిక జిల్లా సహకార అధికారి (డీసీఓ) కార్యాలయం ఎదుట తలపెట్టిన మహాధర్నాకు పెద్ద ఎత్తున తరలిరావాలని సహకార ఉద్యోగుల యూనియన్ రాష్ట్ర నాయకుడు సుఖదేవబాబు పిలుపునిచ్చారు. స్థానిక జిల్లా కేంద్ర సహకార బ్యాంకు (డీసీసీబీ) ఎదుట మంగళవారం కూడా ఉద్యోగులు నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సుఖదేవబాబు మాట్లాడుతూ... సెక్షన్ 51 ప్రకారం విచారణ పేరుతో డీసీసీబీని ఇబ్బంది పెట్టేలా, ఉద్యోగులను భయాందోళనలకు గురిచేసేలా రిజిస్ట్రార్, విచారణాధికారి వ్యవహరిస్తున్నారన్నారు. విచారణను తక్షణం రద్దు చేయాలని డిమాండ్ చేశారు. దీనిపై 24న డీసీఓ ఆఫీస్ ఎదుట చేపట్టిన మహాధర్నాకు సహకారబ్యాంకు, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల (పీఏసీఎస్) ఉద్యోగులు, రైతులు, ఖాతాదారులు పెద్ద సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు.

వర్షసూచన

అనంతపురం అగ్రికల్చర్: నాలుగు రోజుల్లో జిల్లాలో వర్షాలు కురిసే అవకాశం ఉన్నట్లు రేకులకుంట వ్యవసాయ పరిశోధనా స్థానం ప్రధాన శాస్త్రవేత్తలు డాక్టర్ బి.రవీంద్రనాథరెడ్డి, డాక్టర్ బి.సహదేవరెడ్డి, సేద్యపు విభాగపు శాస్త్రవేత్త వై.పవన్‌కుమార్‌రెడ్డి తెలిపారు. హైదరాబాద్ కేంద్రం నుంచి అందిన సమాచారం మేరకు ఈనెల 23 నుంచి 27వ వరకు 14 నుంచి 23 మిల్లీమీటర్లు వర్షపాతం నమోదు కావచ్చని తెలిపారు.

రేపు పంచాయతీరాజ్ సమ్మేళన్

అనంతపురం సిటీ: క్విట్ ఇండియా ఉద్యమం 75 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ఈ ఈనెల 24న జిల్లా పరిషత్‌లోని వనరుల కేంద్రంలో 'పంచాయతీరాజ్ సమ్మేళన్' కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు సీఈఓ సూర్యనారాయణ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 11 గంటలకు ప్రారంభమయ్యే కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ పాల్గొనాలని ఆయన పిలుపునిచ్చారు.

పట్టు గూళ్ల ధరలు

హిందూపురం పట్టు గూళ్ల మార్కెట్‌లో ధరలు కిలోల్లో

బైవోల్టిన్	కనిష్ట ధర రూ: 302	గరిష్ట ధర రూ: 478
సీబీ	కనిష్ట ధర రూ: 275	గరిష్ట ధర రూ: 395

అదే తీరు..విత్తన బేజారు

- ప్రత్యామ్నాయ విత్తనం తెప్పించడంలో అధికారుల విఫలం
- రెండోరోజూ బారులు తీరిన రైతులు



డీసీఎంఎస్ వద్ద విత్తనాల కోసం బారులు తీరిన రైతులు

అనంతపురం అగ్రికల్చర్: ప్రత్యామ్నాయ పంటలు వేసుకోవాలంటూ అటు అధికారులు, ఇటు ప్రభుత్వం ప్రచారం హోరెత్తిస్తున్నా...అందుకు అవసరమైన విత్తనాలను మాత్రం అందుబాటులో ఉంచడం లేదు. సోమవారం నుంచే ప్రత్యామ్నాయ విత్తన పంపిణీ జిల్లా వ్యాప్తంగా ప్రారంభమైనప్పటికీ చాలా మండలాల్లో విత్తన కొరత వేధిస్తోంది. దీంతో రెండోరోజూ రైతులు విత్తన పంపిణీ కేంద్రాల ఎదుట బారులు తీరారు. తొలిరోజు చాలా మండలాలకు విత్తనాలు సరఫరా కాకపోవడంతో రైతులు నిరాశతో వెనుదిరిగారు. రెండో రోజు కూడా 10 నుంచి 12 మండలాలకు విత్తనం చేరలేదని తెలుస్తోంది. మిగతా మండలాల్లో అలసంద, ఉలవ, పెసలు, జొన్నలు, కొర్రలు పంపిణీ చేశారు. అయితే ఒక్క మండలంలో కూడా అన్ని రకాల విత్తనాలు అందుబాటులో లేవని చెబుతున్నారు. రెండు మూడు రకాల విత్తనాలు ఉన్నట్లు తెలుస్తోంది. చాలా మండలాల్లో రైతులు విత్తనాల కోసం ఎగబడుతున్నారు.

వ్యవసాయ కార్యాలయాల వద్ద పడిగాపులు

బయోమెట్రిక్ పద్ధతిలో విత్తన పంపిణీ కొనసాగుతుండగా...రైతులంతా ఉదయం 7 గంటలకే విత్తన పంపిణీ కౌంటర్ల వద్దకు చేరుకుని క్యూలో నిలబడుతున్నారు. అనంతపురం రూరల్ మండలానికి సంబంధించి స్థానిక డీసీఎంఎస్ వద్ద విత్తన కౌంటర్ ఏర్పాటు చేయగా... మంగళవారం వందలాది మంది రైతులు, మహిళలు విత్తనాల కోసం బారులుతీరి కనిపించారు. జిల్లాకు కేటాయించిన 1.12 లక్షల క్వింటాళ్లలో ప్రస్తుతం 12 వేల క్వింటాళ్ల విత్తనాలు నిల్వ ఉన్నట్లు చెబుతున్నారు. తొలిరోజు సర్వర్ సమస్య ఉత్పన్నకాకపోయినా... రెండో రోజు గంటపాటు మొరాయించడంతో అటు వ్యవసాయాధికారులు...ఇటు రైతులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. మరోవైపు అవసరం లేకున్నా ప్రత్యామ్నాయ విత్తనాలు తీసుకెళితే ఇన్‌పుట్‌సబ్సిడీ లాంటి ప్రయోజనాలు వర్తించవని ప్రచారం జరుగుతుండటంతో రైతుల్లో అయోమయం నెలకొంది.

పంట వేయకపోతే రాయితీ సొమ్ము రికవరీ



వీడియో కాన్ఫరెన్స్‌లో మాట్లాడుతున్న కలెక్టర్ వీరపాండియన్

అనంతపురం అర్బన్: ప్రత్యామ్నాయ పంటల సాగుకు విత్తనాలు తీసుకెళుతున్న రైతులు తప్పనిసరిగా పంట వేసుకోవాలని లేకపోతే తీసుకెళ్లిన విత్తనానికి ఖరీదు కట్టి రికవరీ చేయాలని కలెక్టర్ జి.వీరపాండియన్ అధికారులను ఆదేశించారు. అంతేకాకుండా భవిష్యత్తులో ఎలాంటి రాయితీ విత్తనాలను పొందడానికి వీలు లేకుండా అనర్హులగా ప్రకటించాలన్నారు. మంగళవారం ఆయన కలెక్టరేట్ నుంచి ప్రత్యామ్నాయ విత్తనాల పంపిణీ, వ్యక్తిగత మరుగుదొడ్లు, నీటి కుంటలు, మొక్కలు, పండతోటల పెంపకం, గృహనిర్మాణంపై మండల స్థాయి అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, ఖరీఫ్‌లో ఇప్పటిదాకా పంట వేయని, ఈ–పంట నమోదు కాని రైతులకే ప్రత్యామ్నాయ విత్తనాలను పంపిణీ చేయాలని అధికారులను ఆయన ఆదేశించారు. సమావేశంలో జాయింట్ కలెక్టర్ టి.కె.రమామణి, జేసీ–2 సయ్యద్ ఖాజా మొహిద్దీన్, జెడ్పీ ఇన్‌చార్జి సీఈఓ సూర్యానారాయణ, జేడీఏ శ్రీరామ్మూర్తి, ఆర్‌డబ్ల్యూఎస్ ఎస్‌ఈ హరేరాంనాయక్ పాల్గొన్నారు.

ఐదురుగు ఉద్యోగుల సస్పెన్షన్

విధి నిర్వహణలో నిర్లక్ష్యం వహించిన ఐదుగురు ఉద్యోగులను సస్పెండ్ చేస్తున్నట్లు కలెక్టర్ పేర్కొన్నారు. మరుగుదొడ్ల నిర్మాణం ప్రక్రియలో పనితీరు సరిగ్గా లేదంటూ అగళి, పెనుకొండకు చెందిన ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈలను, పది రోజులుగా విధులకు గైర్హాజరైన హిందూపురం ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈని, వీడియో కాన్ఫరెన్స్‌కు గైర్హాజరైన మడకశిర తహసీల్దారు, ఈఓఆర్‌డీని సస్పెండ్ చేస్తున్నానని ప్రకటించారు.

డ్రిప్ ఫిట్టర్లకు సర్టిఫికెట్ల పంపిణీ


సర్టిఫికెట్లు అందజేస్తున్న ఏపీఎంఐపీ పీడీ వెంకటేశ్వర్లు, ఏపీడీలు విజయశంకరరెడ్డి, చంద్రశేఖర్

అనంతపురం అగ్రికల్చర్: ఆంధ్రప్రదేశ్ మైక్రో ఇరిగేషన్ ప్రాజెక్టు (ఏపీఎంఐపీ), నెటాఫిమ్ కంపెనీ ఆధ్వర్యంలో 20 రోజుల పాటు నిర్వహించిన శిక్షణను పూర్తి చేసుకున్న అభ్యర్థులకు మంగళవారం నగరంలోని ప్రాంతీయ ఉద్యాన శిక్షణ కేంద్రంలో సర్టిఫికెట్లు పంపిణీ చేశారు. ఏపీఎంఐపీ పీడీ ఎం.వెంకటేశ్వర్లు మాట్లాడుతూ డ్రిప్, స్ప్రింక్లర్లు కొన్నేళ్ల పాటు మన్నిక రావాలంటే అమర్చడమే ముఖ్యమన్నారు. శిక్షణ తీసుకున్న వారి ద్వారా అమర్చుకోవడం, ఇతరత్రా మెలకువలపై అవగాహన చేసుకోవాలని సూచించారు. డ్రిప్ కంపెనీలు ఫిట్టర్లకు ఉపాధి అవకాశాలు కల్పించాలన్నారు. కార్యక్రమంలో ఏపీడీలు ఆర్.విజయశంకరరెడ్డి, జి.చంద్రశేఖర్, నెటాఫిమ్ ఏరియా మేనేజర్ కనకరాజు, అగ్రానమిస్టు రమణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సాక్షి క్లాసిఫైడ్స్

Real Estate

PLOT FOR SALE

■ అనంతపురం నుండి కదిరి రోడ్డుకు ఇటుకలపల్లి, అనంతలక్ష్మి కాలేజ్ ప్రక్కన డెవలప్‌మెంట్స్‌తో కూడిన ప్రస్తుతం ఇల్లు కట్టుకొనుటకు అనువైన ప్లాట్లు కలవు. ప్లాటు చూడటానికి కారు సౌకర్యం కలదు. సంప్ర।। 7013353063, 7666955575. [A-3313]

■ DTCP అప్రూవ్డ్ ప్లాట్స్, KIA మోటార్స్ దగ్గర BEL కి ఎదురుగా, సులభ చెల్లుబాటు సదుపాయముతో సంప్రదించండి: 7676100009, www.royalprovince.com [WB-20143]

Education

ఫ్రీ కంప్యూటర్ ట్రైనింగ్

■ M.R. కంప్యూటర్స్, అనంతపురం నందు ఉచితంగా కంప్యూటర్ కోర్సులకు శిక్షణ ఇవ్వబడును. అడ్మిషన్లకై సంప్రదించండి : 9550064270, 9908407400. [A-3314]

ACE SPOKEN ENGLISH

■ మీ ఇంట్లో ఉంటూ ప్రతి రోజూ 1 గం।। ఫోన్ ద్వారా ఇంగ్లీష్ నేర్చుకోవాలనుకుంటున్నారా? (5 am to 11 pm), మీ ఇంట్లోనే హోమ్‌ట్యూషన్ లేదా ఇన్‌స్టిట్యూట్‌లో ట్రైనింగ్ కొరకు 9440741997 (Since:2006) [A-597603]

మహాలక్ష్మి ITI

■ ఎలక్ట్రీషియన్, ప్లంబర్, డీజల్ మెకానిక్ కోర్సులకు, అడ్మిషన్లు జరుగుచున్నవి. మహాలక్ష్మి ITI, వేణుగోపాల్ నగర్, నారాయణ కాలేజ్ దగ్గర, ATP. 9989376326, 9177735074. [A-3265]

అనోఖా స్పోకెన్ ఇంగ్లీష్ A/C

■ ఇంగ్లీష్ రాకపోతే ఫీజు వాపస్. మా వద్ద ఇంగ్లీషు నేర్చుకుంటే బ్యాంక్ & అన్ని పోటీ పరీక్షల్లో మీరే నెంబర్: 1, సంప్ర : టవర్‌క్లాక్ దగ్గర, శ్రీరామ్ చిట్స్ ఎదురుగా, ATP. 9618220290, 8328557662. [A-597606]

Services

GOLD FINANCE

■ Gold Netic- బంగారం బ్యాంకులో, ప్రైవేటు సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి కొనబడును. మరియు మీపాత బంగారం కొనబడును. సంప్ర।। ✆ 9642796420, 9642796421 [O-595421]

■ బ్యాంకులు / సంస్థల నుండి తాకట్టు పెట్టిన మీ బంగారాన్ని మా డబ్బుతో విడిపించి మార్కెట్ ధరకు కొనబడును. సంప్రదించండి : ✆ 79933 17340 [B-6190]

Wanted

WANTED

■ అనంతపురం నందు పనిచేయుటకు సెక్యూరిటి గార్డ్స్ కావలెను. 5.6'' ఎత్తు. 10th పాస్/ఫెయిల్, ATP టౌన్ వాసులకు మాత్రమే. జీతం + ESI, P.F. అదనం. సంప్ర: సెల్ : 8341006131, 9440087632. [A-597610]

■ ప్రముఖ మ్యారేజ్ బ్యూరోలో పనిచేయుటకు తెలుగులో మంచిగా మాట్లాడగల లేడీ టెలికాలర్స్ కావలెను. జీ: 10-30వేలు+ ఇన్సెంటివ్స్. ఫోన్: 9121616953. [H-693569]

■ Hyd 5స్టార్ హోటల్స్‌లో 20మంది క్యాటరింగ్ బాయ్స్ కావలెను. జీ: 10వేలు, రూం+మీల్స్ బస్‌పాస్ ఫ్రీ.Age:18-25,సంప్ర:6-279, సాయి క్రిష్ణా గ్రూప్. J.Hills, Hyd. 7780115222. [H-595546]

■ ATP, పెట్రోల్ బంక్‌లో పని చేయుటకు పంపు బాయ్స్ & గర్ల్స్, 2 వీలర్ ఆయిల్ ఛేంజ్ చేయుటకు కావలెను. జీతం : 6 వేలు. Q: 10th పాస్. లోకల్ వారు మాత్రమే. సంప్ర: 7396778592, 9966712249. [A-597611]

■ ఉద్యోగాలు: Maximize సంస్థలో పర్మినెంట్‌గా జాబ్ చేయుటకు 28 సం।।లోపు యువకులు కావలెను. Q: 10th, / Inter, P/F. ట్రైనింగ్‌లో 5-8 వేలు తర్వాత 18 వేలు సంపాదించే అవకాశం. నోఫీజు, ఫ్రీ రూం. 8618518860. [A-8424]

■ శ్రీ సాయిరాం ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో నిరుద్యోగ యువతీ, యువకులకు అర్హతకు తగిన ఉద్యోగం అనంతపురం (లోకల్) నందు చూపించబడును. Qual: 10th to P.G. సంప్రదించండి 2nd Floor, B.S.N. కాంప్లెక్స్, రాజు రోడ్, ATP. 8977578478. [A-3306]

■ గుంతకల్లులో నూతనంగా ప్రారంభించిన మా MNC కంపెనీ నందు P/T:7000/-, F/T 10,000+ అవకాశం. Qul: B.Tech, M.Tech, MBA, MCA, Degree, Nursing, Plum bers. స్పాట్ జాయినింగ్. 96765 99141, 86860 11628 [G-597458]

■ SHARA కంపెనీ రాయలసీమలో కొత్తగా ప్రారంభించే బ్రాంచ్‌లో 10-డిగ్రీ P/F, వ:18-26 సం।। యువతీ యువకులకు జాబ్స్ కలవు. Income: 7000-15000/- నోఫీజు, ఫ్రీరూం, ✆ 8179527377. [T-863178]

■ తిరుపతిలోని Fitness Instituteలోయోగాట్రైనర్‌గాపనిచేయుటకుఅర్హత,అనుభవంకల్గినలేడియోగా ట్రైనర్ కావలెను.వ:18-40సం. భోజనం, వసతి కల్పించబడును.స్త్రీలకుమాత్రమే.9515686264. [T-2678]

■ హైదరాబాద్ సమీపంలో గల కంపెనీలో మరియు ఫ్యాక్టరీలో వర్క్ చేయుటకు హెల్పర్స్, ప్యాకర్స్, సెక్యూరిటీ గార్డ్స్ కావలెను. (చదువు, అనుభవం అవసరం లేదు) రూం + భోజనం ఫ్రీ, జీతం: 10-12 వేలు, కడప - 97039 28465. [L-598097]

■ నంద్యాల, బనగానపల్లె, ఎర్రగుంట్ల, తాడిపత్రి, నెల్లూరు, తిరుపతి సమీపంలో గల ఫ్యాక్టరీలో వర్క్ చేయుటకు సెక్యూరిటీ గార్డ్స్, సూపర్‌వైజర్స్ కావలెను. అర్హత: 10th, Age: 20-45, 8 గం।।లు డ్యూటీ, జీతం: 8-10 వేలు, రూం + భోజనం ఫ్రీ, సెల్: 97050 94215. [L-598181]

గమనిక

సాక్షి తెలుగు దినపత్రికలో రోజూ ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలు చదివి, వాటిని నిశితంగా పరిశీలించిన పిదప ప్రతిస్పందించాల్సిందిగా మా పాఠకులను కోరడమైనది. ప్రకటనదారు తెలిపే లేదా క్లెయిమ్ చేసే వాటితో ఈ వార్తా పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

న్యాయం జరిగే వరకూ పోరాటం

గ్రామీణ తపాలా ఉద్యోగుల దీక్షకు కేతిరెడ్డి మద్దతు


నిరవధిక దీక్షల్లో మాట్లాడుతున్న కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి

ధర్మవరం:

గ్రామీణ తపాలా ఉద్యోగులకు న్యాయం జరిగేవరకు వైఎస్సార్‌సీపీ తరపున పోరాటం చేస్తామని మాజీ ఎమ్మెల్యే, వైఎస్సార్‌సీపీ నియోజకవర్గ సమన్వయకర్త కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి తెలిపారు. డిమాండ్ల సాధన కోసం గ్రామీణ తపాలా ఉద్యోగులు ధర్మవరంలోని హెడ్ పోస్టాఫీస్ వద్ద చేస్తున్న దీక్షా శిబిరాన్ని సందర్శించి మద్దతు ప్రకటించారు. ఈ సందర్భంగా కేతిరెడ్డి మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో బ్యాంకులతో సమానంగా సేవలు అందిస్తున్నారని, ఇలాంటి వారిని కేంద్రం నిర్లక్ష్యం చేయడం దారుణమన్నారు. 7వ పే కమిషన్ సిఫారసులను వెంటనే అమలు చేసి న్యాయం చేయాలన్నారు. 8 గంటల పనికి సరిపడా వేతనం చెల్లించాలన్నారు. కార్యక్రమంలో గ్రామీణ తపాలా ఉద్యోగుల సంఘం డివిజన్ కార్యదర్శి శ్రీరాములు నాయక్, నాయకులు ఫయాజ్ బాషా, సుబ్బాచారి, అమరనాథరెడ్డి, రామ్మోహన్‌రెడ్డి, నారాయణస్వామి, వేణుగోపాల్, లక్ష్మీనారాయణ, బాల ఓబుళపతి, వైఎస్సార్‌సీపీ పట్టణ అధ్యక్షుడు గడ్డం కుళ్లాయప్ప, నాయకులు గుర్రం శ్రీనివాసరెడ్డి, ఈశ్వరరెడ్డి, తుమ్మల మధుసూధనరెడ్డి, అంజి, చందు, గడ్డం కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఏడో రోజూ తపాలా ఉద్యోగుల సమ్మె


నిరసన వ్యక్తం చేస్తున్న ఉద్యోగులు

అనంతపురం రూరల్: గ్రామీణ తపాలా ఉద్యోగులను డిపార్ట్‌మెంట్ ఉద్యోగులుగా గుర్తించాలని డిమాండ్ చేస్తూ అనంతపురంలో తలపెట్టిన సమ్మె ఏడో రోజు మంగళవారం కూడా కొనసాగింది. అయినా కేంద్ర ప్రభుత్వం నుంచి ఎటువంటి స్పందనా లేకపోవడంపై ఉద్యోగులు ఆగ్రహం వ్యక్తం చేశారు. మెరుగైన వేతనం అందించడంతోపాటు రిటైర్మెంట్ బెనిఫిట్‌ను అందజేసేవరకు సమ్మెను కొనసాగిస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో తపాలా ఉద్యోగులు క్రిష్ణయ్యయాదవ్, ఓబిరెడ్డి, రాజశేఖర్, వెంకటస్వామి తదితరులు పాల్గొన్నారు.

నేడు డిపార్ట్‌మెంట్ ఉద్యోగుల సమ్మె..

గ్రామీణ తపాలా ఉద్యోగులకు బాసటగా బుధవారం నుంచి డిపార్ట్‌మెంట్ (పీ3, పీ4) ఉద్యోగులు సమ్మె చేపడుతున్నట్లు ఆ సంఘం నాయకులు నాగేశ్వర్, వెంకటేశ్వర్లు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. తపాలా ఉద్యోగుల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించే వరకు సమ్మెను కొనసాగిస్తామన్నారు.

వడ్డెర్లను మోసం చేసిన బాబు


మాట్లాడుతున్న వడ్డెర యువజన సంఘం జిల్లా అధ్యక్షుడు ఆనంద్

అనంతపురం రూరల్: వడ్డెర్లను ఎస్టీ జాబితాలో చేరుస్తానని ఎన్నికల ముందు హామీ ఇచ్చిన చంద్రబాబు గద్దెనెక్కాక నిలువునా మోసం చేశారని వడ్డెర యువజన సంఘం జిల్లా అధ్యక్షుడు వడ్డే ఆనంద్ ఆగ్రహం వ్యక్తం చేశారు. మంగళవారం నగరంలోని ఎన్‌జీఓ హోంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్ర వ్యాప్తంగా 50 లక్షలకు పైగా జనాభా ఉన్న వడ్డెర్లను ఓటు బ్యాంక్‌గా మాత్రమే చూడడం అన్యాయమన్నారు. ఒక్క ఎమ్మెల్యే స్థానాన్ని కూడా వడ్డెర కులస్తులకు కేటాయించిన పాపాన పోలేదని మండిపడ్డారు. చట్ట సభల్లో తమ వాణిని వినిపించే నాయకుడే లేకుండా చేశారని ధ్వజమెత్తారు. ఎమ్మెల్సీ స్థానాన్ని కేటాయించి న్యాయం చేస్తామని మరోసారి మోసం చేశారని విరుచుకుపడ్డారు. వడ్డెర ఫెడరేషన్‌ను ఏర్పాటు చేసినా వడ్డెర జాతికి ఎటువంటి ప్రయోజనమూ లేకపోయిందన్నారు. ఈ మూడేళ్ల కాలంలో రూ.25కోట్లు కేటాయించినప్పటికీ బ్యాంక్ లింకేజీ పెట్టడడంతో ఆ నిధులు కాస్తా నిరుపయోగంగా మారిపోతున్నాయన్నారు. రాష్ట్ర బడ్జెట్‌లో జనాభా ప్రాతిపదికన నిధులను కేటాయించి బ్యాంక్ లింకేజీ లేకుండా రుణాలను అందజేయాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో మంత్రులను ఎక్కడికక్కడ అడ్డుకుంటామని హెచ్చరించారు. కార్యక్రమంలో వడ్డెర సంఘం నాయకులు సురేష్, అశోక్ బాబు, రామక్రిష్ణ, గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

దళిత క్రైస్తవులు ఐకమత్యంగా మెలగాలి



మాట్లాడుతున్న ఐసీసీ అధ్యక్షుడు ఆనంద్

అనంతపురం కల్చరల్: దళిత క్రైస్తవులు ఐకమత్యంగా మెలగాలని ఇండియన్ క్రిస్టియన్ కౌన్సిల్ రాష్ట్ర అధ్యక్షుడు ఆనంద్ సూచించారు. మంగళవారం నగరంలోని గుత్తిరోడ్డులో గల కల్వరీ చర్చిలో 'దళిత క్రైస్తవులు-రాజ్యాంగం కల్పించిన రిజర్వేషన్లు' పేరిట నిర్వహించిన చర్చా వేదికలో ఆయన మాట్లాడారు. ఇటీవల ఎస్సీ, ఎస్టీల గురించి మంత్రి మాట్లాడిన తీరు సభ్య సమాజం అసహ్యపడేలా ఉందని విమర్శించారు. అంబేడ్కర్ బడుగు బలహీన వర్గాల వారికి అందించిన రిజర్వేషన్ల గురించి అవాకులు చెవాకులు పేలడం తగదని హితవు పలికారు. పాస్టర్లకు ఇళ్ల స్థలాలు కేటాయించాలని, షరతులు లేకుండా బ్యాంకు రుణాలిప్పించాలని కోరారు. ప్రకాశం జిల్లాకు చెందిన పాస్టర్ మధుసూదనరావు మాట్లాడుతూ రాజ్యాంగబద్ధంగా రావాల్సిన ప్రాథమిక హక్కుల కోసం చేయి చాచి అడుక్కోవాల్సిన స్థితి రావడం విచారకరమన్నారు. క్రైస్తవులకు మంత్రి వర్గంలో అవకాశం కల్పించాలని డిమాండ్ చేశారు. రాజ్యాధికారం సాధించుకోవాలంటే కులాలకతీతంగా బడుగులందరూ ఏకతాటిపైకి రావాలన్నారు. కార్యక్రమంలో రామకృష్ణ డేనియల్, ఆంటోనీ విల్సన్, శాంతరాజు, సత్యం, రాజు , చింతన్న, ఐసీసీ పాస్టర్ల సంఘం అధ్యక్షులు కృపాదాసు తదితరులు పాల్గొన్నారు.

మురికి కూపం



కాలనీలో ఇళ్ల మధ్య పేరుకుపోయిన మురుగునీరు

అనంతపురం రూరల్ పరిధిలోని కళ్యాణదుర్గం రోడ్డులో ఉన్న నందమూరి నగర్ వాసులు నరకం అనుభవిస్తున్నారు. కాలనీలో ఎక్కడ చూసినా అపరిశుభ్రత తాండవిస్తోంది. డ్రెయినేజీ వ్యవస్థ సరిగా లేకపోవడంతో మురుగునీరుతో ఇళ్ల మధ్యకు చేరుతోంది. అటువైపు వెళ్లాలంటేనే భరించలేని కంపు.. ముక్కు మూసుకుని వెళ్లాలి. ఇక రాత్రి వేళ జీవితం భయంకరంగా ఉంటుంది. దోమలు వీర విహారం చేస్తుండడంతో జనం రోగాల బారిన పడుతున్నారు. చిన్నారులు అధిక సంఖ్యలో జ్వరాల బారిన పడి విలవిల్లాడుతున్నారు. కొంత మంది చేతులు దోమలు కుట్టి బొబ్బలెక్కుతున్నాయంటే పరిస్థితి ఎంత దయనీయంగా ఉందో అర్థం చేసుకోవచ్చు. అయినా అటు ప్రజాప్రతినిధులకు, ఇటు అధికారులకు ఈ సమస్య పట్టడం లేదు. ఎన్నికల వేళ తమ వద్దకు వస్తున్న నాయకులు ఆ తర్వాత కన్నెత్తి కూడా చూడరని కాలనీవాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. జిల్లా యంత్రాంగం స్పందించి సమస్య పరిష్కరించాలని కోరుతున్నారు.

–సాక్షి ఫొటోగ్రాఫర్, అనంతపురం







మురుగునీరు మీదే దాటుకుంటూ వస్తున్న కాలనీవాసులు, పేరుకుపోయిన మురుగునీరులో పందుల స్వైరవిహారం, రోడ్డు పైకి చేరిన మురుగునీరు

నాయకత్వ లక్షణాలు అలవర్చుకోవాలి



మాట్లాడుతున్న ఈయూ రీజినల్ అధ్యక్షుడు జీవైపీ రావు

అనంతపురం న్యూసిటీ: ప్రతి ఒక్కరూ నాయకత్వ లక్షణాలను అలవర్చుకోవాలని ఆర్టీసీ ఎంప్లాయీస్ యూనియన్ రీజినల్ అధ్యక్షుడు జీవైపీ రావు వివిధ డిపోల అధ్యక్ష, కార్యదర్శులకు పిలుపునిచ్చారు. మంగళవారం స్థానిక వీకే భవన్‌లో ట్రేడ్ యూనియన్ ప్రాంతీయ శిక్షణ తరగతులు జరిగాయి. అధికారులు నష్టాల సాకుతో కార్మికులను ఇబ్బందులకు గురి చేస్తున్నారన్నారు. ప్రధానంగా ధర్మవరం, కళ్యాణదుర్గం డిపో మేనేజర్లు ఏకపక్ష నిర్ణయాలతో కార్మికులను పనిభారంతో ఇక్కట్లకు గురిచేస్తున్నారని ఆరోపించారు. ఈ నెల 24న అన్ని డిపోల ఎదుట గేట్ మీటింగ్‌లు, 26న ధర్మవరంలో నిరవధిక నిరాహార దీక్షలు జయప్రదం చేయాలని కోరారు. కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి రాజారెడ్డి, ఈయూ రాష్ట్ర నేతలు వైవీ రావు, జీడీ ప్రసాద్ రెడ్డి, జీవీ నరసయ్య, రీజినల్ కార్యదర్శి ఖాన్, ప్రచార కార్యదర్శి కల్లూరి కల్లప్ప, నాయకులు కొండయ్య, రవీంద్ర తదితరులు పాల్గొన్నారు.

టీడీపీ కార్పొరేటర్ నరసింహులు మృతి

అనంతపురం న్యూసిటీ: నగరంలోని 34వ డివిజన్ కార్పొరేటర్ ఆర్.నరసింహులు(69) మంగళవారం గుండెపోటుతో మృతి చెందారు. ఉదయం 11.00 గంటల సమయంలో ఆయనకు ఛాతినొప్పి రావడంతో చికిత్స నిమిత్తం కుటుంబ సభ్యులు ప్రభుత్వ సర్వజనాస్పత్రికి ఆయన్ను తీసుకొచ్చారు. చికిత్స పొందుతూ ఆయన మృతి చెందినట్లు వైద్యులు ధృవీకరించారు. ఈయనకు భార్య పార్వతమ్మ, ఇద్దరు కొడుకులు, ఒక కుమార్తె ఉన్నారు. కార్పొరేటర్ నరసింహులు మృతి పట్ల ఎమ్మెల్యే వైకుంఠం ప్రభాకర్ చౌదరి, మేయర్ స్వరూప, డిప్యూటీ మేయర్ గంపన్న వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

టీ కేఫ్‌ల్లో డీఎస్పీ తనిఖీలు

అనంతపురం సెంట్రల్: నగరంలోని పలు టీ కేఫ్‌ల్లో డీఎస్పీ మల్లికార్జున వర్మ తనిఖీలు నిర్వహించారు. మంగళవారం సాయంత్రం టూటౌన్ ఎస్ఐ శివగంగాధర్ రెడ్డి, టూ టౌన్ సిబ్బందితో కలిసి సోదాలు నిర్వహించారు. అసాంఘిక కార్యకలాపాలకు అడ్డాగా టీకేఫ్‌లను మార్చుకొని బెట్టింగ్, మట్కా కార్యకలాపాలకు పాల్పడితే చర్యలు తప్పవన్నారు.

హార్మర్ బేసిక్ కోర్సులో జిల్లాకు రెండు పతకాలు



కానిస్టేబుల్‌ను అభినందిస్తున్న ఎస్పీ

అనంతపురం సెంట్రల్: పోలీసులు ఉపయోగించే ఆయుధాల పనితీరు, మరమ్మతులపై భారత ఆర్మీ అధికారులు ఇచ్చే హార్మర్ బేసిక్ కోర్సులో జిల్లాకు రెండు పతకాలు వచ్చాయి. హార్మర్ బేసిక్ కోర్సు క్లాస్–3, క్లాస్ –4 విభాగాల్లో రాష్ట్రంలోనే జిల్లా ఏఆర్ కానిస్టేబుల్ పురంధర కుమార్ ప్రథమ స్థానంలో నిలిచి రెండు పథకాలు సాధించారు. సికింద్రాబాద్‌లో ఏడాదిగా ఈ శిక్షణను ఇచ్చారు. జిల్లాకు చెందిన పురంధర్ కుమార్ అత్యుత్తమ ప్రతిభ కనబరిచి పతకాలు సాధించడంతో మంగళవారం జిల్లా ఎస్పీ జీవీజీ అశోక్‌కుమార్ ఆయన చాంబర్‌లో అభినందించారు.

నేటి విత్తన పంపిణీ గ్రామాలు

అనంతపురం రూరల్: ప్రత్యామ్నాయ విత్తనాలను బుధవారం రూరల్ మండల పరిధిలోని కురుగుంట, కామారుపల్లి, సజ్జలకాలువ, కందుకూరు, జంగాలపల్లి, గొల్లపల్లి రెవెన్యూ గ్రామాల రైతులకు పంపిణీ చేయనున్నట్లు మండల వ్యవసాయ అధికారి వాసుప్రకాష్ తెలిపారు. విత్తనాలకు వచ్చే రైతులు ఆధార్ కార్డు, పట్టాదారు పుస్తకం తీసుకుని అనంతపురంలోని డీసీఎంఎస్ కార్యాలయానికి రావాలని కోరారు.

జిల్లా తైక్వాండో అసోసియేషన్ గుర్తింపు రద్దు

అనంతపురం సప్తగిరి సర్కిల్: జిల్లా తైక్వాండో అసోసియేషన్ గుర్తింపును రద్దు చేసినట్లు రాష్ట్ర తైక్వాండో అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి అచ్యుతరెడ్డి తెలిపారు. ఈ విషయంపై జిల్లా సంఘానికి ఉత్తర్వులు అందించామన్నారు. దీంతో పాటు జిల్లాలో అడహక్ కమిటీని నియమించామని, త్వరలో పూర్తిస్థాయి కమిటీ నియామకాన్ని చేపడతామని ఆయన వివరించారు. అడహక్ కమిటీ కన్వీనర్‌గా వెంకటేశ్వర్లు, సభ్యులుగా సాయిబాబా, సురేంద్ర, శ్రీకాంత్‌లను ఎంపిక చేసినట్లు ఆయన తెలిపారు.

బెటాలియన్‌లో కమాండెంట్ తనిఖీలు

అనంతపురం సెంట్రల్: వార్షిక తనిఖీలో భాగంగా ఏపీఎస్పీ బెటాలియన్ కార్యాలయంలో కమాండెంట్ వి.జగదీష్ కుమార్ తనిఖీలు నిర్వహించారు. మంగళవారం తనిఖీల ముగింపు సందర్భంగా పలు విభాగాలను ఆయన పరిశీలించారు. 250 వాహనాలకు సంబంధించిన రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించారు. కార్యక్రమంలో అడిషనల్ కమాండెంట్ సుబ్రమణ్యం, ఆర్ఐ దస్తగిరి, అధికారులు వర్మ, రఘురామయ్య, మల్లికార్జున తదితరులు పాల్గొన్నారు.

కరాటేలో మెరిసిన 'శ్రీమేధావి' విద్యార్థి



నందసాయిరామ్‌ను అభినందిస్తున్న కళాశాల యాజమాన్యం

అనంతపురం ఎడ్యుకేషన్: కర్ణాటక రాష్ట్రంలోని గౌరిబిందనూరులో ఇటీవల జరిగిన ద్వితీయ నేషనల్ ఓపెన్ కరాటే పోటీల్లో నగరంలోని శ్రీ మేధావి జూనియర్ కళాశాల విద్యార్థి సత్తా చాటాడు. సీఈసీ ద్వితీయ సంవత్సరం విద్యార్థి కె.నంద సాయిరామ్ కుమితే(ఫైట్) విభాగంలో గోల్డ్‌మెడల్, కట విభాగంలో సిల్వర్ మెడల్ సాధించాడు. మంగళవారం కళాశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో నందసాయిరామ్‌ను డైరెక్టర్ టి.శ్రీధర్, ప్రిన్సిపల్ డీఏ సిద్ధిక్, అధ్యాపకులు అభినందించారు. మల్టీస్టార్ బుడేకాన్ కరాటే అకాడమీ, కరాటే మాస్టర్ ఎస్.ఇనాయత్ బాషా వద్ద నందసాయిరామ్ శిక్షణ తీసుకున్నాడని యాజమాన్యం తెలిపింది.

విశ్వాసంతోనే స్వస్థత సాధ్యం

● రెవరెండ్ మోజెస్ అనిల్‌కుమార్



అనంతపురం కల్చరల్: భగవంతుని పట్ల నమ్మకం, అచంచల విశ్వాసంతోనే స్వస్థత సాధ్యమని జిల్లా పాస్టర్ల సంఘం అధ్యక్షుడు రెవరెండ్ మోజెస్ అనిల్‌కుమార్ అన్నారు. మంగళవారం రాత్రి స్థానిక అరవిందనగర్‌లోని జీసెస్ కంపాషన్ చర్చిలో అభిషేక ఆరాధన, స్వస్థత కూటమి కార్యక్రమం ఘనంగా జరిగింది. వివిధ ప్రాంతాల నుంచి విచ్చేసిన క్రైస్తవ భక్తజనంతో చర్చి ప్రాంగణం కిటకిటలాడింది. ఈ సందర్భంగా మోజెస్ నేతృత్వంలో కోయర్ బృందాలు ఆలపించిన బైబిల్ భక్తిగీతాలు అమితంగా ఆకట్టుకున్నాయి. ఆర్కెస్ట్రా హోరులో గాయనీ గాయకులు స్తుతి ఆరాధనతో భక్తిభావాన్ని పెంచారు. సుస్వరబద్ధమైన సంగీతం, బైబిల్ వాక్యం లాంటివి ఆరోగ్యకరమైన జీవితాలనందిస్తాయన్నారు. కార్యక్రమంలో అనేక ప్రార్థనా మందిరాల నిర్వాహకులు, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

హెల్త్ వెల్‌నెస్ కేంద్రాలుగా సబ్ సెంటర్లు



మాట్లాడుతున్న అదనపు సంచాలకులు డాక్టర్ గీతా ప్రసాదిని

అనంతపురం మెడికల్: జిల్లాలోని 12 ఆరోగ్య ఉప కేంద్రాలను హెల్త్ అండ్ వెల్‌నెస్ కేంద్రాలుగా అప్‌గ్రేడ్ చేయడానికి ప్రణాళిక సిద్ధం చేసినట్లు వైద్య ఆరోగ్య శాఖ అదనపు సంచాలకులు డాక్టర్ గీతా ప్రసాదిని తెలిపారు. జిల్లాలో ఆరోగ్య సంక్షేమ కార్యక్రమాల అమలు తీరును పరిశీలించేందుకు వచ్చిన ఆమె మంగళవారం సాయంత్రం డీఎంహెచ్‌ఓ కార్యాలయంలో ప్రోగ్రాం ఆఫీసర్లతో సమీక్ష జరిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వెల్‌నెస్ కేంద్రాల్లో 12 రకాల నాణ్యమైన వైద్య సేవలు అందించనున్నట్లు చెప్పారు. మాతా శిశు మరణాలకు అడ్డుకట్ట వేయడంలో డివిజనల్ ప్రోగ్రాం ఆఫీసర్లు ప్రధాన భూమిక పోషించాలన్నారు. అనంతరం చంద్రన్న సంచార చికిత్స, 108 వాహన సేవలు, డెంగీ, మలేరియా నియంత్రణకు తీసుకున్న చర్యలు, మీజిల్స్ రుబెల్లా వ్యాక్సినేషన్, వైద్య సిబ్బందికి శిక్షణ తరగతులపై చర్చించారు. కార్యక్రమంలో డీఎంహెచ్‌ఓ డాక్టర్ వెంకటరమణ, డీసీహెచ్‌ఎస్ డాక్టర్ రమేశ్‌నాథ్, డీఐఓ పురుషోత్తం, డీపీఎంఓ అనిల్‌కుమార్, పీఓడీటీటీ సుజాత, డిప్యూటీ డీఎంహెచ్‌ఓలు వైవీ రావు, యుగంధర్, డీఎంఓ దోసారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వెండితెర తెలుగు/హిందీ/ఇంగ్లిష్

అనంతపురం

ఎస్వీ సినీమాక్స్	– జయ జానకీ నాయక
గౌరి	– ఫిదా
నీలిమ	– రారండోయ్ వేడుక చూద్దాం
త్రివేణి	– ఆనందోబ్రహ్మ
తరంగణి	– ఆనందోబ్రహ్మ
తేజస్విని	– నక్షత్రం
శాంతి	–నేనే రాజు నేనే మంత్రి
సుధ	–జయ జానకీ నాయక
గాయత్రి	– 1947 ఇండిపెండెన్స్ సపరేషన్ (హిందీ)
గంగ	– లై
గౌతమి	– గౌతమ్‌నంద



'రెడ్ రివర్' అని ఏ నదిని పిలుస్తారు?



ముల్కల రమేష్
సబ్జెక్టు నిపుణులు

జనరల్ స్టడీస్
ఇండియన్ జాగ్రఫీ
ప్రత్యేకం



మాదిరి ప్రశ్నలు

1. కింది వాటిలో పశ్చిమ కనుమల్లో జన్మించని నది ఏది?
1) గోదావరి 2) కృష్ణా
3) శరావతి 4) మహానది

2. కృష్ణానది ఏ ప్రాంతంలో సముద్రంలో కలుస్తుంది?
1) అంతర్వేది 2) దివిసీమ
3) హంసలదీవి 4) కృష్ణపట్నం

3. కింది వాటిలో సరికాని వాక్యం ఏది?
1) కోసి నదిని 'బిహార్ దుఃఖదాయని' అని పిలుస్తారు
2) దామోదర్ నదిని 'బెంగాల్ దుఃఖదాయని' అని పిలుస్తారు
3) గండక్ నదిని 'అస్సాం దుఃఖదాయని' అని పిలుస్తారు
4) భారత్‌లో అతి పొడవైన నది గంగా

4. ప్రపంచంలో అతిపెద్ద డెల్టా అయిన 'సుందర్‌బన్స్ డెల్టా' ఏ నదుల వల్ల ఏర్పడింది?
1) సింధూ, బ్రహ్మపుత్ర
2) బ్రహ్మపుత్ర, గంగా
3) సింధూ, గంగా
4) గంగా, యమున

5. కింది వాటిలో ఏ రెండు నదులు దాదాపుగా ఒకే ప్రాంతంలో జన్మిస్తాయి?
1) గంగా, సింధూ
2) గంగా, బ్రహ్మపుత్ర
3) బియాస్, తపతి
4) సింధూ, బ్రహ్మపుత్ర

6. కృష్ణానది జన్మస్థానం ఏది?
1) మానస సరోవరం
2) మహాబలేశ్వరం
3) త్రయంబకేశ్వర్
4) చిక్‌బల్లాపూర్

7. కింది వాటిలో ఉత్తరం వైపు ప్రవహించే నది ఏది?
1) కావేరి 2) నర్మద
3) చంబల్ 4) బ్రహ్మపుత్ర

8. కింది వాటిలో ఉత్తర భారతదేశం నుంచి దక్కన్ పీఠభూమిని విభజించే నది ఏది?
1) చంబల్ 2) కృష్ణా
3) గోదావరి 4) నర్మద

9. 'జయమంగళి' అనేది ఏ నదికి ఉపనది?
1) కృష్ణా 2) తుంగభద్ర
3) మంజీర 4) పెన్నా

10. అలక్‌నంద, భాగీరథి నదులు ఏ ప్రాంతంలో కలుస్తాయి?
1) దేవ ప్రయాగ 2) రుద్ర ప్రయాగ
3) రిషికేష్ 4) కరణ్ ప్రయాగ

11. బంగ్లాదేశ్‌లో గంగానదిని ఏమని పిలుస్తారు?
1) కర్ణావతి 2) భాగీరథి
3) జమున 4) పద్మ

12. కింది వాటిలో గంగానది ఒడ్డున లేని నగరం ఏది?
1) వారణాసి 2) అలహాబాద్
3) కాన్పూర్ 4) లక్నో

13. జతపరచండి.
జాబితా-I
i) కుమవున్ హిమాలయాలు
ii) నేపాల్ హిమాలయాలు
iii) పంజాబ్ హిమాలయాలు
iv) అస్సాం హిమాలయాలు
జాబితా-II
a) ఇండస్, సట్లెజ్ మధ్య
b) కాళీ, తీస్తా మధ్య
c) తీస్తా, బ్రహ్మపుత్ర మధ్య
d) సట్లెజ్, కాళీ మధ్య
1) i-c, ii-d, iii-b, iv-a
2) i-c, ii-b, iii-d, iv-a
3) i-d, ii-b, iii-a, iv-c
4) i-d, ii-c, iii-a, iv-b

14. సాత్పురా, వింధ్య పర్వతాల మధ్య ప్రవహించే నది ఏది?
1) నర్మద 2) గండక్
3) తపతి 4) గోదావరి

15. భారతదేశంలో బ్రహ్మపుత్ర నది మొదట ఏ రాష్ట్రంలో ప్రవేశిస్తుంది?
1) అస్సాం 2) త్రిపుర
3) సిక్కిం 4) అరుణాచల్‌ప్రదేశ్

16. కింది వాటిలో పశ్చిమం వైపు ప్రవహిస్తున్న నది ఏది?
1) గోదావరి 2) నర్మద
3) కావేరి 4) కృష్ణ

17. నదులు, వాటి జన్మస్థానాలకు సంబంధించి కింది వాటిలో సరికాని జత ఏది?
1) జీలం – వెరినాగ్
2) చీనాబ్ – బారాలచ్పాలా
3) రావి – రోహ్‌తంగ్ కనుమ
4) సట్లెజ్ – రూపానగర్

18. బ్రహ్మపుత్ర నది భారతదేశంలో ఏయే రాష్ట్రాల ద్వారా ప్రవహిస్తుంది?
1) సిక్కిం, అస్సాం
2) అస్సాం, మేఘాలయ
3) అస్సాం, అరుణాచల్‌ప్రదేశ్
4) అరుణాచల్‌ప్రదేశ్, సిక్కిం

19. 'రెడ్ రివర్' అని ఏ నదిని పిలుస్తారు?
1) గంగా 2) కృష్ణా
3) కావేరి 4) బ్రహ్మపుత్ర

20. 'భీమ' దేనికి ఉపనది?
1) కృష్ణా 2) గోదావరి
3) నర్మద 4) కావేరి

21. గోదావరి నదికి మరో పేరు?
1) ఉత్తర గంగ 2) తూర్పు గంగ
3) దక్షిణ గంగ 4) పశ్చిమ గంగ

22. కింది వాటిలో బంగాళాఖాతంలో కలవని నది ఏది?
1) గోదావరి 2) కృష్ణా
3) తపతి 4) కావేరి

23. లక్నో నగరం ఏ నది ఒడ్డున ఉంది?
1) గోమతి 2) సట్లెజ్
3) గంగా 4) సరయు

24. బ్రహ్మపుత్ర నది పొడవు (సుమారుగా)?
1) 1900 కి.మీ. 2) 2900 కి.మీ.
3) 3900 కి.మీ. 4) 2800 కి.మీ.

25. కింది వాటిలో గోదావరి నది ఉపనది ఏది?
1) ఇంద్రావతి 2) స్వర్ణముఖి
3) చిత్రావతి 4) కుందేరు

26. కింది వాటిలో భారతదేశంలో జన్మించని నది ఏది?
1) బియాస్ 2) చీనాబ్
3) రావి 4) సట్లెజ్

27. జోగ్ జలపాతం ఏ నదిపై ఉంది?
1) తపతి 2) శరావతి
3) కావేరి 4) భీమ

28. వెంబనాడ్, లోక్‌తక్ సరస్సులు వరసగా ఏయే రాష్ట్రాల్లో ఉన్నాయి?
1) తమిళనాడు, రాజస్థాన్
2) కేరళ, మణిపూర్
3) కేరళ, ఒడిశా
4) ఒడిశా, రాజస్థాన్

29. ఆరావళి పర్వతాల్లో జన్మించి, కాంబే గల్ఫ్‌లోకి ప్రవహించే నది ఏది?
1) నేత్రావతి 2) లూని
3) సబర్మతి 4) తపతి

30. కింది వాటిలో 'లూని' నది దేనిలోకి ప్రవహిస్తుంది?
1) గంగాడెల్టా 2) కేరళతీరం
3) కచ్‌తీరం 4) గోదావరి డెల్టా

31. కింది వాటిలో చైనా, భారత్‌లో ప్రవహించే నది ఏది?
1) గంగ 2) యమున
3) బ్రహ్మపుత్ర 4) దామోదర్ నది

32. శ్రీనగర్ ఏ నది ఒడ్డున ఉంది?
1) రావి 2) సట్లెజ్
3) జీలం 4) చీనాబ్

33. 'లూని' నది జన్మస్థానం ఏది?
1) సాంబార్ సరస్సు
2) అష్టముడి సరస్సు
3) లోనార్ సరస్సు
4) అన్నాసాగర్ సరస్సు

34. దేశంలోని నగరాలు, అవి ఉన్న నది తీరాలకు సంబంధించి కింది వాటిలో సరికాని జత ఏది?
1) అయోధ్య – సరయు
2) సూరత్ – తపతి
3) పనాజి – కావేరి
4) లుధియానా – సట్లెజ్

35. కావేరి నది ఏయే రాష్ట్రాల్లో ప్రవహిస్తోంది?
1) ఆంధ్రప్రదేశ్, తమిళనాడు
2) కర్ణాటక, ఆంధ్రప్రదేశ్
3) ఆంధ్రప్రదేశ్, మహారాష్ట్ర
4) కర్ణాటక, తమిళనాడు

36. అమరావతి నది ఏ నదికి ఉపనది?
1) కావేరి 2) కృష్ణా
3) పెన్నా 4) గోదావరి

37. కింది వాటిలో సరికానిది ఏది?
1) నర్మదా నది అమర్ కంటక్ వద్ద జన్మిస్తోంది
2) తపతి నది ముల్తాయి వద్ద జన్మిస్తోంది
3) తుంగభద్ర నది నందిదుర్గ కొండల్లో జన్మిస్తోంది
4) మహానది ఛత్తీస్‌గఢ్ దండకారణ్యం లోని 'శిహావ' ప్రాంతంలో జన్మిస్తోంది

38. తోచి, గిల్గిట్, హుంజా అనేవి ఏ నదికి ఉపనదులు?
1) సింధూ 2) యమున
3) గంగ 4) బ్రహ్మపుత్ర

39. నాసిక్ నగరం ఏ నది ఒడ్డున ఉంది?
1) గోమతి 2) గోదావరి
3) నర్మద 4) తపతి

40. కింది వాటిలో ఏ నది ప్రఖ్యాతి చెందిన 'మార్బుల్ ఫాల్స్'గా తయారవుతోంది?
1) నర్మద 2) తపతి
3) శరావతి 4) కావేరి

41. భారతదేశంలో ఏ నది వల్ల ఎక్కువగా వరదలు సంభవిస్తాయి?
1) గోదావరి 2) గోమతి
3) బ్రహ్మపుత్ర 4) కావేరి

42. కింది వాటిలో ఏ నదీతీరం అత్యధిక నీటి పరీవాహక ప్రాంతాన్ని కలిగి ఉంది?
1) గంగ 2) బ్రహ్మపుత్ర
3) యమున 4) గోదావరి

43. కింది వాటిలో సరికానిది ఏది?
1) కోల్‌కతా – హుగ్లీ
2) మధురై – కావేరి
3) ఢిల్లీ – యమున
4) రూర్కెలా – బ్రాహ్మణి

44. అస్సాంలో ఏ నది వల్ల తీవ్ర వరదలు సంభవిస్తాయి?
1) గోమతి 2) గంగ
3) బ్రహ్మపుత్ర 4) యమున

45. బ్రహ్మపుత్ర నది జన్మస్థానం ఏది?
1) గంగోత్రి 2) పశ్చిమ కనుమలు
3) టిబెట్ పీఠభూమి
4) పూర్వాంచల్ పర్వతాలు

46. చిత్రావతి ఏ నదికి ఉపనది?
1) పెన్నా 2) గోదావరి
3) కృష్ణా 4) తుంగభద్ర

47. కెన్ నది జన్మస్థానం ఏది?
1) బండార్ పంచ్ శిఖరం
2) జనపావో కొండలు
3) వరాహ పర్వతాలు
4) కైమూర్ కొండలు

48. కింది వాటిలో సరికానిది ఏది?
1) కెన్‌నదిని 'కర్ణావతి' అని పిలుస్తారు
2) వంశధార నదిని 'లాంగుల్యా' అని పిలుస్తారు
3) గండక్‌నదిని బిహార్‌లో 'నారాయణి' అని పిలుస్తారు
4) బ్రహ్మపుత్ర నదిని బంగ్లాదేశ్‌లో 'జమున' అని పిలుస్తారు

49. పూర్ణ, బేతుల్, పాట్కి అనేవి ఏ నదికి ఉపనదులు?
1) మహానది 2) పెన్నా
3) తపతి 4) నర్మద

50. 'నాక్' సరస్సు ఏ రాష్ట్రంలో ఉంది?
1) మహారాష్ట్ర 2) రాజస్థాన్
3) గుజరాత్ 4) జమ్ము-కశ్మీర్

51. కింది వాటిలో సరికానిది ఏది?
1) గౌహతి – బ్రహ్మపుత్ర
2) జంషెడ్‌పూర్ – సువర్ణరేఖ
3) శ్రీరంగపట్నం – పెన్నా నది
4) కటక్ – మహానది

52. బరాకర్, కోనార్ ఏ నదికి ఉపనదులు?
1) మహానది 2) దామోదర్
3) యమున 4) సబర్మతి

53. కింది వాటిలో ఏ నదిని 'నేత్రావతి' అని పిలుస్తారు?
1) బెట్వా 2) చంబల్
3) కోసి 4) యమున

54. చంబల్, బెట్వా, కెన్‌లు ఏ నదికి ఉపనదులు?
1) నర్మద 2) తపతి
3) యమున 4) దామోదర్

55. కింది వాటిలో పెన్నా నదికి ఉపనది కానిది ఏది?
1) కుందేరు 2) సగిలేరు
3) లోకపావని 4) చెయ్యేరు

56. సోన్ నది గంగానదిలో ఎక్కడ కలుస్తుంది?
1) అలహాబాద్ 2) పాట్నా
3) రుద్ర ప్రయాగ 4) చాప్రా

57. నర్మదానది దేశంలో ఏయే రాష్ట్రాల ద్వారా ప్రవహిస్తోంది?
1) ఉత్తరప్రదేశ్, మహారాష్ట్ర, గుజరాత్
2) ఉత్తరప్రదేశ్, మహారాష్ట్ర, మధ్యప్రదేశ్
3) మధ్యప్రదేశ్, మహారాష్ట్ర, గుజరాత్
4) మధ్యప్రదేశ్, మహారాష్ట్ర, రాజస్థాన్

58. దిబాంగ్, లోహిత్ ఏ నదికి ఉపనదులు?
1) గంగా 2) సింధూ
3) యమున 4) బ్రహ్మపుత్ర

59. గంగా నది ఏ రాష్ట్రంలో అత్యధిక దూరం ప్రవహిస్తోంది?
1) పశ్చిమ బెంగాల్
2) ఉత్తరప్రదేశ్ 3) బిహార్
4) ఉత్తరాఖండ్

60. కింది వాటిలో సరైంది ఏది?
1) దామోదర్ నది చోటానాగ్‌పూర్ పీఠభూమిలోని 'టోరి' అనే ప్రాంతంలో జన్మిస్తోంది
2) చంబల్ నది మధ్యప్రదేశ్‌లోని 'మౌ' అనే ప్రదేశంలో జన్మిస్తోంది
3) పెన్నా నది కర్ణాటకలో నంది దుర్గ కొండల్లో జన్మిస్తోంది
4) పైవన్నీ సరైనవే

సమాధానాలు

1) 4	2) 3	3) 3	4) 2	5) 4
6) 2	7) 3	8) 4	9) 4	10) 1
11) 4	12) 4	13) 3	14) 1	15) 4
16) 2	17) 4	18) 3	19) 4	20) 1
21) 3	22) 3	23) 1	24) 2	25) 1
26) 4	27) 2	28) 2	29) 3	30) 3
31) 3	32) 3	33) 4	34) 3	35) 4
36) 1	37) 3	38) 1	39) 2	40) 1
41) 3	42) 1	43) 2	44) 3	45) 3
46) 1	47) 4	48) 2	49) 3	50) 3
51) 3	52) 2	53) 1	54) 3	55) 3
56) 2	57) 3	58) 4	59) 2	60) 4

What is the percentage earning..



N. Vinaykumar Reddy
Director, IACE,
Hyderabad.



IBPS RRB Special Quantitative Aptitude

Model Questions

Directions (Q.No. 1 - 5) In each of these questions two equations are given. You have to solve these equations and give answer.

a) If $x < y$ b) If $x > y$
c) If $x = y$ d) If $x \geq y$
e) If $x \leq y$

1. I. $x(x + 7) = 30$
II. $y = \left(\frac{100}{9}\right)^{1/2}$

2. I. $3x^2 - 16x + 21 = 0$
II. $6y^2 + 25y + 21 = 0$

3. I. $2x^5(x^{-2}) = 128$
II. $\frac{1}{3}y^9 = \frac{1}{24}y^{11}$

4. I. $20x^2 - 108x + 144 = 0$
II. $25y^2 - 90y + 72 = 0$

5. I. $2x^2 + 18x + 36 = 0$
II. $y^2 - 3y - 18 = 0$

6. Ram sold an article with 2.5% loss. If he sold it 100/- more then Ram get 7.5% profit. What will be the selling price of article if Ram wants to earn 12.5% profit?
a) 1200 b) 1000
c) 1205 d) 1125
e) None of these

7. A takes 4 days to complete 1/3[rd] of a job. B takes 3 days to complete 1/6[th] of the same work and C takes 5 days to complete half of the job. If all of them work together for 3 days and A & C quit, how long will it take for B to complete the remaining work done?
a) 6 days b) 8.1 days
c) 5.1 days d) 7 days
e) None of these

8. Arun borrowed a sum of money from Jayant at the rate of 8% per annum simple interest for the first four years, 10% per annum for the next 6 years and 12% per annum for the period beyond 10 years. If he pays a total of Rs. 12160 as interest only at the end of 15 years, how much money did he borrow?
a) Rs. 8000
b) Rs. 10000 c) Rs. 12000
d) Rs. 9000
e) None of these

9. Kalyani took a loan at simple interest rate of 6% in the first year with an increase of 0.5 % in each subsequent year. She paid interest of Rs. 3375 after 4 years. How much loan did she take?
a) Rs. 15000
b) Rs. 12500 c) Rs. 16000
d) Rs. 12000
e) None of these

10. Peter earned 50% more than sum of Ravi and Rajesh whereas Rajesh earnings are one third of that of Peter. What is the percentage earning of Ravi more than Rajesh?
a) 10% b) 15%
c) 50% d) 0%
e) 100%

11. In one litre of mixture of alcohol and water, water is 30%. The amount of alcohol that must be added to the mixture, so that the part of water in the mixture becomes 15%, is:
a) 1000 ml b) 700 ml
c) 300 ml d) 900 ml
e) None of these

12. A box contains 2 blue caps, 4 red caps, 5 green caps and 1 yellow cap. If one cap is picked at random, what is the probability that it is either blue or yellow?
a) $\frac{2}{9}$ b) $\frac{1}{4}$
c) $\frac{3}{8}$ d) $\frac{6}{11}$
e) None of these

13. A and B enter into a partnership with their capitals in the ratio 3 : 5. At the end of 4 months, A withdraws his capital. If they receive the profits in the ratio 4 : 5, find how long B's capital was used?
a) 2 months
b) 5 months c) 4 months
d) 3 months
e) None of these

14. The cost price of article B is 20% more than that of article A. Articles A and B were marked up by 50% and 25% respectively. Article A was sold at discount of 5% and article B was sold at a discount of 9%. If the selling price of article A was Rs. 30/- more than the selling price of article B, what was the cost price of article A?
a) Rs. 600/- b) Rs. 400/-
c) Rs. 500/- d) Rs. 540/-
e) None of these

Directions (Q. No. 15-19) : What should came in place of the question mark (?) in the following number series?

15. 6, 7, 16, 51, 208, ?, 6276
a) 1045 b) 941
c) 836 d) 1254
e) None of these

16. 3, 5, 8, 12, 17, ?, 30
a) 25 b) 27
c) 22 d) 24
e) None of these

17. 1, 8, 27, 64, ?, 216, 343
a) 145 b) 160
c) 125 d) 180
e) None of these

18. 4, 6, 12, ?, 90, 315, 1260
a) 42 b) 36
c) 24 d) 30
e) None of these

19. 18, 21, 16, 23, 12, 25, ?
a) 24 b) 8
c) 14 d) 10
e) None of these

Key & Solutions

1. I. $x^2 + 7x - 30 = 0$
$x^2 + 10x - 3x - 30 = 0$
$x(x + 10) - 3(x + 10) = 0$
$x = -10, 3$
II. $y = \sqrt{\frac{100}{9}} = \frac{10}{3} = 3.33$
Hence, $x < y$ ***Ans: a***

2. I. $3x^2 - 16x + 21 = 0$
$3x^2 - 9x - 7x + 21 = 0$
$(3x - 7)(x - 3) = 0$
$x = 3, \frac{7}{3}$
II. $6y^2 + 25y + 21 = 0$
$6y^2 + 18y + 7y + 21 = 0$
$y = -\frac{7}{6}, -3$
Hence, $x > y$ ***Ans: b***

3. I. $2x^5 (x^{-2}) = 128$
$2x^3 = 128$
$x = 4$
II. $y^9 = \frac{y^{11}}{8}$
$8 = y^2$
$y = 2\sqrt{2}$
Hence, $x > y$ ***Ans: b***

4. I. $20x^2 - 108x + 144 = 0$
$20x^2 - 60x - 48x + 144 = 0$
$20x (x - 3) - 48(x - 3) = 0$
$x = 3, 2.4$
II. $25y^2 - 90y + 72 = 0$
$25y^2 - 60y - 30y + 72 = 0$
$5y (5y - 12) - 6(5y - 12) = 0$
$y = 2.4, 1.2$
Hence, $x \geq y$ ***Ans: d***

5. I. $2x^2 + 18x + 36 = 0$
$x^2 + 9x + 18 = 0$
$x^2 + 6x + 3x + 18 = 0$
$x(x + 6) + 3(x + 6) = 0$
$x = -6, -3$
II. $y^2 - 3y - 18 = 0$
$y^2 - 6y + 3y - 18 = 0$
$y(y - 6) + 3(y - 6) = 0$
$y = 6, -3$
Hence, $x \leq y$ ***Ans: e***

6. $\frac{107.5}{100}C - \frac{97.5}{100}C = 100$
∴ C = 1000
∴ Selling price
$= \frac{112.5}{100} \times C \Rightarrow \frac{112.5}{100} \times 1000 \Rightarrow 1125$ ***Ans: d***

7. A ⇒ $\frac{1}{3}$ rd work in 4 days
A ⇒ total work in
3 × 4 = 12 days.
B ⇒ $\frac{1}{6}$th work in 3days
B ⇒ total work in
6 × 3= 18 days
C ⇒ half the work in 5 days
C ⇒ total work in
2 × 5 = 10 days
LCM of 12, 18, 10 is 180 units
A's 1 day's work = 15 units
B's 1 day's work = 10 units
C's 1 day's work = 18 units
A, B and C's 3 day's work = 3 (15 + 10 + 18) = 129 units
Remaining work = 180 – 129 = 51 units
B completes the remaining work in 5.1 days. ***Ans: c***

8. (4 years) (6 years) (5 years)
8 × 4 + 10 × 6 + 12 × 5
32 + 60 + 60 = 152%
152% ⇒ 12,160
Principle ⇒ 100%
$= 12160 \times \frac{100}{152} = 8000$ ***Ans: a***

9. Total interest % = 6 + 6.5 + 7 + 7.5 = 27%
∴ 27% ⇒ 3375
Principle ⇒ 100%
$= \frac{3375 \times 100}{27} = 12500$ ***Ans: b***

10. Peter $= \frac{150}{100}(\text{Ravi} + \text{Rajesh}) \to (1)$
Rajesh $= \frac{\text{Peter}}{3} \to (2)$
By substituting eq. (2) in (1)
3Rajesh = 1.5 Ravi +1.5 Rajesh
1.5 Ravi = 1.5 Rajesh
Ravi = Rajesh
Their earnings are equal. ***Ans: d***

11. In 1000 ml of mixture
Alcohol = 700 ml
Water = 300 ml
Let x ml of alcohol is mixed
According to question
$= \frac{300}{1000 + x} \times 100 = 15 \Rightarrow x = 1000\text{ml}$ ***Ans: a***

12. 2B, 4R, 5G, 1Y
$P(B \text{ or } Y) = \frac{2C_1}{12C_1} + \frac{1C_1}{12C_1} = \frac{2}{12} + \frac{1}{12}$
$= \frac{3}{12} \Rightarrow \frac{1}{4}$ ***Ans: b***

13. A : B
3 × 4 : 5 × t
Profit ratio $= \frac{4}{5}$
$\Rightarrow \frac{12}{5t} = \frac{4}{5}$
t = 3 months ***Ans: d***

14. Let the cost price of article A = Rs. x
Cost price of article
$B = x \times \frac{120}{100} = \frac{6x}{5}$
Marked price of article
$A = x \times \frac{150}{100} = \frac{3x}{2}$
Marked price of article
$B = \frac{6x}{5} \times \frac{125}{100} \Rightarrow \frac{3x}{2}$
According to question,
$\frac{3x}{2} \times \frac{95}{100} - \frac{3x}{2} \times \frac{91}{100} = 30$
$\frac{3}{2}x \times \frac{4}{100} = 30$
∴ x = Rs.500/- ***Ans: c***

15. 6 7 16 51 208 **?=1045** 6276
(+1)×1 (+1)×2 (+1)×3 (+1)×4 (+1)×5 (+1)×6
∴? = (208 + 1) × 5 = 1045 ***Ans: a***


16. 3 5 8 12 17 **? = 23** 30
+2 +3 +4 +5 +6 +7
∴? = 17 + 6 = 23 ***Ans: e***

17. $1 \Rightarrow 1^3$, $8 \Rightarrow 2^3$, $27 \Rightarrow 3^3$,
$64 \Rightarrow 4^3$, $? = 5^3 \Rightarrow 125$
$216 \Rightarrow 6^3$, $343 \Rightarrow 7^3$
∴? = 5^3 = 125 ***Ans: c***

18. 4 6 12 **?=30** 90 315 1260
×1.5 ×2.0 ×2.5 ×3.0 ×3.5 ×4
∴? = 12 × 2.5 = 30 ***Ans: d***

19. 18 21 16 **23** 12 25 ?=8
+3 -5 +7 −11 +13 −17
Here 3, 5, 7, 11, 13, 17 are prime numbers
∴? = 25 – 17= 8 ***Ans: b***

కింది రెండు బొమ్మల మధ్య ఉన్న 5 తేడాలను గుర్తించండి





నాన్నా చెప్పవా?

ఒంటె పాలను తాగవచ్చా?



ఆవుల పాలకన్నా ఒంటె పాలు పుష్టిని, ఆరోగ్యాన్ని కలిగిస్తాయి. అందుకే ఒంటెలను పెంచే ప్రాంతాలలో చాలా మంది తమ పిల్లలకు ఒంటె పాలను తాగిస్తుంటారు. ఆవు పాలతో పోల్చినప్పుడు ఒంటె పాలకు అనేక ప్రత్యేకతలు ఉన్నాయి. ఒంటెలు ఎడారుల వంటి చాలా కఠోరమైన పరిసరాలలో జీవించే కారణంగా అవి తమ సంతానం కోసం అనేకవిధాలుగా మేలు చేసే పాలను ఉత్పత్తి చేసి అందిస్తాయి. ఆవుపాలు కేవలం 12 గంటలలోనే పులిసిపోతే ఒంటె పాలు మాత్రం రెండు రోజులపాటు (48 గంటలు) పాడవకుండా ఉంటాయి. రుచిలో ఆవుపాల కొంచెం ఉప్పగా ఉండే ఒంటె పాలు పోషకాల విషయంలో మాత్రం చాలా సుసంపన్నంగా ఉంటాయి. ఆవుపాలలోకన్నా ఒంటె పాలలో సి-విటమిను 3 రెట్లు ఎక్కువగాను, ఇనుము 10 రెట్లు ఎక్కువగాను ఉంటాయి. అదేవిధంగా ఆరోగ్యకరమైన ఆమ్లాలు బి-విటమిన్ కూడా ఒంటె పాలలో పుష్కలంగాఉంటాయి. వ్యాధి కారక సూక్ష్మజీవులకు, వైరస్‌లకు వ్యతిరేకంగా పని చేసే స్వభావం ఆవుపాలలోకన్నా ఒంటె పాలలో పది రెట్లు ఎక్కువగా ఉంటుంది. అయితే ఆవుపాలలో కొవ్వు శాతం 4.5% ఉంటే ఒంటె పాలలో అది కేవలం 2% మాత్రమే ఉంటుంది. ఇలా ఒక పక్క వివిధ పోషకాలను, విటమిన్లను పుష్కలంగా కలిగి ఉంటూ మరోపక్క హానికారకమైన కొవ్వులాంటి పదార్థాలు తక్కువగా ఉండే కారణంగా డయాబెటిస్, గుండె జబ్బులు వంటివి ఉన్న వారికి గతంలో పోషకాహార లోపంతో శరీరం క్షీణించిన వారికి, రోగ రోధక శక్తి తక్కువగా ఉండి అది పెంచుకోవలసిన అవసరం ఉన్న వారికి ఒంటెపాలు చాలా మంచివని వైద్య నిపుణులు చెబుతున్నారు. అంతేకాదు. కొన్ని ప్రాంతాలకు చెందిన ప్రజలు ... జీర్ణకోశంలో వచ్చే గడ్డలు, ఇతర అపసవ్యతలు, జలుబు, క్షయ, ఉబ్బసం, రికెట్స్, హెపటైటిస్ వంటి పలు రుగ్మతలను నయం చేసుకునేందుకు ఒంటెపాలను ఓ చక్కటి ఔషధంలా వాడుకుంటారు.

మీకు తెలుసా?

మిడత వెనకకాళ్లను తరుచూ తడిమితే మనతో స్నేహం చేస్తుంది



బ్రిటన్‌లో 90% జనాభా వారంలో కనీసం ఒక్కసారైన పిజ్జా తింటారు



1939లో సంభవించిన ఒక్క ఉరుముతోనే 835 గొర్రెలు చనిపోయాయి




నీడలను గుర్తించండి


పైన కొన్ని బొమ్మలు ఉన్నాయి. కింద వేరు వేరు స్థానాల్లో వాటి నీడలు ఉన్నాయి. ఏ బొమ్మ నీడ దేనిదో గుర్తించి బొమ్మలతో వాటి నీడలను జతచేయండి.




లెక్కించండి.. రంగులు వేయండి

ఇక్కడ ఉన్న బొమ్మలో ఏవి ఎన్ని ఉన్నాయో లెక్కించి, కింద రంగులలో ఇచ్చిన బొమ్మల దగ్గర రాయండి. అన్నిటికీ కింద ఇచ్చిన మాదిరిగా రంగులు వేయండి.





కింద ఇచ్చిన ఏనుగు బొమ్మను పక్కన ఉన్న ఖాళీ గళ్లలో గీసి రంగులు వేయండి



విజ్జీ ట్రోఫీకి జిల్లా క్రీడాకారులు



డీబీ ప్రశాంత్‌కుమార్ షోయబ్‌ఖాన్

అనంతపురం సప్తగిరిసర్కిల్: విజయనగరంలో 28 నుంచి జరిగే విజ్జీ ట్రోఫీలో పాల్గొనేందుకు ఆంధ్ర జట్టులోని జిల్లాకు చెందిన క్రీడాకారులు ఎంపికైనట్టు జిల్లా క్రికెట్ సంఘం కార్యదర్శి కేఎస్ షాబుద్దీన్ తెలిపారు. ఎంపికైన వారిలో ఓపెనర్ డీబీ ప్రశాంత్‌కుమార్, ఆఫ్ స్పిన్నర్ షోయబ్ ఖాన్, ఆల్‌రౌండర్ గిరినాథ్‌రెడ్డి ఉన్నారన్నారు. గతేడాది జరిగిన రంజీ ట్రోఫీ మ్యాచ్‌ల్లో ప్రశాంత్‌కుమార్ రెండు సెంచరీలు సాధించి మొత్తం 695 పరుగులు సాధించాడు. ఆఫ్ స్పిన్నర్ షోయబ్‌ఖాన్ టీ–20, వన్డే మ్యాచ్‌ల్లో ఆంధ్ర జట్టుకు ప్రాతినిథ్యం వహించి ఆల్‌రౌండర్ ప్రతిభ కనబరిచాడు. గిరినాథ్‌రెడ్డి ఆంధ్ర జట్టు వన్డే, టీ–20 మ్యాచ్‌ల్లో ప్రాతినిథ్యం వహించాడు. విజయనగరంలో మొదటి సారిగా విజ్జీ టోర్నీకి జిల్లా నుంచి క్రీడాకారులు ఎంపికయ్యారు. వీరి ఎంపికపై జిల్లా క్రికెట్ సంఘం సభ్యులు హర్షం వ్యక్తం చేశారు.

ఉద్యోగాల కల్పనలో అగ్రగామి

- ఎస్‌ఆర్‌ఐటీని సందర్శించిన న్యాక్ పీర్ కమిటీ

జేఎన్‌టీయూ: నేషనల్ అసెస్‌మెంట్ అండ్ అక్రిడిటేషన్ కౌన్సిల్ (న్యాక్) పీర్ కమిటీ సభ్యులు జేఎన్‌టీయూ అనంతపురం శాశ్వత అనుబంధ కళాశాల అయిన శ్రీనివాస రామానుజన్ ఇంజినీరింగ్ కళాశాల (ఎస్‌ఆర్ ఐటీ)ను సందర్శించారు. మంగళవారం నుంచి మూడు రోజుల పాటు పర్యటన ఉంటుంది. ఉన్నత ప్రమాణాలతో కూడిన ఇంజినీరింగ్ విద్యతో పాటు ఉద్యోగ కల్పనలో అగ్రగామిగా నిలుస్తున్నామని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె.సుబ్బారెడ్డి న్యాక్ పీర్ కమిటీ సభ్యులకు తెలిపారు. ఫ్యాకల్టీ డెవలప్‌మెంట్ ప్రోగ్రాం, వర్క్‌షాపులు, ట్రైనింగ్ ప్రోగ్రాం, ఇండస్ట్రియల్ విజిట్స్, గెస్ట్‌లెక్చర్స్ ఎప్పటికపుడు నిర్వహిస్తున్నామన్నారు. విద్యార్థులకు పరిశ్రమల్లో ఇంటర్న్‌షిప్ కల్పించడంతో ఉద్యోగ అవకాశాలపై అవగాహన, అవసరమైన నైపుణ్యాలపై దృష్టి పెట్టడానికి అవకాశం ఏర్పడిందని చెప్పారు. ప్రతి మూడేళ్లకు అంతర్జాతీయ సదస్సు నిర్వహిస్తూ అధ్యాపకులు, విద్యార్థులకు తాజాగా పరిశ్రమల్లో జరుగుతున్న పరిశోధనలపై అవగాహన కల్పిస్తున్నామని వివరించారు. న్యాక్ అక్రిడిటేషన్‌కు అర్హతయ్యే వర్సిటీ శాశ్వత అనుబంధ హోదా, యూజీసీ 2 (ఎఫ్), 12(బీ) గుర్తింపు కళాశాలకు దక్కిందన్నారు.



కళాశాలను సందర్శిస్తున్న న్యాక్ పీర్ కమిటీ సభ్యులు

సంతృప్తి వ్యక్తం చేసిన సభ్యులు

ఎస్‌ఆర్‌ఐటీ కళాశాలలోని వసతులు, ల్యాబ్‌లు, తరగతి గదులు, సెమినార్ హాలు, హాస్టళ్లు, క్యాంటీన్, గేమ్స్ అండ్ స్పోర్ట్స్ సదుపాయాలను న్యాక్ పీర్ కమిటీ సభ్యులు నరేంద్ర చౌదరి (డైరెక్టర్, ఎన్ఐటీ, నాగపూర్), డాక్టర్ వినాయక్ షేట్ (గోవా ఇంజినీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్), డాక్టర్ రాజేష్ పంత్ (చైర్మన్, ప్రిసిషన్ ఎలక్ట్రానిక్స్ లిమిటెడ్, నోయిడా) సంతృప్తి వ్యక్తం చేశారు. కళాశాల కరస్పాండెంట్ ఆలూరి సాంబశివా రెడ్డి, చైర్‌పర్సన్ జొన్నలగడ్డ పద్మావతి, సీఈఓ జగన్‌తో మాట్లాడి వారికి సలహా ఇచ్చారు.

మొయినుద్దౌలా గోల్డ్‌కప్‌కు గిరినాథ్‌రెడ్డి



గిరినాథ్‌రెడ్డి

అనంతపురం సప్తగిరిసర్కిల్: హైదరాబాద్‌లో జరుగుతున్న మొయినుద్దౌలా గోల్డ్ కప్ టోర్నీలో పాల్గొనే ఆంధ్ర జట్టులో జిల్లాకు చెందిన గిరినాథ్‌రెడ్డి ఎంపికైనట్టు జిల్లా క్రికెట్ సంఘం కార్యదర్శి కేఎస్ షాబుద్దీన్ తెలిపారు. ఇటీవల జరిగిన అండర్–19 అంతర్ రాష్ట్ర పోటీల్లో ఆల్‌రౌండర్‌గా రాణించి సెలెక్టర్ల దృష్టిని ఆకర్షించాడు. బుధవారం నుంచి హైదరాబాద్‌లో జరిగే పోటీల్లో హైదరాబాద్ కోల్ట్స్ జట్టుతో తలపడనున్నట్టు తెలిపాడు.

త్రోబాల్‌లో ‘శ్రీచైతన్య’ విద్యార్థి ప్రతిభ



విద్యార్థులను అభినందిస్తున్న ఏజీఎం, ప్రిన్సిపాల్

అనంతపురం ఎడ్యుకేషన్: రాష్ట్ర త్రోబాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఇటీవల విజయవాడలో జరిగిన రాష్ట్రస్థాయి త్రోబాట్ పోటీల్లో నగరంలోని రుద్రంపేట సమీపంలోని శ్రీచైతన్య రెసిడెన్షియల్ స్కూల్ 9వ తరగతి విద్యార్థి పి.వంశీ ప్రతిభ చాటి జాతీయ స్థాయి పోటీలకు ఎంపికయ్యాడు. ఈనెల 24 నుంచి 27 వరకు కర్ణాటక మండ్యలో జాతీయస్థాయి పోటీలు నిర్వహించనున్నారు. అలాగే మూడు రోజుల క్రితం స్థానిక అనంత క్రీడా గ్రామంలో జరిగిన యోగా పోటీల్లో పాఠశాల విద్యార్థులు కె.చందు, ఎస్.అనీష్‌నాయక్, బి.సంజయనాథరెడ్డి ప్రతిభ చాటి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారు. వారికి మంగళవారం పాఠశాలలో అభినందన సభ ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో ఏజీఎం సుబ్బారెడ్డి, ప్రిన్సిపాల్ రంగారావు, ఎగ్జిక్యూటివ్ డీన్ అప్పలరెడ్డి, వైస్ ప్రిన్సిపాల్ సురేష్ పాల్గొన్నారు.

టీబీ డ్యాం నీటి మట్టం

ప్రస్తుతం	
నీటిమట్టం	: 1618.31 అడుగులు
ఇన్‌ఫ్లో	: 4327 క్యూసెక్కులు
ఔట్‌ఫ్లో	: 700 క్యూసెక్కులు
నీటి నిల్వ	: 53.775 టీఎంసీలు
గత ఏడాది	
నీటిమట్టం	: 1617.89 అడుగులు
ఇన్‌ఫ్లో	: 9588 క్యూసెక్కులు
ఔట్‌ఫ్లో	: 8384 క్యూసెక్కులు
నీటి నిల్వ	: 52.703 టీఎంసీలు



పొట్ట కొడితే ఎలా?



పుట్లూరు మండలం మడ్డిపల్లి గోపాల మిత్రగా 2009 నుంచి పనిచేస్తూ వచ్చాను. వేతనాలు పెంచాలంటూ కలెక్టరేట్ ఎదుట చేపట్టిన ధర్నాలో పాల్గొనడంతో నన్ను ఉద్యోగం నుంచి తొలగించారు. ప్రస్తుతం కుటుంబాన్ని పోషించుకోవడం కష్టంగా ఉంది. వేతనాలు పెంచాలని అడిగితే నా ఒక్కడిదే కాదు శాశ్వతంగా మా కుటుంబ సభ్యులందరి పొట్ట కొట్టారు.

– రవికుమార్, గోపాల మిత్ర, మడ్డిపల్లి, పుట్లూరు మండలం

బతకలేక పోతున్నాం..



12 సంవత్సరాలుగా గోపాల మిత్రగా పనిచేస్తున్నాను. తొలుత రూ. 12వందలు మాత్రమే ఇచ్చేవారు. తర్వాత 15వందలు చేశారు. గోపాలమిత్రగా పేరు మార్చిన తర్వాత రూ. 3,500 ఇస్తున్నారు. ఐదారేళ్లుగా ఇదే వేతనం. ఇంత తక్కువ మొత్తంతో కుటుంబాన్ని పోషించుకోలేకున్నాం. పిల్లలకు చదువులు కూడా చెప్పలేకున్నాం. ఈ వృత్తినే నమ్ముకుని ఉన్న మేము ఇతర పనులు చేయలేకపోతున్నాం. జీతాలు పెంచుకోకుంటే మా పరిస్థితి మరీ దారుణంగా ఉంటుంది.

– బాబాఫక్రుద్దీన్, గోపాలమిత్ర. ఓడీ చెరువు

వలస బాట

రాయదుర్గం: నియోజకవర్గంలోని రాయదుర్గం మండలం, గుమ్మఘట్ట మండలాల్లోల ఎనిమిది మంది చొప్పున 16 మంది, డి. హీరేహాళ్ మండలంలో నలుగురు, బొమ్మనహాళ్ మండలంలో 12 మంది, కణేకల్లు మండలంలో ముగ్గురు గోపాల మిత్రలుగా పనిచేసేవారు. రాయదుర్గంలో ఒకరిని, బొమ్మనహాళ మండలంలో ఎనిమిది మందిని తొలగించారు. ప్రభుత్వ నిరంకుశ వైఖరికి నిరసనగా డి.హీరేహాళ్ మండలంలో నాగరాజు స్వచ్ఛందంగా రాజీనామా చేశారు. ఉద్యోగాలు కోల్పోయిన గోపాల మిత్రలు బతుకు తెరువు కోసం పొరుగున ఉన్న కర్ణాటకకు కూలీలుగా వలసపోతున్నారు.

కనీస హక్కులను కాలరాశారు



నిరంతరం పాడిరైతులకు అందుబాటులో ఉంటూ పశువైద్య చేస్తూ వచ్చాం. నెలకు మాకు ఇస్తున్న రూ.3,500 వేతనం సరిపోవడం లేదని, దానిని పెంచాలని కోరాం. దీంతో గత ఏడాది ఆగస్టులో మా ఉద్యోగాలను ఊడగొట్టి ఇంటికి పంపారు. రాజ్యాంగం కల్పించిన హక్కులను సైతం ప్రభుత్వ పెద్దలు కాలరాశారు. మా బతుకులు బజారుకీడ్చారు.

– శంకర్ గౌడ, రాయదుర్గం

పొలం పనులకు వెళ్తున్నా..



పెద్దపప్పూరు మండలం ముచ్చుకోట గ్రామంలో గోపాలమిత్రగా పనిచేస్తున్న నన్ను చేయని తప్పుకు ఉద్యోగం నుంచి తొలగించారు. ప్రస్తుతం పొలం పనులకు వెళ్తున్నాను. పనులు తక్కువగా ఉండడంతో కుటుంబ పోషణ భారంగా మారింది. మమ్మల్ని తిరిగి విధుల్లోకి తీసుకోవడంతో పాటు వేతనం కూడా పెంచాలి.

– మనోహర్, గోపాలమిత్ర, ముచ్చుకోట, పెద్దపప్పూరు మండలం

‘పాము తన పిల్లలను తానే చంపుకుంటుందన్న’ చందంగా మారింది రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు వైఖరి. పదహారు సంవత్సరాల క్రితం తాను జీవం పోసిన వ్యవస్థను నిర్ధాక్షిణ్యంగా ఆయనే చిదిమేశారు. స్వయం ఉపాధి కింద నిరుద్యోగులతో 16 సంవత్సరాల పాటు ‘గొడ్డు’ చాకిరీ చేయించుకున్నారు. వేతనాలు పెంచాలని కోరిన పాపానికి వారిని ఏడాది క్రితం రోడ్డు పాలు చేశారు. ‘బాబు వస్తే జాబు వస్తుంది’ అంటూ 2014 ఎన్నికలకు ముందు ఊరూరా గోడరాతలతో ఊదరగొట్టిన టీడీపీ ప్రజాప్రతినిధులు సైతం ఈ అన్యాయంపై నోరు మెదపలేకపోతున్నారు. తమ కంటి ముందే ఉద్యోగం కోల్పోయి దుర్భర జీవితాలు గడుపుతున్న గోపాలమిత్రల పక్షాన నిలిచి, తమ అధినేతను నిలదీసే సాహసం ఏ ఒక్కరూ చేయలేకపోయారు. సంపాదనాపరుడైన ఇంటి పెద్ద ఉద్యోగం పోవడంతో ఆ కుటుంబాలు చాలా దైన్య పరిస్థితుల్లో బతుకీడుస్తున్నాయి. బాబు అధికార దాహానికి చిరుద్యోగుల బతుకు బుగ్గిపాలైంది. వారి వేదన.. వారి మాటల్లోనే...

– సాక్షి నెట్‌వర్క్, అనంతపురం



ఈ ఏడాది జూలైలో కలెక్టరేట్ ఎదుట రిలేదీక్షలు చేస్తున్న గోపాలమిత్రలు (ఫైల్)

బతుకు బుగ్గి

నోటికాడ కూడు లాక్కొన్నారు..

ధర్మవరం: నియోజవకర్గంలోని బత్తలపలి మండలంలో ఐదుగురు ఉండగా ఇద్దరిని, ముదిగుబ్బ, ధర్మవరం మండలాల్లో 16 మంది ఉండగా ఐదుగురిని తొలగించారు. చేతిలో విద్య ఉండటంతో కొందరు సొంతంగా పశు వైద్యం చేసుకుంటుండగా, మరికొందరు కూలీలుగా మారారు.

ఎనుములు పెట్టుకున్నా..

వేతనాలు ఇవ్వనందుకు నిరసన తెలిపినందుకు మమ్మల్ని గోపాల మిత్రలుగా తొలగించారు. అప్పటి నుంచి ఇంటి వద్దనే ఉంటూ రెండు ఎనుములు పెట్టుకుని జీవిస్తున్నాను. మమ్మల్ని రోడ్డున పడేశారు. ఇన్నాళ్లు పనిచేయించుకుని వేతనాలు ఇవ్వలేదు. నిరసన తెలిపితే ఉద్యోగం నుంచి వెల్లగొట్టారు. *– నగేష్, గోపాలమిత్ర, మాల్యవంతం*

దయనీయ స్థితిలో...

మడకశిర :

గుడిబండ మండలం బీటీపల్లి గ్రామానికి చెందిన తిప్పేస్వామి 16 సంవత్సరాలుగా మోరుబాగల్ గోపాలమిత్రగా పనిచేశారు. ఇతనికి ఇద్దరు కుమార్తెలు, కుమారుడు, తల్లిదండ్రులు ఉన్నారు. వీరి జీవనమంతా ఇతను సంపాదించే రూ. 3,500 పైనే ఆధారపడి ఉంది. ఉన్నపళంగా ఇతన్ని విధుల నుంచి ప్రభుత్వం తప్పించడంతో కుటుంబ పోషణ దుర్భరంగా మారింది. దయనీయస్థితిలో కొట్టుమిట్టాడుతున్న ఈ కుటుంబంలోని సభ్యులందరూ ప్రస్తుతం కూలీ పనులకు వెళ్తున్నారు. ఉద్యోగం పోవడంతో వేదనకు గురైన తిప్పేస్వామి అరోగ్య పరిస్థితి క్షీణించింది. చికిత్స కోసం ఇప్పటి వరకూ రూ. 1.50 లక్షల మేర ఖర్చు పెట్టారు. ప్రస్తుతం రూ. 3 లక్షల వరకూ అప్పులు ఉన్నాయి. కుంటి సాకులు చూపి తమను ఉద్యోగాలనుంచి తొలగించడం సబబు కాదని, వెంటనే విధుల్లోకి తీసుకోవడంతో పాటు వేతనం కూడా పెంచాలని ఈ సందర్భంగా ఆయన కోరుతున్నారు. ఈ పరిస్థితి ఒక్క తిప్పేస్వామిదే కాదు. మడకశిర నియోజకవర్గంలోని పలువురు గోపాలమిత్రలు దయనీయ స్థితిలో బతుకీడుస్తున్నారు. రొళ్ల మండలంలో ఆరుగురు పనిచేస్తుండగా ఒకరిని, మడకశిర మండలంలో పది మంది ఉండగా ఒకరిని, గుడిబండ మండలంలో ఏడుగురిలో ఇద్దరిని విధుల నుంచి తొలగించారు.



అనారోగ్యంతో బాధపడుతున్న తిప్పేస్వామి

అనాలోచిత నిర్ణయం..

రాప్తాడు(కనగానపల్లి): ప్రభుత్వ అనాలోచిత నిర్ణయంతో రాప్తాడు నియోజకవర్గంలో పాడి రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. నియోజకవర్గంలోని ఆరు మండలాల్లో 35 మంది గోపాలమిత్రలు పనిచేస్తుండగా రాప్తాడు, అనంతపురం రూరల్ మండలాల్లోని ఐదుగురిని విధుల నుంచి తొలగించారు. దీంతో ఆయా గోపాలమిత్రల కుటుంబాలు జీవనోపాధిని కోల్పోయాయి. 15 సంవత్సరాలుగా ఈ వృత్తిలో కొనసాగిన తమను ఉన్నపళంగా రోడ్డుపైకి నెట్టేశారంటూ ఈ సందర్భంగా బాధిత గోపాల మిత్రలు వాపోతున్నారు.

వేతనాలు పెంచాలని కోరితే..

రాప్తాడు మండలం పుల్లలరేవు గ్రామానికి చెందిన ఓబులేసు... 16 సంవత్సరాలుగా గోపాలమిత్రగా పనిచేస్తూ వచ్చారు. మూడేళ్లుగా బకాయిలో ఉన్న తమ వేతనాలను చెల్లించాలంటూ జిల్లా కేంద్రం కలెక్టరేట్ ఎదుట చేపట్టిన ధర్నాలో ఆయన పాల్గొనడంతో అధికారులు కక్షకట్టి అతన్ని విధుల నుంచి తొలగించారు. ప్రస్తుతం జీవనోపాధి లేక ఆ కుటుంబం విలవిల్లాడుతోంది. ‘పాడి పోషణలో రైతులకు ఎంతో మేలు చేశాం, కాని ప్రభుత్వం మా సేవలను గుర్తించకుండా ఉన్నఫలంగా తొలగించటం చాలా అన్యాయం’ అంటూ ఈ సందర్భంగా ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.

అన్యాయం..



నల్లమాడ మండలంలోని కురుమాల పశువైద్య ఉప కేంద్రంలో ఐదేళ్లు గోపాలమిత్రగా పనిచేశా. ఎలాంటి ముందస్తు సమాచారం లేకుండా ప్రభుత్వం నన్ను విధుల నుంచి తొలగించింది. నా తల్లిదండ్రులు కూలి పనులు చేస్తూ నన్ను, మా అన్న ప్రతాప్‌ను చదివించారు. గోపాలమిత్ర ద్వారా వచ్చే అరకొర వేతనంతో కుటుంబ పోషణలో తల్లిదండ్రులకు చేదోడువాదోడుగా ఉండేవాన్ని. బాబొస్తే జాబొస్తుందని చెప్పి ఇప్పుడు ఉన్న ఉద్యోగాలు కూడా ఊడగొడుతున్నారు.

– ప్రతాప్, గోపాలమిత్ర, కురుమాల, నల్లమాడ మండలం

ఇల్లు గడవడమే కష్టం



ప్రస్తుతం కూరగాయలు కూడా కొనుగోలు చేయలేకపోతున్నాం. ప్రభుత్వం ఇచ్చే రూ.3,500 వేతనం చాలడం లేదని, ఇల్లు గడవడం కష్టంగా ఉందని నినదించడమే మా తప్పు అయింది. న్యాయమైన కోర్కెలను ఆమోదించి, వేతనం పెంచి ఆదుకోవాలి.

– రాజప్ప, గోపాలమిత్ర, నాగలాపురం, బొమ్మనహాళ్ మండలం

కక్ష కట్టి తప్పించారు

తాడిపత్రి రూరల్: తాడిపత్రి నియోజకవర్గంలో 17 మంది గోపాలమిత్రలు పనిచేస్తుండేవారు.

ప్రభుత్వానికి వ్యతిరేకంగా ధర్నా చేయడంతో తాడిపత్రి మండలంలోని కావేటిసముద్రం, రావివెంకటంపల్లి, యాడికి మండలంలోని నిట్టూరు, గుడిపాడు, పెద్దపప్పూరు మండలంలోని ముచ్చుకోట, చాగల్లు, పెద్దవడుగూరు మండలంలోని రావులుడికి గ్రామాలకు చెందిన గోపాల మిత్రలను విధుల నుంచి తొలగించారు.

వీరిలో చాలా మంది ప్రస్తుతం వ్యవసాయ కూలీ పనులకు వెళ్తూ జీవనం సాగిస్తున్నారు.

ధర్నా చేసినందుకే తొలగించారు



ధర్నాలో పాల్గొన్ననే కక్షతో 14 నెలల క్రితం విధుల నుంచి తొలగించారు. అప్పటి నుంచి కుటుంబ పోషణ కోసం రూ.30వేలు అప్పు అయింది. అప్పు తీర్చలేకపోతున్నాను. తొలగించిన గోపాలమిత్రలందరినీ తిరిగి విధుల్లోకి తీసుకోవాలి.

– ఆదినారాయణ, చుక్కలూరు

విధుల్లోకి తీసుకోవాలి



ఏ తప్పు చేయకున్నా మమ్మల్ని ప్రభుత్వం 9 నెలల క్రితం ఉద్యోగం నుంచి తొలగించింది. అరకొరగా ఇచ్చే రూ.3,500తోనే జీవనం సాగించేవాడిని. నా సంపాదనపై ఆధారపడి మా అమ్మ, భార్య, ముగ్గురు పిల్లలు ఉన్నారు. ఉద్యోగం లేకపోవడంతో ఆర్థిక ఇబ్బందులు ఎక్కువయ్యాయి. బతకడం చాలా కష్టంగా మారింది. మమ్మల్ని మళ్లీ విధుల్లోకి తీసుకోవాలి.

– వడ్డే రామాంజనేయులు, శివరాంపేట, కూడేరు మండలం



నిరసన తెలుపుతున్న గోపాలమిత్రలు

అర్ధనగ్న ప్రదర్శన

తమను విధుల్లోకి తీసుకోవాలంటూ ఉద్యోగాలు కోల్పోయిన గోపాలమిత్రలు జిల్లా పశుసంవర్ధక శాఖ, డీఎల్‌డీఏ కార్యాలయం ఎదుట మంగళవారం అర్ధనగ్న ప్రదర్శన చేశారు. ఆందోళన మంగళవారం నాలుగో రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. డీఎల్‌డీఏ అధికారులు కుట్రపూరితంగా 66 మందిని విధుల నుంచి తొలగించారని విమర్శించారు. ఉపాధి లేక ఇబ్బందులు పడుతున్న తమకు న్యాయం చేయాలని, ఇటీవల ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన నరసింహులుకు వైద్య ఖర్చుల కింద పరిహారం చెల్లించాలని, కొత్తగా తీసుకున్న 30 మంది నియామకాలు రద్దు చేయాలని డిమాండ్ చేశారు. న్యాయం జరిగే వరకూ ఆందోళన విరమించబోమని స్పష్టం చేశారు.

– అనంతపురం అగ్రికల్చర్:

పశు వైద్యం కరువు

కళ్యాణదుర్గం: కళ్యాణదుర్గం నియోజకవర్గంలో నియోజకవర్గంలో 34మంది గోపాలమిత్రలు పనిచేస్తుండగా ఆరుగురిని విధుల నుంచి తొలగించారు. ఉద్యోగాలు కోల్పోయిన పలువురు గోపాలమిత్రలు ఉపాధి కూలీలుగా మారారు. కళ్యాణదుర్గం మండలం చాపిరి గ్రామానికి చెందిన గోపాలమిత్ర శ్రీరాములు ఉద్యోగం పోవడంతో పొలం కౌలుకు తీసుకుని వ్యవసాయం మొదలు పెట్టారు. నియోజకవర్గంలోని పాడి రైతులు తమ పశువులను చికిత్స కోసం రాయదుర్గం, కర్ణాటక ప్రాంతాలకు తీసుకెళుతున్నారు.

ఉపాధి కూలీగా..



బ్రహ్మసముద్రం మండలం పోలేపల్లి గ్రామానికి చెందిన నన్ను ఏడాది క్రితం గోపాల మిత్ర ఉద్యోగం నుంచి తొలగించారు. కుటుంబ పోషణ కోసం ఉపాధి హామీ పనులకు పోతున్నాను. బతుకు దుర్భరంగా మారింది. మమ్మల్ని తిరిగి ఉద్యోగాల్లో తీసుకోవడంతో పాటు వేతనం కూడా పెంచాలి.

– లింగన్న గౌడ్, గోపాలమిత్ర, పోలేపల్లి, బ్రహ్మసముద్రం మండలం



బండమీదపల్లిలో తెరుచుకోని గోపాల్‌మిత్ర కేంద్రం